

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 10-6-2019 సోమవారం సిటీ సంపుటి 45 సంచిక 301

రూ. 6-50. పేజీలు 16+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

కంగారునూ కొట్టేశారు..

- ప్రపంచకప్‌లో భారత్‌కు రెండో విజయం

లండన్: ప్రపంచకప్ పేవరెట్లలో ఒకటైన భారత్ అందుకు తగ్గట్టే దూసుకుపోతోంది. పరుగుల వరద పారిస్తూ టోర్నీలో వరుసగా రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను ఓడించిన కోహ్లిసేన ఈసారి మరింత చెలరేగింది. అది వారం ఆల్‌రౌండ్ ఆధిపత్యంతో కంగారూ జట్టును 36 పరుగుల తేడాతో మట్టికరిపించింది. ధావన్ (117), కోహ్లి (82), రోహిత్ (57), హార్దిక్ పాండ్య (48) జోరుతో టీమ్ ఇండియా మొదట 5 వికెట్లకు 352 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఐంతితో భువనేశ్వర్ (3/50), బుమ్రా (3/61), రాహుల్ (2/62) రాణించడంతో ఆస్ట్రేలియాను 50 ఓవర్లలో 316 పరుగులకు ఆలౌట్ చేసింది. చేదనలో ఆసీస్ 39.3 ఓవర్లలో 238/3తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. కానీ భువనేశ్వర్ అదే స్కోరు వద్ద స్మిత్ (69), స్టాయినిస్ (0)లను ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

- వివరాలు స్పోర్ట్స్‌లో

కేసీఆర్‌ను గద్దె దించేదాకా పోరాటం

- న్యాయ, ప్రజామద్దతుతో విలీన చర్యలను అడ్డుకుంటాం: మల్లు భట్టివిక్రమార్క
- రెండో రోజూ కొనసాగిన దీక్ష
- కర్ణాటక డిప్యూటీ సీఎం సహా పలువురి సంఘీభావం

5లో

నవభారత నిర్మాణం

శ్రీవారి ఆలయ ధ్వజస్తంభానికి మొక్కుతున్న ప్రధాని నరేంద్రమోదీ

- వచ్చే ఐదేళ్లలో ఇదే నా లక్ష్యం
- భాజపా కార్యకర్తలకు పంచసూత్రావళి
- ఎన్నికల తర్వాత కొందరు బయటకు రావడం లేదు
- ఆంధ్రాకు అన్ని విధాలా సాయం చేస్తాం
- తిరుపతి 'ప్రజా ధన్యవాద సభ'లో ప్రధాని వ్యాఖ్యలు

"రెండోసారి ప్రధాని అయిన నేను ఏం చేయబోతున్నానే ఉత్కంఠ అందరిలో ఉంది. నేను ఏది చేసినా దేశ భవిష్యత్తు, పేదల అభ్యున్నతి కోసమే. నవభారత నిర్మాణమే లక్ష్యం. కింది స్థాయి వరకూ సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేస్తా."

"ప్రతి భాజపా కార్యకర్త 5 అంశాలను గుర్తు పెట్టుకోవాలి. జన సేవ.. జన సమర్థన్.. జన సంకలన్.. జన హిత్.. జన సంపర్క్ మన ప్రాధమ్యాలు. ఈ 5 సిద్ధాంతాలతో ప్రజలకు చేరువ అవుదాం. పార్టీ సిద్ధాంతాలే మనకు బలం. అది నుంచి అవే భాజపాను నడిపిస్తున్నాయి."

2లో

అబ్బాయిల దూకుడు

ఇంజినీరింగ్‌లో తొలి పది స్థానాల్లో తొమ్మిది మంది బాలురే

ఇంజినీరింగ్‌లో మొదటి ర్యాంకర్ మరోటి రవిశ్రీతేజ

అగ్రికల్చర్‌లో అబ్బాయిలు, అమ్మాయిల పోటాపోటీ

తెలంగాణ ఎంసెట్ ఫలితాలు విడుదల

20 నుంచి కౌన్సెలింగ్‌కు ఏర్పాట్లు

ఇంజినీరింగ్‌లో 6 వేల సీట్ల తగ్గుదల

2వ ర్యాంక్

డి. చంద్రశేఖర్ చేతన్య

3వ ర్యాంక్

అశోక్‌రెడ్డి

అందుబాటులో జవాబు పత్రాలు

అభ్యర్థులు రాసిన జవాబు వివరాల పత్రాలను ఎంసెట్ వెబ్‌సైట్లో పొందుపరచనున్నారు. ఈ పత్రాలను సోమవారం నుంచి పొందవచ్చు. ర్యాంకు కార్డులు ఇప్పటికే వెబ్‌సైట్లో అందుబాటులో ఉన్నాయి.

6లో

ఇదిగో పెద్ద బూచి!

చీకటంటే భయం, రక్తమంటే భయం, బల్లులంటే భయం... ఇలా పిల్లల్లో రకరకాల చిన్నాచితకా భయాలుండటం సహజం. అయితే మన తెలుగు ప్రాంత పిల్లలను మాత్రం వీటన్నింటినీ మించి మరో పెద్ద విషయం ఎక్కువగా భయపెడుతోంది. అదేమిటో తెలుసా?

తాజాగా జరిగిన ఓ సర్వే.. మన ప్రాంత పిల్లలను మిగతా అన్నింటికంటే కూడా పరీక్షలే ఎక్కువగా భయపెడుతున్నాయన్న ఆందోళనకర వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చింది! విద్యార్థుల ఆత్మహత్యల వార్తలు తరచూ కలచివేస్తున్న నేపథ్యంలో ఈ సర్వే ప్రాధాన్యం మరింతగా పెరుగుతోంది.

- వివరాలు 11లో

» ప్రతి గ్రాము పై అత్యధిక విలువ
» గరిష్ఠ లోన్ విలువ
» పాక్షిక చెల్లింపు మరియు పాక్షిక విడుదల సదుపాయం
» ప్రాసెసింగ్ ఫీజు లేదు
» వడ్డీ పై 5% క్యాష్ బ్యాక్*
» 24×7 ఆన్‌లైన్ గోల్డ్ లోన్ సదుపాయం

ఇప్పుడు గోల్డ్ లోన్ నెలవారి వడ్డీ కేవలం 99 పైసలు మాత్రమే*

పొందండి ఉత్తేజభరితమైన బహుమతులు*

T1.90% PER ANNUM (SSL RMP & MML SCHEME) T&C APPLY

99469 01212

Muthoot Finance

A Muthoot M George Enterprise

జిల్లాల్లో ప్రగతి పరుగులు తీయాలి

- పల్లెల్లోనూ ఆదర్శపాలన
- కేసీఆర్ ఆశయాలకనుగుణంగా పనిచేయాలి
- కొత్త జడ్పీ చైర్‌పర్సన్లతో తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

2లో

ఇదీ సంగతి!

శ్రీకృష్ణ తులాభారంలాగే ఇక్కడెవరైనా తులసిదళంతో సరితూగుతారు సార్. ఇది శ్రీకృష్ణుడి గుడి.

సాగు సమస్యలకు డిజిటల్ పరిష్కారాలు

రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధనా, నిర్వహణ సంస్థ

వ్యవసాయ కోర్సులకు ఆన్‌లైన్ ఆలిండియా పరీక్ష

- అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో అనుసంధానం
- పరిశ్రమలకు, వ్యవసాయ వర్సిటీల భాగస్వామ్యం
- వ్యవసాయ విద్యలో సమూల సంస్కరణలు
- నార్మ్‌కు ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు

ఈనాడు - హైదరాబాద్

వ్యవసాయ విద్యలో సమూల సంస్కరణలు, రైతుల సమస్యలకు ఆన్‌లైన్, డిజిటల్ పరిజ్ఞానంతో సమాధానాలు ఇవ్వడం వంటి పనులు చేపట్టడానికి రంగం సిద్ధమవుతోంది. వ్యవసాయ డిగ్రీ, పీజీ తదితర కోర్సులన్నింటికీ ఆన్‌లైన్ ఆలిండియా ప్రవేశ పరీక్ష, ఆన్‌లైన్‌లో వ్యవసాయ కోర్సుల నిర్వహణ ప్రారంభానికి చర్యలు వంటి పలు సంస్కరణలు తేనున్నారు. ప్రస్తుతం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో వ్యవసాయ విద్యకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల ఒక రాష్ట్రానికి చెందిన ప్రతిభావంతులకు మరో రాష్ట్రంలో సీట్లు రావడం లేదు. దేశవ్యాప్తంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాలను సంస్కరించి సాగు సమస్యలకు పరిష్కార, ఉపాధి కల్పన కేంద్రాలుగా మార్చాలనేది వీటి ప్రధాన లక్ష్యం. ప్రపంచ బ్యాంకు నుంచి ఆర్థిక సాయంతో సంస్కరణల ప్రాజెక్టును హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధనా, నిర్వహణ సంస్థ(నార్మ్)కు కేంద్రం మంజూరు చేసింది. 'జాతీయ వ్యవసాయ ఉన్నత విద్యా ప్రాజెక్టు'(ఎన్‌ఏహెచ్‌ఈపీ) పేరుతో దీనిని అమలు చేస్తారు. దిల్లీలోని 'భారత వ్యవసాయ గణాంకాల పరిశోధనా సంస్థ', జాతీయ వ్యవసాయ ఆర్థిక, విధానాల పరిశోధనా సంస్థలు ఈ ప్రాజెక్టులో నార్మ్‌తో పాటు భాగస్వాములుగా ఉన్నాయి. ఇప్పటికే దీనికి రూ.69.41 కోట్లను ప్రపంచబ్యాంకు మంజూరు చేసింది. ఇవి అమలైతే దేశంలో వ్యవసాయ విద్యా విధానం సమూలంగా మారిపోయి, పటిష్ఠమవుతుందని నార్మ్ సందాలకుడు చెరుకూరి శ్రీనివాసరావు 'ఈనాడు'కు చెప్పారు.

ప్రాజెక్టులో భాగంగా ఏం చేయాలంటే..

- వ్యవసాయ విద్య, వ్యవసాయానికి సంబంధించిన సమస్త సమాచారాన్ని డిజిటలైజ్ చేయాలి.
- రాబోయే తరాలకు ఉపయోగపడేలా నిర్వహణ విధానాలను రూపొందించాలి.
- ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ వ్యవసాయ ఉన్నత విద్యా సంస్థలతో భారతదేశంలోని వ్యవసాయ వర్సిటీలు భాగస్వామ్య ఒప్పందాలు చేసుకోవాలి.
- ప్రతి వ్యవసాయ వర్సిటీలో విద్యార్థులకు ఉపాధికల్పన, వృత్తి అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి.
- ప్రపంచ ఉన్నత విద్యాసంస్థల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ బోధనా పద్ధతులు, విధానాలను ఇక్కడ ప్రవేశపెట్టాలి.
- దేశంలో పరిశ్రమలు, ప్రభుత్వాలతో వ్యవసాయ వర్సిటీలు అనుసంధానం కావాలి. రైతులకు అవసరమైన వాటిని పరిశ్రమల ద్వారా సులభంగా అందించేలా పరిశోధనలు దోహదపడాలి.
- ఈ ప్రాజెక్టు పూర్తయ్యే సమయానికి విద్యార్థులకు నైపుణ్య పరీక్షలు పెరగాలి.
- అంతర్జాతీయ విద్యాసంస్థలతో ఒప్పందాల వల్ల వర్సిటీల్లోని అధ్యాపకులకు మెరుగైన శిక్షణతో బోధనా సామర్థ్యం పెంపు.
- వ్యవసాయ విద్యా సంస్థలు ఉత్పాదక కేంద్రాలుగా అభివృద్ధి చెందాలి.
- విద్యార్థులకు ఆధునాతన డిజిటల్ టెక్నాలజీ ద్వారా అధ్యయన ఏర్పాట్లు పెరగాలి.

జిల్లాల్లో ప్రగతి పరుగులు తీయాలి

- కొత్త జడ్పీ ఛైర్‌పర్సన్లతో కేటీఆర్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రం మాదిరిగానే తెలంగాణలోని అన్ని జిల్లాల్లో, మండలాల్లో ప్రగతి పరుగులు తీయాలని తెరాస పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పల్లెల్లోనూ ఆదర్శపాలన సాగాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఇకపై గ్రామ, మండల, జిల్లా స్థాయి సమస్యలన్నీ స్థానికంగానే పరిష్కారం కావాలన్నారు. కొత్త జడ్పీ వైస్‌పర్సన్లు పలువురు అదివారం కేటీఆర్‌ను ఆయన నివాసంలో కలిశారు. మహబూబ్‌నగర్ జడ్పీ వైస్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, నారాయణపేట జడ్పీ వైస్‌పర్సన్ వనజ, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో కేటీఆర్‌తో భేటీ అయ్యారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శివకుమార్, రెండు జడ్పీల వైస్‌చైర్మన్‌లు యాదయ్య, సురేఖ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వికారాబాద్ జడ్పీవైస్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి, మేడ్చల్ జడ్పీ వైస్‌చైర్మన్ శరత్‌చంద్రారెడ్డిలు.. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి ఇతర నేతలతో కేటీఆర్‌ను కలిశారు. మంచిర్యాల జడ్పీ వైస్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి.. ఎమ్మెల్యే బాల్కసుమన్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలుతో కలిసి వచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌తో కలిసి రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్‌పర్సన్ న్యాలకొండ అరుణ కటుంబ సమేతంగా కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారిని ఉద్దేశించి మాట్లాడారు. 'ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఏడాది పాటు క్షుణ్ణంగా అధ్యయనం చేసి కొత్త పంచాయతీరాజ్ చట్టం తెచ్చారు. పల్లెలన్నీ పచ్చగా ఉండాలని, పట్టణాలతో సమానంగా సౌకర్యాలుండాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవ్వాలని ఆకాంక్షిస్తున్నారు. కొత్త చట్టం రూపకల్పన తర్వాత ఎన్నికలు జరిగాయి. పార్లమెంటు ఎన్నికలలో కొంత విన్నమైన తీర్పు వచ్చినా జడ్పీ ఎన్నికల్లో ప్రజలంతా తెరాసను ఆదరించారు. ముసుపెన్నడూ లేని విధంగా అన్ని జిల్లా పరిషత్‌లలోనూ సంపూర్ణవిజయాలను కట్టబెట్టారు. మండలాల్లో 90 శాతం మనకే దక్కాయి. జిల్లా, మండల పరిషత్‌లలో గెలుపు తర్వాత తెరాస ప్రజాప్రతినిధులపై బాధ్యతలు పెరిగాయి.

పదవులే కాదు

కేవలం పదవుల కోసమే గెలిచారనే అపప్రథ రాకుండా కొత్త జడ్పీ, మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు పనిచేయాలి. నిత్యం ప్రజల మధ్యే ఉండాలి. వారితో మమేకం కావాలి. సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. గ్రామ, మండల, జిల్లా పరిషత్ స్థాయిలో సమస్యలు పరిష్కారం అయితే పాలనకు సార్థకత చేకూరుతుంది. గ్రామాల నుంచి, జిల్లాల నుంచి ఎవరైనా అర్జీలు తీసుకొని హైదరాబాద్‌కు వస్తే అది స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల వైఫల్యంగానే భావించాలి. ఇకపై అలాంటి పరిస్థితులు రాకూడదు.

పార్టీ బలోపేతంలో...

పార్టీకి కొత్త రూపు ఇచ్చేందుకు కృషి చేస్తున్నాం. ఇందులో సర్పంచులు, మండల, జిల్లా పరిషత్ సభ్యులు, వైస్‌పర్సన్లు పనిచేయాలి. పార్టీ బలోపేతానికి వారు కృషి చేయాలి. పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలి.

ఈ స్ఫూర్తి కొనసాగాలి

ఉమ్మడి పాలమూరు జిల్లా శాసనసభ, పార్లమెంటు ఎన్నికలలో విజయడుంబుభి మోగించడమే కాకుండా జిల్లా పరిషత్‌లలోనూ సత్తా చాటింది. ఆ జిల్లా మంత్రి, ప్రజాప్రతినిధులు బాగా కష్టపడి పని చేశారు. పాలమూరు జిల్లాపై కేసీఆర్‌కు ప్రత్యేకాభిమానం. ఆ జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుంది. మేడ్చల్ జిల్లాకు అన్ని విధాల ప్రభుత్వం చేయూత నిస్తుంది. పాలమూరు ఎత్తిపోతలతో రంగారెడ్డి జిల్లా సస్యశ్యామలమవుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాకు అక్కడి ప్రజాప్రతినిధులు మరింత ఖ్యాతిని తేవాలి." అని కేటీఆర్ అన్నారు.

త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగా ఎన్నికైన జిల్లా, మండల పరిషత్ ప్రజాప్రతినిధులతో, సర్పంచులతో సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని ఈ సందర్భంగా కేటీఆర్ వెల్లడించినట్లు తెలిసింది.

తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను ఆదివారం ఆయన నివాసంలో కలిసిన వికారాబాద్ జడ్పీ వైస్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి తదితరులు

నేడు, రేపు తేలికపాటి వర్షాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు. ఉరుములు, మెరుపులు, గాలులతో వర్షాలు పడుతాయన్నారు. లక్షదీవులు, కేరళ అంతటా సోమవారానికల్లా నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించే అవకాశాలున్నాయి. కేరళలో రుతుపవనాల ప్రవేశంతో అక్కడ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం పగలు 29 ప్రాంతాల్లో తెలంగాణలో వర్షాలు కురిశాయి. ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతున్నాయి. ఆదివారం అత్యధికంగా దహేగాంలో 44.8, లక్ష్మీదేవిపల్లి, బూర్గుంపాడులో 44.6, దామెరలో 44.5, ఆత్మకూరు, బోరజ్, వడ్డాల, మేడిపల్లి, ఆలీపూర్, ములుగు, చెర్వూరు, సిర్పూరు(టి)లో 44.4, ఆదిలాబాద్‌లో 43.8, ఖమ్మం, రామగుండంలో 43, హైదరాబాద్‌లో 38.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

SI & కానిస్టేబుల్స్
ఇటీవల జరిగిన SI & PC పరీక్షలో 80% ఉద్యోగాలను కైవసం చేసుకోబోతున్న మా యూనిక్ విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు.
LONG TERM BATCHES : 12-06-2019
Separate Batches for TM / EM
యూనిక్ DILSUKHNAGAR, HYD 9492456622 9059949607

రేణిగుంటలో జరిగిన బహిరంగ సభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో కేంద్ర సహాయమంత్రి కిషన్‌రెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, కె.లక్ష్మణ్ తదితరులు
★ ప్రధానికి శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

నవభారత నిర్మాణం

ఈనాడు - తిరుపతి

'ఓం నమో వేంకటేశాయ.. దీన వేంకటేశం.. నతాఖిలనాథ.. సదా వేంకటేశం స్మరామి స్మరామి...

బాలాజీ పాద పద్మాల సాక్షిగా మళ్లీ నాకు అధికారమిచ్చిన భారతదేశ ప్రజలందరికీ కృతజ్ఞతలు. స్వామికి నా ప్రణామాలు' అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. భాజపా విజయానికి కష్టపడిన కార్యకర్తల కృషిని ఆధ్యాత్మిక నగరి తిరుపతి వేదికగా కొనియాడారు. ప్రజలకు సేవలందించేందుకు పాంచజన్యం పూరించారు. కార్యకర్తలు ప్రజల్లోనే ఉండాలని, వారితో మమేకం కావాలని సూచించారు. వచ్చే ఐదేళ్లలో సరికొత్త భారతాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రెండోసారి ప్రధాని అయ్యాక తొలిసారిగా తిరుమల శ్రీవేంకటేశ్వరుడి దర్శనానికి వచ్చిన ఆయన రేణిగుంట సమీపంలో ఏర్పాటు చేసిన 'ప్రజా ధన్యవాద సభ'లో ప్రసంగించారు.

'ఎన్నికల ఫలితాల తర్వాత కొందరు బయటకు రావడం లేదు. మాకు మాత్రం ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. ఇప్పుడు కేవలం దేశంలోని 130 కోట్ల మంది భారతీయులకు సంక్షేమ ఫలాలను అందించడంపైనే దృష్టి సారించాం. భాజపా ఒకప్పుడు దేశంలో ఒక్క మున్సిపాలిటీలోనూ బలంగా ఉండేది కాదు. ఆ దశ నుంచి దేశంలో 2 పర్యాయాలు ఎవరి మీద ఆధారపడకుండానే ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా పార్టీని బలోపేతం చేసుకున్నాం. ఇది ఏ ఒక్కరి గొప్పదనమో కాదు. కార్యకర్తలందరిదీ. మనది ఒకటే నినాదం. భారత్ మాతా కీ జై! దానిని భాజపా కార్యకర్తలంతా మనసా వాచా నమ్ముతారు. పార్టీ కోసం పాటు పడతారు. ఇదే మన బలం. దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ప్రభుత్వం కొలువుదీరింది. ఇక ఆ భావన నుంచి భాజపా శ్రేణులు బయటకు రావాలి. ఫలితాలు వచ్చిన తర్వాత ప్రజల ఆకాంక్షలు పెరిగాయి. మోదీ ఏం చేస్తారోళ్ అని అనేకమంది ఆలోచిస్తున్నారు. సంకల్ప సిద్ధితో పనిచేస్తే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చవచ్చు. ఆ దిశగా ముందుకు వెళ్తున్నాం. పార్టీ శ్రేణులు రోజువారీ కార్యక్రమాలతో ప్రజా క్షేత్రంలోకి వెళ్లాలి. ప్రజల కష్టనష్టాల్లో, సుఖ దుఃఖాల్లో మమేకం కావాలి. ప్రభుత్వం ఈ ఐదేళ్లలో సరికొత్త భారతాన్ని ఆవిష్కరించనుంది. మనకు రాజకీయాలు ముఖ్యం కాదు.. ప్రజల బాగోగులే ప్రధాన ఎజెండా. వారి మనసు గెలుచుకుందాం. 365 రోజులు ప్రజల గురించే కష్టపడదాం' అని మోదీ పేర్కొన్నారు.

ప్రజాసేవకు అధికారం వారధి

'అధికారం అనేది ప్రజలకు సేవ చేయడానికి ఉపయోగపడే ఓ వారధి మాత్రమే. ఆ వారధిని మనం నిర్మించేశాం. ఇక వారికి సేవ చేయడమే మిగిలింది. అధికారాన్ని ఉపయోగించుకొని సంక్షేమ ఫలాలను అందించాలి. అది గత ఐదేళ్లలో మనం చేశాం కాబట్టే ప్రజలు నమ్మారు. దాన్ని నిలబెట్టుకుందాం. మరింత కసితో ప్రజలకు చేరువ అవుదాం. ప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చేందుకు, వారి ఆకాంక్షల్ని గుర్తించి నడుచుకునేందుకు ప్రయత్నించండి' అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

130 కోట్ల అడుగులేద్దాం

'2019లో మహాత్మాగాంధీ 150వ జయంతి వేడుకలను జరుపుకోబోతున్నాం. 2022లో 75ఏళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు మన ముందున్నాయి. వీటికి తగు ప్రాధాన్యమిచ్చి మహానుభావుల త్యాగాలను గుర్తించి దేశ అభివృద్ధి ఫలాలను సమీక్షించుకోవాలి. ఇందుకోసం 130 కోట్ల మంది భారతీయులు ఒక్కో అడుగు ముందుకేస్తే.. దేశం 130 కోట్ల అడుగులు ముందుకు వెళ్తుంది' అని ప్రధాని వ్యాఖ్యానించారు.

ఏపీకి పూర్తి సహకారం

'ఆంధ్ర ప్రజలు ఎంతో విజ్ఞానవంతులు. రైతుల నుంచి ఐటీ నిపుణులు.. శాస్త్రవేత్తల వరకూ ఎంతో మంది ఉన్నారు. ఏదైనా నిర్ణయం సాహసోపేతంగా తీసుకోగల సమర్థులు. అలాంటి వారి మధ్య సరికొత్త ఆవిష్కరణలతో కొత్త దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రగతి సాధిస్తోంది. సరికొత్త ఆశలతో ముందుకెళ్తున్న రాష్ట్రానికి అన్ని విధాలా అండదండలు అందిస్తాం. తమిళనాడు, ఆంధ్రా ప్రజలకు అభినందనలు. ప్రజా అవసరాల మేరకు తగిన తీర్పునిచ్చి.. స్ఫూర్తిగా నిలిచిన మీకు ధన్యవాదాలు. మాకు ఇక్కడ బలం లేదని తక్కువగా చూసేది లేదు. అంతా భరత జాతి బిడ్డలే. మీ శ్రేయస్సు కోసం కృషి చేస్తాం. కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగన్‌కు నా అభినందనలు. ప్రజలకిచ్చిన హామీలను ఆయన అమలు చేయాలని ఆకాంక్షిస్తున్నా' అని పేర్కొన్నారు. ఈ సభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు లక్ష్మణ్, భాజపా నాయకులు పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

భాజపాలోకి రావెల

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన తరపున ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు ఆదివారం భాజపాలో చేరారు. ఆయన ప్రధాని సభకు హాజరయ్యారు.

కూలిన షామియానాలు

ప్రధాని సభాస్థలి వద్ద జర్మన్ టెక్నాలజీతో పటిష్ఠంగా సభా వేదికను ఏర్పాటు చేసినా అదివారం సాయంత్రం తీవ్రంగా వీచిన పెను గాలులకు కొన్ని టెంట్లు కూలిపోయాయి. ఆ సమయంలో వాటి కింద ఎవరూ లేకపోవడంతో ప్రమాదం ఏదీ జరగలేదు. వెంటనే దానిని సరిచేశారు. వాతావరణం అనుకూలించకపోవడంతో శ్రీలంక నుంచి వచ్చిన ప్రధాని మోదీ విమానం అరగంట ఆలస్యంగా రేణిగుంట విమానాశ్రయంలో దిగింది.

ప్రధానికి పాదాభివందనం చేయబోయిన జగన్

శ్రీలంక నుంచి ఆదివారం సాయంత్రం ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి ప్రధాని మోదీ చేరుకున్నారు. ఆయనకు తెలుగు రాష్ట్రాల గవర్నరు నరసింహన్, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, చిత్తూరు జిల్లా అధికారులు స్వాగతం పలికారు. ఈ తర్వాత అక్కడికి దగ్గర్లోనే భాజపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రేణిగుంట విమానాశ్రయంవద్ద ప్రధాని మోదీకి స్వాగతం పలికిన సీఎం జగన్ 2 సార్లు ప్రధాని కాళ్లకు నమస్కరించేందుకు ప్రయత్నించారు. ప్రధాని ఆయనను వారించారు. భుజంపై తట్టారు.

శ్రీవారి సేవలో ప్రధానమంత్రి

- వెంట వచ్చిన గవర్నర్ నరసింహన్, సీఎం జగన్

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి దర్శించుకున్నారు. తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్, ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. షెడ్యూలు కంటే గంట ఆలస్యంగా తిరుపతి నుంచి తిరుమలలోని పద్మావతి విశ్రాంతి సముదాయానికి చేరుకున్న ప్రధాని.. కాసేపు విశ్రాంతి తీసుకుని ఆలయానికి బయలుదేరారు. తితిదే ఆయనకు మేళతాళాలతో స్వాగతం పలికి శ్రీవారి సన్నిధికి ఆహ్వానించింది. ధ్వజస్తంభానికి మొక్కుకుంటూ శ్రీవారి సన్నిధికి ప్రధాని వెళ్లారు. మూలమూర్తిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ప్రధానికి స్వామివారి శేషవస్త్రాన్ని బహూకరించారు. తీర్థం, శఠారీ మర్యాదలు స్వీకరించిన అనంతరం విమాన వేంకటేశ్వరుడిని దర్శించుకుంటూ వచ్చి హుండీలో కానుకలు సమర్పించారు. అనంతరం శ్రీభాష్యకార్లను, శ్రీయోగ నరసింహస్వామివారిని దర్శించుకుని రంగనాయకుల మండపానికి చేరుకున్నారు. అక్కడ పండితులు వేదాశీర్వచనం అందజేయగా తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, తిరుమల జేఈవో శ్రీనివాసరాజు శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలను ప్రధానితోపాటు గవర్నరు, ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీవారి అన్నప్రసాదాలు, హుండీ ఆదాయం గురించి ప్రధాని వాకబు చేశారు. ఈవో ఆయనకు వివరాలను అందజేశారు. ఆలయంలో 35 నిమిషాలపాటు ప్రధాని ఉన్నారు.

మోదీ...మోదీ అంటూ నినాదాలు

ప్రధాని శ్రీవారి ఆలయానికి వెళుతున్న సమయంలో మందిరం ఎదుట ఉన్న యాత్రికులు 'మోదీ.. మోదీ' అంటూ నినాదాలు చేశారు. నినాదాలు చేస్తున్న భక్తుల వైపు చూస్తూ మోదీ అభివాదం చేశారు. చిరునవ్వులు చిందిస్తూ ఆలయానికి వెళ్లిన మోదీ తిరిగి ఉల్లాసంగా వెలుపలికి వచ్చి తనను చూడటానికి వచ్చినవారికి అభివాదం చేస్తూ వెళ్లారు. రాత్రి 8.50 గంటలకు తిరుమల నుంచి పయనమైన ప్రధాని రేణిగుంట విమానాశ్రయం చేరుకుని దిల్లీకి వెళ్లారు. ప్రధాని మోదీకి ప్రముఖులు గులాబీ పూలు అందించి స్వాగతం పలకడం ప్రత్యేకతను సంతరించుకుంది. శ్రీలంక నుంచి ప్రత్యేక విమానంలో తిరుపతికి చేరుకోగా అక్కడ గవర్నరు నరసింహన్, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, తదితరులు గులాబీలు అందించి స్వాగతం పలికారు. మరోవైపు శ్రీవారి ఆలయం ఎదుట ఓ భక్తుడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ ఫ్లకార్డు ప్రదర్శించారు.

Dr. KKR's GOWTHAM HIGH SCHOOLS
Gudavalli : 9160444111, Gudiwada: 9160444222, Guntur: 9160444477, Vizag: 9160100211, Rajahmundry: 9160444493, Hyderabad: 9160100203
e-mail: kkr_gis@yahoo.co.in, website: www.kkrgowtham.com
Andhra Pradesh • Telangana.
ఐఐటి ఫౌండేషన్‌లో ఎప్పటికీ ఆలిండియా నం.1 Dr. KKR's గౌతమ్
మొన్న జేఈఈ మెయిన్స్‌లో... నిన్న ఏపి, నేడు తెలంగాణ ఎంసెట్‌లో...డా.కెకెఆర్...
విజయాల రూపకర్త విజేతల సృష్టికర్త
ఎంసెట్‌లో 10 లోపు 2 స్టేట్ ర్యాంకులు
Dr. KKR's గౌతమ్ పూర్వ విద్యార్థుల సొంతం.
TS EAMCET-2019
State 5th Rank G Bhanu Datta HT.No. 1925S03677
State 8th Rank G Hithendra Kasyap HT.No. 1923S03709
State 13th Rank A H Venkata Abhinav HT.No. 1922S06072
State 14th Rank GVK Surya Likhith HT.No. 1921S06134
State 19th Rank Ch Surya Sai Ram HT.No. 1923S03670
State 25th Rank P Charith Reddy HT.No. 1922C10260
State 30th Rank Kshitij Raj HT.No. 1923S01262
State 36th Rank G Santosh HT.No. 1925C10251
State 46th Rank PV Sasi Preetham HT.No. 1923S05089
State 50th Rank K Aakash Reddy HT.No. 1923C09032
State 52nd Rank J Mukesh Reddy HT.No. 1922C10221
State 54th Rank Sk Mohammed Sayeed HT.No. 1921S01076
State 57th Rank K Gowtham Sai HT.No. 1923S03319
State 59th Rank M Narain Sreehith HT.No. 1922S01233
State 61st Rank D Sarat Chandra Sai HT.No. 1925S03424
State 68th Rank K Sreeman Reddy HT.No. 1923S05138
State 70th Rank B Yajneesh Gowtham HT.No. 1925C10166
State 85th Rank Alladi Ajay HT.No. 1924S03140
State 89th Rank P Nihanth HT.No. 1924S05176
100 లోపు ర్యాంకులు 19
ఎంసెట్‌లో టాప్ ర్యాంకులు సాధించిన మా పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు. అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి మా అభినందనలు.

ఎమ్మెల్సీ పోచంపల్లికి సీఎం అభినందనలు

ఈనాడు, హైదరాబాద్: వరంగల్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఇటీవల విజయం సాధించిన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని ముఖ్యమంత్రి కేసీఆర్ అభినందించారు. 96.06 శాతం ఓట్లు సాధించి పార్టీకి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. ఆదివారం శ్రీనివాస్‌రెడ్డి ప్రగతిభవన్‌లో సీఎంను కలిశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు కిష్టమైనవని, ప్రజాప్రతినిధుల అభిమానం పొందడం కష్టసాధ్యమని, అలాంటి ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించడం గొప్ప విషయమని అన్నారు. 825 ఓట్ల భారీ ఆధిక్యతతో గెలిచినందున జిల్లా అభివృద్ధికి అదే స్థాయిలో కృషి చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా శాసనసభతో పాటు పార్లమెంటు ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తెరాసకు సంపూర్ణ విజయాలను అందించి చరిత్ర సృష్టించిందని సీఎం అన్నారు.

ఆదివారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

పత్రికా స్వేచ్ఛను కాలరాయడమే

యూపీలో విలేకర్లపై చర్యలను ఖండించిన ఎడిటర్స్ గిల్డ్

దిల్లీ: ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలకు సంబంధించి ఉత్తర్ ప్రదేశ్(యూపీ) పోలీసులు ముగ్గురు విలేకర్లపై కేసు నమోదు చేయడాన్ని 'ఎడిటర్స్ గిల్డ్ తప్పుపట్టింది. పోలీసుల చర్య పత్రికా స్వేచ్ఛను కాలరాసేలా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. వివాహం చేసుకుంటానంటూ ముఖ్యమంత్రికి తాను సందేశం పంపించానని ఓ మహిళ మీడియా ముందు చెప్పిన వీడియోను ప్రశాంత్ కనోజియా అనే విలేకరి ట్విటర్, ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. దీంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. అవే అభ్యంతరకర వ్యాఖ్యలు ప్రసారం చేశారంటూ 'నేషన్ లైవ్' టీవీ ఛానెల్ అడినేత ఇషికా సింగ్, ఎడిటర్ అనూజ్ శుక్లాలను శనివారం అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఎడిటర్స్ గిల్డ్ ఆదివారం ఓ ప్రకటన ద్వారా స్పందించింది. పోలీసుల చర్య చట్టాల దుర్వినియోగం కిందకే వస్తుందని పేర్కొంది. సదరు మహిళ చెప్పిన విషయంలో వాస్తవం ఎంత ఉన్నప్పటికీ.. వీడియో పోస్టు చేసినందుకు, ప్రసారం చేసినందుకు విలేకర్లపై క్రిమినల్ పరువు నష్టం కేసు నమోదుచేయడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని ఆరోపించింది. ఇషికా, అనూజ్‌లను నోయిడాలోని ఓ కోర్టులో ఆదివారం ప్రవేశపెట్టగా.. కోర్టు వారిని 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించింది.

అత్యవసర ద్వారం తెరిచిన మహిళ.. విమానం ఆలస్యం

ఇస్లామాబాద్: పాకిస్థాన్ అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ (పీఐఏ) విమానంలో ప్రయాణిస్తున్న ఓ మహిళ చేసిన పొరపాటుతో ప్రయాణికులంతా ఇబ్బంది పడ్డారు. విమానంలోని అత్యవసర ద్వారాన్ని మరుగుదొడ్డి తలుపు అనుకుని తెరవడంతో కలకలం చెలరేగింది. మాంచెస్టర్ నుంచి ఇస్లామాబాద్‌కు వెళ్లే విమానంలో శుక్రవారం రాత్రి ఈ పొరపాటు చోటుచేసుకుంది. దీంతో నిబంధనల ప్రకారం 40 మంది ప్రయాణికులను వారి సామానుతో సహా విమానసిబ్బంది కిందికి దించేశారు. వారికి స్థానిక హోటళ్లలో బస ఏర్పాటు చేశారు. ఫలితంగా విమానం ఏడు గంటలు ఆలస్యంగా శనివారం ఉదయం గమ్యస్థానానికి చేరింది.

ములాయం నష్టనివారణ చర్యలు

దిల్లీ: సార్వత్రిక ఎన్నికలలో సమాజ్‌వాదీ పార్టీకి ఘోరమైన ఫలితాలు రావడంతో ములాయం సింగ్ యాదవ్ బరిలోకి దిగారు. సోదరుడు శివపాల్‌యాదవ్‌కు, కుమారుడు అఖిలేశ్ యాదవ్‌కు మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నాలు మొదలుపెట్టారు. కొన్నాళ్లుగా ఇద్దరినీ విడివిడిగా కలుస్తున్న ములాయం.. కుటుంబ సభ్యులందరినీ కలిసి విభేదాలను పక్కన పెట్టాలని చెబుతున్నారు. దిల్లీ, యూపీలోని సైఫైలో ఈ భేటీలు జరుగుతున్నాయి.

గ్రహం అనుగ్రహం

10-6-2019 సోమవారం

శ్రీ వికారి నామ సం॥రం॥ ఉత్తరాయణం
గ్రీష్మ రుతువు; జ్యేష్ఠ మాసం; శుక్ల పక్షం
అష్టమి: రా. 11-58 తదుపరి నవమి
పుబ్బ నక్షత్రం: సా. 4-18 తదుపరి ఉత్తర
అమృత ఘడియలు: ఉ. 10-21 నుంచి 11-50 వరకు
వర్జ్యం: రా. 11-01 నుంచి 12-31 వరకు
దుర్ముహూర్తం: మ. 12-23 నుంచి 1-15 వరకు
తిరిగి 2-59 నుంచి 3-50 వరకు
రాహుకాలం: ఉ. 7-30 నుంచి 9-00 వరకు
సూర్యోదయం: ఉ.5-28, సూర్యాస్తమయం: సా.6.26

ఈనాడు 1869 - 2019 మహాత్ముడి 150వ జయంతి వేడుకలు
ఆ పని కాలానికి వదలాలి
భావాలను వ్యక్తీకరించటం మన బాధ్యత. అంతమాత్రాన మన అభిప్రాయాలను అంతా ఒక్కసారిగా ఆమోదించేస్తారని భావించరాదు. ఈ విషయంలో మనం కాలాన్ని నమ్మటం తప్పనిసరి!
- మహాత్మా గాంధీ

ఎండాకాలం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
ఖమ్మం	45.0	33.0
అదిలాబాద్	44.3	29.7
రామగుండం	43.0	28.6
తిరుపతి	42.8	30.3
మెదక్	42.3	26.0
విజయవాడ	42.1	29.7
గుంటూరు	41.4	30.2
నల్గొండ	41.4	25.2
సూర్యాపేట	41.0	32.0
హన్మకొండ	41.0	29.0
కరీంనగర్	39.0	21.0
నిజామాబాద్	38.9	29.9
హైదరాబాద్	38.6	27.2
విశాఖపట్నం	37.8	29.0
మహబూబ్‌నగర్	37.0	26.6

ఎంసెట్ ఫలితాలన్నీ నారాయణ పక్షం!

తెలంగాణలో నారాయణ ఆధిపత్యం సుస్పష్టం !!

TS ఎంసెట్ కేటగిరీల వారీగా స్టేట్ టాపర్లుగా నిలిచిన నారాయణ విద్యార్థులు

1st O AKASH CHERUKURI HT No.1922C03255
1st MD JAWAHAR NAUSHEEN HT No. 1921E08333
1st MONISHA PRIYA HT No.1912E06072
1st BURRA SHIVANI SRI VASTAVA HT No.1911E09282
2 GATTU KARTHIK HT No.1921C01149
2 KOPURI MANISHA HT No.1921C01893

1st NARAYANA SCHOOL STUDENT RANK SUNKARA SAI SWATHI HT No.9258220866

1st NARAYANA SCHOOL STUDENT RANK MADHURI REDDY GANGADASARI HT No.420127327

TS ఎంసెట్ కేటగిరీల వారీగా స్టేట్ టాపర్లుగా నిలిచిన నారాయణ విద్యార్థులు

2 PARIGE TIRZAH AMULYA HT No.1912K01211
2 GONGATI KRISHNA VAMSI HT No. 1912R01366
3 THIKALA JASON JONES HT No.1921B08299
3 PERIGU RISHIK HT No.1923C03159
3 KANNIDI HARI KIRAN HT No.1923H03009
3 ASRA QUREISHI HT No.1912E08030
3 ANDRAJU MANOJ VARMA HT No.1924C01411

ఎంసెట్-2019లో తెలుగు విద్యార్థులతో నారాయణ సాధింపజేసిన టాప్ 10లోపు ర్యాంకులు

2 P VEDA PRANAV
2 D CHANDRASEKHAR
3 GILLELA AKASH REDDY
4 D CHANDRASEKHAR
4 BATTEPATI KARTHIKEYA
4 SUNKARA SAI SWATHI
5 BATTEPATI KARTHIKEYA
5 MADHURI REDDY GANGADASARI
6 RISHI SAPRAF
6 KRISHNA VAMSI
6 B SAI VAMSHI
6 MONISHA PRIYA
7 K JAYASREE VAISHNAVI
7 SURAPANENI SAI VIGNA
7 B SHIVANI SRI VASTAVA
8 A ABHIJITH REDDY
9 ARYAN LADDHA
9 P VEDA PRANAV
10 APPAKONDA ABHIJITH REDDY

TS EAMCET ఇంజినీరింగ్‌లో 100లోపు ర్యాంకులు

11 M JAWAHAR NAUSHEEN
16 TIRAPISH CHANDRA N
18 RISHI SAPRAF
21 OKASH CHERUKURI
22 SAYYADACH REDDY E
25 P CHERRITH REDDY
26 M DILEEP KUMAR RE
29 SHREYAS ROCTAN P
32 ARYAN SINTOSH SANKO
34 PUSHA NITESH KUMAR
35 VISHWANTH K
37 PERUGU RISHIK
38 A EHANI TEJA
39 SATWIK M
40 K SAITHVICK REDDY
41 SAI GOKUL V
42 K KARTHIKEYA REDDY
43 K SAHARSHEEL MEDAY
44 ARYAN LADDHA
48 MEGHANA DEVIRAJ
49 P NAGULU KUMAR
50 K AAKASH REDDY
52 J MANISH REDDY
53 B V N S ADITYA
56 DATTO KARTHIK
58 MOUNIKA SRIDEVATSAV
60 DOLLAPUDI SRI HARSHITHA
62 K CHALA KARTHIK REDDY
64 N SURYA PRAKASH RED
65 SUNKARI PRANAV KARAN
69 SUPARATUTU KRISHNA SAI
70 B VAMSEEN GOUTHAM
72 G SAI BHAGAVAN REDDY
73 DUMPA KARTHIK
78 ATOV CHANDAN
81 P SHETTY MADHAVRAJ
82 P SAI PRAFUL REDDY
83 PATHA SAJID KHAN
84 B AMITH VARMA
86 MANDALA MANOJ VARMA
87 K CHAITANYA BHARGAV
90 A PARIN KUMAR
92 A C CHANDRA REDDY
97 PEDIPALLA NAGA TEJA
99 Dr. MOHIT

TS EAMCET మెడికల్‌లో 100లోపు ర్యాంకులు

13 G MADHURI REDDY HT No.1913E06124
19 G KRISHNA VAMSI HT No.1912R01366
24 SANJANA SONTINOSHI HT No.1913K03011
30 CHENCHU AKSHAYA HT No.1912E06041
35 SAMAVEDAM SRAVYA HT No.1912T02156
40 T SESHA SAI LAHARI HT No.1911S02043
41 VELURI LAKSHMI VENNELA HT No.1912S02322
45 KACHU TEJASWINI HT No.1912K03173
47 K J VAISHNAVI VARMA HT No.1912G01001
53 CHINNALA SAI AMEYA HT No.1911D07205
54 MANKAPURAM CHAKUSH HT No.1911M01563
60 D ROHIT SAI HT No.1912G02008
64 QURESHI ASRA HT No.1912E08030
71 YENNI SUPRIYA HT No.1911T02236
74 LADI KEERTHIKA HT No.1911T02109
75 THIRUMURU HARSHITHA HT No.1913K03477
78 MUKLAPURI JITESH HT No.1911S02129
81 VANAMA RAM SAI HT No.1912T02336
83 G CHARAN JAGITYA REDDY HT No.1911E03020
89 KAJA VARUN HT No.1911S02274
92 SUGGALA VISHAL HT No.1912S02112
94 A. DINESH CHANDRA HT No.1912E09343
95 MANTRIKA ROHITH HT No.1912T02019
100 S AISHWARYA HT No.1913T01408

గత 15 సంవత్సరాలలో వివిధ పోటీ పరీక్షలలో 26 సార్లు ఫస్ట్ ర్యాంకు సాధించిన ఏకైక విద్యాసంస్థ నారాయణ. ఈ రికార్డు ఏ విద్యాసంస్థ సాధించలేదు.

1 Rank 2005 · 1 Rank 2006 · 1 Rank 2007 · 1 Rank 2007 · 1 Rank 2008 · 1 Rank 2009 · 1 Rank 2009 · 1 Rank 2009 · 1 Rank 2010 · 1 Rank 2010 · 1 Rank 2010 · 1 Rank 2011 · 1 Rank 2011 · 1 Rank 2012 · 1 Rank 2014 · 1 Rank 2014 · 1 Rank 2015 · 1 Rank 2015 · 1 Rank 2015 · 1 Rank 2016 · 1 Rank 2016 · 1 Rank 2017 · 1 Rank 2018 · 1 Rank 2018 · 1 Rank 2018 · 1 Rank 2019

మొత్తం తెలంగాణ ఎంసెట్ సెలక్షన్స్ 27,234

లాంగ్‌టర్మ్ నీట్ బ్యాచ్ కోచింగ్ వివరాలు

NEET LONG TERM 2019-20 CONCESSIONS		NEET LONG TERM 2019-20 CONCESSIONS	
NEET-19 MARKS	CONCESSION %	NEET-19 MARKS	CONCESSION %
> 465	90%	> 420-434	50%
> 450-464	75%	> 410-419	40%
> 435-469	60%	> 400-409	30%

Classes Commence From : 19-06-2019

FOR LT NEET 2019-20 CONTACT

MADHAPUR (Hostel)	9490975884O/ 8333826777/8886837153
PRAGATHINAGAR (Hostel)	7981935250/9912348354/4009
DILSUKHNAGAR (Hostel)	8179880537/9912343880
DILSUKHNAGAR (Day)	9912345333/9912341942
KUKATPALLY (Day)	9247446786
S.R. NAGAR (Day)	8179880514
NARAYANAGUDA (Day)	8179880486

SRAMAYEVA JAYATHE నారాయణ విద్యాసంస్థలు

ఇంజినీరింగ్‌లోనైనా.. మెడికల్‌లోనైనా.. ఇలాంటి ఫలితాలు సాధించే దమ్ము

TS EAMCET 2019 Results

ఒక్క శ్రీచైతన్యకు తప్ప మరెవ్వరికీ లేదు !

ఇంజినీరింగ్‌లో టాప్ 10 లోపు 10 ర్యాంకులు శ్రీచైతన్యవే!

STATE 1 ENGINEERING RANK KURISETI RAVI SRI TEJA, H.T.No.1922S02265

STATE 2 RANK D C S S HETHAHAVYA H.T.No. 1924C10186

STATE 3 RANK GILLELLA AKASH REDDY H.T.No. 1925C10176

STATE 4 RANK BATTEPATI KARTHIKEYA H.T.No. 1921C04102

STATE 5 RANK GORTHI BHANU DATTA H.T.No. 1925S03677

STATE 6 RANK B SAI VAMSHI H.T.No. 1922C10058

STATE 7 RANK SURAPANENI SAI VIGNA H.T.No. 1923C10074

STATE 8 RANK G HITHENDRA KASYAP H.T.No. 1923S03709

STATE 9 RANK P VEDA PRANAV H.T.No. 1924C10003

STATE 10 RANK APPAKONDA ABHIJITH REDDY H.T.No. 1923C10062

అగ్రి /మెడికల్‌లో టాప్ 10 లోపు 6 ర్యాంకులు శ్రీచైతన్యవే!

STATE 1 AGRI / MEDICAL RANK EMPATI KUSHWANTH, H.T.No. 1913E02192

STATE 3 RANK M V SAI ARUN TEJA H.T.No. 1913S02269

STATE 5 RANK ARE AKSHAY H.T.No. 1912E09145

STATE 8 RANK B SIDDARTH BHARADWAJ H.T.No. 1911T02368

STATE 9 RANK V POOJA H.T.No. 1911S01167

STATE 10 RANK TIPPARAJU HASITHA H.T.No. 1913E07194

ఇంజినీరింగ్‌లో టాప్ 100 లోపు 76 ర్యాంకులూ ఒక్క శ్రీచైతన్యవే

12 B CHETAN 1925S02116
13 A ABHINAV 1922S06072
14 G SURYA LIKHITH 1921S06134
15 K B PRAKASH 1922S01280
16 T CHANDRA 1924C10064
17 AMIT R 1923B07019
19 C SURYA 1923S03670
20 G GAGAN DEEP 1921D01498
21 AKASH C 1922C03255
22 SAVYASACH 1925C10211
23 P R KRISHNA 1921S01388
24 AKSHITH S E 1923S02240
25 P CHERRITH 1922C10260
26 M DILEEP 1924C09293
28 SHREYAS P 1921E06128
29 GOUTAM P 1923C09268
30 KSHITIJ RAJ 1923S01262
31 C PAVAN SAI 1923C10035
32 A SANTOSH 1924C09008
33 M VAMSI 1922S02444
34 P HITESH 1925C08068
35 VISHWANTH K 1924C10261
36 SANTOSH G 1925C10251
37 P RISHIK 1923C03159
39 SATWIK M 1922C08004
40 B SATHVICK 1925C10174
41 SAI GOKUL V 1924C09283
42 K KARTHIKEYA 1925C10118
43 B KARTHEEK 1923N02056
44 ARYAN L 1922C10250
46 P PREETHAM 1923S05089
48 MEGHANA D 1924A02508
50 K AAKASH 1923C09032
51 KONDA RENU 1925S02235
52 J MUKESH 1922C10221
54 MD SAYEED 1921S01076
55 S RITEESH 1925S02199
56 G KARTHIK 1921C01149
57 K GOWTHAM 1923S03319
59 M SREEHITH 1922S01233
61 D SARAT 1925S03424
63 N KAILASH 1923N02072
64 M PRAKASH 1921C08228
65 S PRANAY 1924C05089
66 P BHARANI 1924S01109
67 K SATHVIKA 1921A01096
68 K SREEMAN 1923S05138
70 B GOWTHAM 1925C10166
71 G YASWANTH 1925S02099
74 A MAHIDHAR 1922D03822
75 ABHINAV O 1923D10110
77 CHANDRAHAAS 1925S02385
79 S BHAGAVAN 1923N02037
80 N KARTHEEK 1924S02160
84 R AMITH 1922C08130
85 ALLADI AJAY 1924S03340
86 A MANOJ 1924C01411
88 S PARTHIV 1922C10164
89 P NIHANTH 1924S05176
92 A KRANTHI 1922C10054
93 M RAKESH 1921S02059
95 RAGHUNANDAN 1921S02419
96 I KESAV 1923T01606
97 P HARI TEJA 1921C04254
98 T SHASHANK 1923S02293
100 S AKHIL 1924D08079

అగ్రి / మెడికల్ లో టాప్ 100 లోపు 60 ర్యాంకులూ ఒక్క శ్రీచైతన్యవే

12 S.H. SADAF 1911B04032
14 J PADMAJA 1911S01188
17 KRUTI JAIN 1911B01271
18 V.SRINIJA 1911S01363
20 P. KAUSHIK 1912S02085
21 G. ASRITHA 1911S01113
22 D. ANNIKA 1913S02084
23 A.SHARATH 1913S01122
25 NAGASRAVYA 1913S01102
26 N.GAGAN 1913E09201
27 M.GOUTHAM 1913S02285
28 S. CHANDANA 1912S01236
31 N. VAMSHI 1913E09253
33 CHIDVILAS 1912S01309
36 GHANANATH 1913S01367
37 S.TEJASWI 1913S01173
39 M.SHIVANI 1911D01296
43 N. SANJANA 1912S01047
44 S.SRIDHAR 1912E09066
46 K.DHEERAJ 1911S03871
48 G.HEMNATH 1913E09062
49 M. ADEEB 1912S01165
51 M PRATEEK 1911S01325
52 G. RANI 1913S01479
55 AISHWARYA 1913E09170
56 A.SRIHITHA 1912E08068
57 G. ADITYA 1911C06088
58 I. NAVEEN 1911S02183
59 V. PRANAY 1912B01747
61 P.KRUSHITHA 1911E07065
62 Y.SRIRAJ 1913D12109
63 D.KARTHIK 1911D07388
65 G.SAI ANEELA 1912S03239
66 Y.PRAHARIKA 1912S01405
67 G.SUSMITHA 1913S03374
68 SUBRAMANYAM 1913T02099
69 T.SAMHITHA 1913S03249
70 K. LASYA 1913S03114
73 P. KABEER 1912E09099
77 T.AVINASH 1912E09198
79 A.TULASI 1911D03007
80 VINUTHNA 1913S01334
82 MD HAMED 1912E01057
84 B. SREEVIDYA 1912S01086
85 Y.ANIRUDH 1913E09063
87 B.PRATHISTA 1913S03691
88 JAYALAKSHMI 1913E09346
90 UDAYA SREE 1911S03172
91 M.PUJITHA 1912S02308
93 M.NANDANA 1911S03198
96 FATIMA 1913A02354
97 A.SWETHA 1912E05223
98 SARVAGNYA 1911E03149
99 B.AVYAKTH 1911E09239

తల్లిదండ్రులకు గమనిక: ఫలితాలు లేనివారు ఎంసెట్‌లో లేని కేటగిరీ ర్యాంకులను ప్రకటించి ప్రలోభపడతారు! గమనించగలరు. శ్రీచైతన్య నిజాయితీ ఫలితాలను విద్యార్థుల హాల్‌టికెట్ నెంబర్లను వెబ్‌సైట్ ద్వారా చెక్‌చేసుకుని గుర్తించగలరు.

500 లోపు ఇంజినీరింగ్ ర్యాంకులు 282

1000 లోపు ఇంజినీరింగ్ ర్యాంకులు 478

అర్హత సాధించిన విద్యార్థులు 21,980

500 లోపు MEDICAL ర్యాంకులు 249

1000 లోపు MEDICAL ర్యాంకులు 436

Sri Chaitanya School Students

ఇంజినీరింగ్‌లో 100 లోపు	మెడికల్‌లో 100 లోపు
30 ర్యాంకులు	23 ర్యాంకులు

శ్రీచైతన్య విద్యాసంస్థలు

www.srichaitanya.net

ఈ ప్రకటనలో ఏవైనా ముద్రణాదోషాలుంటే సహృదయంతో మాధ్యస్థితి తీసుకురాగలరు. శ్రీ శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సౌజన్యంతో

ఈనాడు

ఫిరాయింపుల జాడ్యం

మేడిపండుకు నకలుగా మారిన భారత ప్రజాస్వామ్యాన్ని రెండు ముక్కల్లో అభివర్ణించాలంటే- ఎన్నికల వేళ ఓట్ల అంగడి, దరిమిలా ఫిరాయింపుల గొంగడి! దేశం నలుదెసలా శీలహీన రాజకీయం గజ్జె కట్టి నర్తిస్తుండబట్టే ఫిరాయింపుల జాడ్యం రాష్ట్రాలన్నింటినీ చుట్టబెట్టేస్తోంది. నామినేషన్ల ఘట్టంలో ఆశించిన అభ్యర్థిత్వం దక్కకపోతే- అప్పటిదాకా అంటకాగిన పార్టీకి సొద్దుకొట్టి, ప్రత్యర్థి పక్షానికి జై కొట్టి కావాల్సిన సీటు దక్కించుకోవడం నయా రాజకీయంగా విరాజిల్లుతోంది. కడ నిమిషంలో గోడదూకి వచ్చేవాళ్లనూ గెలుపు గుర్రాలుగా స్వాగతించి అభ్యర్థిత్వం జీన్సు తగిలించి మర్యాద చెయ్యడంలో అన్ని పార్టీలదీ తిలాపాపం తలా పిడికెడు! ఫలానా పార్టీ గుర్తుపై ఎన్నికయ్యాం కాబట్టి ఆ రాజకీయ పక్షానికే విధేయత కలిగి ఉండాలన్న చాదస్తం ఇప్పుడెవరికీ లేదు. అభ్యర్థిత్వం కట్టబెట్టింది పార్టీయే అయినా కోట్లకు కోట్లు గుమ్మరించి నెగ్గుకొచ్చింది తామే కాబట్టి, అధికార పక్షంలో ఉంటే అన్నింటికీ బాగుంటుందని అదనుకోసం ఎదురుచూసే శాసన నిర్మాతల దూకుడుకు, గోడ దూకుళ్లకు పగ్గాలేయడానికే ఫిరాయింపుల నిషేధచట్టం రూపుదాల్చింది. దాన్ని చట్టబుండలు చెయ్యడంలో ఏనాడో చేయి తిరిగిన పార్టీలు- నిషేధం వేటు పడకుండా ఫిరాయింపుదారులకు అంబారీలు కట్టడంలో రాటుతేలిపోయాయి! ఎక్కడైనా అధికార పక్షాన్ని దిగాలాగాలన్నా, పాలక పార్టీగా మరింత బలసంపన్నమై విపక్ష గళాన్ని బలహీనపరచాలన్నా- 'రాజ్యాంగబద్ధం'గా ఫిరాయింపుల్ని ప్రోత్సహించడమే ఏకైక మార్గమని తరతమ భేదాలతో పార్టీలన్నీ విశ్వసిస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా చేసింది, ప్రస్తుతం సీఎల్పీ విలీనంతో తెరాస చేస్తున్నదీ; కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో సర్కార్ల మార్పును ప్రస్తావిస్తూ బాజపా శ్రేణులు చేయాలనుకొంటున్నదీ- ఒకే తరహా దుర్రాజకీయం. ఏ మందులకూ లొంగని మాయదారి జబ్బులా ఫిరాయింపు జాడ్యం అంతకంతకూ పెచ్చరిల్లడం- పార్టీలకు ఆత్మహత్యా సదృశం, దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి శరాఘాతం!

'రాజకీయ ఫిరాయింపుల జాడ్యాన్ని పరిమార్చకపోతే, అది దేశ ప్రజాస్వామ్య పునాదుల్నే కాదు, మౌలిక సూత్రాల్నీ దెబ్బతీస్తుంది'- 1985నాటి పార్టీ ఫిరాయింపుల నిషేధ చట్టం మౌలిక లక్ష్య ప్రకటన అది. 1967లో లోక్‌సభలో చేసిన తీర్మానం అనుసారం ఫిరాయింపుల కట్టడికి ఏం చేయాలన్న అంశం అధ్యయనం చెయ్యడానికి నాటి హోంమంత్రి చవాన్ సారథ్యంలో కమిటీ సైతం ఏర్పాటైంది. 1973, 1978 సంవత్సరాల్లో ఫిరాయింపు నిషేధ బిల్లుల ప్రయత్నం ఫలవంతం కాకపోవడంతో, 1967-'83 నడిమి కాలంలో రాష్ట్రాల్లో 2700 గోడదూకుళ్లు సాగాయని, 212మంది మంత్రిపదవుల్ని ఒడిసిపట్టగా, 15మంది ఏకంగా ముఖ్యమంత్రులై చక్రం తిప్పారని చరిత్ర చెబుతోంది. రాజీవ్ జమానాలో తెచ్చిన చట్టం వ్యక్తి స్థాయిలో పార్టీ ఫిరాయింపుల్ని అడ్డుకొని సామూహిక గోడ దూకుళ్లకు బాటలుపరచిందన్న సత్యం కళ్లకు కడుతూనే ఉంది. 1993లో గోవా శాసనసభ స్పీకర్ ఫిరాయింపుదారులతో జత కలిసి తానే ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించడం, ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లో అధికార పార్టీ శాసన సభా పక్షం మొత్తం రాత్రికి రాత్రి విపక్ష తీర్థం పుచ్చుకోవడం- ఇలా చెప్పుకొంటూ పోతే కంచే చేను మేస్తున్న వైనానికి నిదర్శనలెన్నో! 2004 నుంచి 91వ రాజ్యాంగ సవరణను అమలులోకి తెచ్చి- పార్టీ నుంచి మూడోవంతు మంది సభ్యుల వేరుకుంపటిని 'చీలిక'గా గుర్తించేది లేదన్నా, ఫిరాయింపులపై నిర్ణయాధికారం సభాపతి చేతిలో ఉండటంతో అదీ ప్రభావహీనమవుతోంది. అధికార దండం ఏ ఒక్కపార్టీకో శాశ్వతం కాని పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో- పాలక పక్షంగా ఫిరాయింపులను ఇంపుగా స్వాగతించేవాళ్లు, ప్రతిపక్షంగా తమకు అన్యాయం జరిగిందంటూ గగ్గోలు పెట్టే సందర్భాల్నీ, ఆశేష జనావళి నిర్వేదంతో పరికిస్తోంది! స్వార్థ రాజకీయ ఫలాపేక్షతో పార్టీలు ఎగదోస్తున్న ఫిరాయింపు భూతం- ప్రజాస్వామ్య ప్రభుత్వాల స్వరూప స్వభావాల్నీ మార్చి, పార్లమెంటరీ వ్యవస్థపట్ల ప్రజల విశ్వాసాన్నే కదలబార్చే ప్రమాదం నడినెత్తిన ఉరుముతోంది!

'స్వేచ్ఛాసమాజంలో అసమ్మతి అంతర్భాగం... అది నిజాయతీగా, నిష్కపటంగా ఉండాలిగాని, దొంగచాటు వ్యవహారం కాకూడదు. అత్యాశ, అధికార లాలసకు పుట్టిన అసమ్మతి సహించరానిది'- లోక్‌సభాపతిగా రబీరే చేసిన ఈ వ్యాఖ్యలు, సమకాలీన ఫిరాయింపుల కపటత్వాన్ని కళ్లకు కట్టే అసలైన గీటురాళ్లు. పార్టీ వ్యవస్థలు సుదృఢంగా ఉన్న అమెరికా బ్రిటన్‌లో ఫిరాయింపుల నిషేధ చట్టమన్నదే లేకపోవడం, అక్కడ అసమ్మతి ప్రకటనకు సైద్ధాంతిక విలువలే ప్రాతిపదికగా ఉండటం గమనార్హ విశేషం. ఆఫ్రికన్ దేశమైన నైజీరియాలో విచ్చలవిడిగా సాగుతున్న రాజకీయ ఫిరాయింపులపై 2015లో జరిపిన అధ్యయనం నాలుగు ప్రధాన కారణాల్ని నిగ్గుతేల్చింది. పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యం లోపించడం, పార్టీగత క్రమశిక్షణ కొరవడటం, పార్టీలో సభ్యుల మధ్య ఎడతెగని భేదాభిప్రాయాలు, సత్వరం సంపన్నులైపోవాలన్న సభ్యుల ఆరాటం- నైజీరియా రాజకీయ వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయని విశదీకరించింది. ఇండియాలో పోటెత్తుతున్న ఫిరాయింపులకు అందుకు భిన్నమైన కారణాలేమైనా ఉన్నాయా? కర్ణాటకలో బలం లేకపోయినా యెడ్యూరప్ప ప్రభుత్వాన్ని నిలబెట్టేందుకు- ఎమ్మెల్యేలు ఇంకా ప్రమాణస్వీకారమే చెయ్యనందున వారికి ఫిరాయింపు నిషేధ చట్టం వర్తించబోదని కేంద్రమే సుప్రీంకోర్టులో వాదించడాన్ని మించిన అనౌచిత్యం ఉందా? చట్టాన్ని కట్టుదిట్టం చెయ్యడంకంటే ముందు, ప్రజాస్వామ్య సంవిధానానికి అనుగుణంగా పార్టీలు స్వయంక్షాళనకు సిద్ధం కావాలి. గోడ దూకుడుగాళ్ల శాసనసభ్యత్వం ఆటోమేటిగ్గా రద్దు కావడంతోపాటు, అయిదేళ్లు మళ్లీ పోటీకి, ఏ అధికార పదవులు చేపట్టడానికీ వీల్లేకుండా రాజ్యాంగ సవరణలు తెస్తేనే ఫిరాయింపుల జోరుకు కళ్లెం పడేది!

అనుసరణీయ మార్గం 'సబ్ కా విశ్వాస్'!

లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఘనవిజయం ఎంతో అసాధారణమైనదనడంలో ఎవరికీ సందేహం లేదు. దానికి దోహదం చేసిన కారణాలు సైతం అంతే అసాధారణమైనవా, దేశ రాజకీయాలు కొత్త మలుపు తిరగడానికి అవి తోడ్పడతాయా, ఆ మలుపు మేలుమలుపేనా? ప్రస్తుతం ఈ ప్రశ్నల చుట్టూ చర్చలు సాగుతున్నాయి. కొన్ని సమాధానాలు వస్తున్నాయి. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్- ఈ ఎన్నికలు జాతి నిరపేక్ష భారతకు పునాదులు వేశాయన్నారు. జాతి నిరపేక్ష భావనలో పెద్ద నిగూఢత ఏమీలేదు. తెలుగులో నిరపేక్ష పదాన్ని పెద్దగా వాడం. హిందీ రాష్ట్రాల్లో బాగా వాడతారు. ఒక జాతి పట్ల ఎటువంటి అనుచిత ఆపేక్ష మమకారం చూపించకపోవడమే జాతి నిరపేక్ష ఇక్కడ జాతి అంటే కులమనే అర్థం. జాతితో పాటు మతం అనే దాన్నీ ప్రజలు తిరస్కరించి నరేంద్ర మోదీకి ఓటు వేశారని ఆదిత్యనాథ్ విశ్లేషించారు. బాజపా సిద్ధాంతాలను, ఆ పార్టీ నేతలు విశ్వసించే హిందూత్వ వాదాన్ని వ్యతిరేకించేవారు సైతం ఈ ఎన్నికల్లో ప్రజలు జాతి, మతం హద్దులను కొంతమేరకు దాటి తమ తీర్పునిచ్చారని అంగీకరిస్తున్నారు. ప్రజలు ఆ తీర్పు ఇవ్వడానికి ఏకైక కారణం- మోదీ. కొన్ని కులాలు కొన్ని పార్టీలకు ఓటుబ్యాంకులుగా ఉన్న విషయం దేశంలో కొత్త కాదు. ఆ కులాల్లోని యువతరం సైతం ఈసారి మోదీ వైపు మొగ్గిందని, ఆ మొగ్గదల రెండు మూడు రాష్ట్రాలు మినహా దేశమంతా కనిపించిందని ఎన్నికల అనంతరం నిర్వహించిన సర్వేల్లో సైతం స్పష్టమైంది.

సంకుచిత సరిహద్దులను మోదీ చెరిపేస్తారా?

నాయకత్వంపై నమ్మకం

దేశానికి బలమైన కాపలాదారుగా ఉండటానికి తనను మించినవాళ్లుగాని, తనతో సరితూగగలిగినవాళ్లు గాని విపక్షాల్లో ఉన్నారా అని మోదీ వేసిన ప్రశ్న జనాన్ని బాగా ఆలోచింపజేసింది. బాలాకోట్ దాడుల నేపథ్యంలో దేశభద్రత విషయంలో దృఢ సంకల్పంతో వ్యవహరించే నేతగా మోదీని జనం విశ్వసించారు. నిజానికి పుల్వామా, బాలాకోట్ సంఘటనలకు బాగా ముందుగా నిర్వహించిన ప్రజాభిప్రాయ సర్వేల్లో కూడా మోదీపట్ల సానుకూలతే వ్యక్తమైంది. ఆ సంఘటనల అనంతరం ఆ సానుకూలత బాగా బలపడింది. ఒక వ్యక్తి దృఢ వ్యక్తిత్వం ఆధారంగా రాజకీయ తీర్పు ఇవ్వడాన్నిబట్టి దేశంలో కుల, మత సరిహద్దులు చెరిగిపోతున్నాయని చెప్పుకోగలమా లేదా అన్నదే ఇక్కడ కీలకం. పార్టీతో పాటు నాయకత్వాన్ని చూసి ఓటువేయడం మనకు కొత్తకాదు. నెహ్రూ కాలంలోనూ అది పనిచేసింది. ఇందిరాగాంధీ హయాములో అది పరాకాష్ఠకు చేరింది. ఒక వ్యక్తి చుట్టూ లేక ఒక కుటుంబం చుట్టూ పార్టీ మితిమీరి తిరిగితే ఏమవుతుందనడానికి నేటి కాంగ్రెస్ దుస్థితే ఒక నిదర్శనం. దేశంలో ప్రాంతీయ పార్టీలన్నీ వ్యక్తుల చుట్టూనే తిరుగుతున్నాయి. వివిధ స్థాయుల్లో పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠపరచుకుంటూ బలమైన నేత చుట్టూ మితిమీరి తిరగనంత వరకూ దాన్ని తప్పు పట్టలేం.

ప్రజాస్వామికంగా ఎంతో పరిపక్వత చెందిన దేశంగా చెప్పుకొంటున్న అమెరికాలోనూ అధ్యక్ష ఎన్నికలూ వ్యక్తుల చుట్టూనే తిరుగుతున్నాయి. అక్కడా పార్టీలు ఉన్నాయి. సిద్ధాంతాలూ ఉన్నాయి. కార్యక్రమాలు ఉన్నాయి. ప్రజలు మాత్రం నాయకుడి సామర్థ్యాన్ని చూసే చాలా సందర్భాల్లో అక్కడ ఓటు వేస్తున్నారు. అసలక్కడ అధ్యక్ష పదవికి పార్టీ తరఫున పోటీ పడాలంటే ముందు తనను తాను నిరూపించుకోవాలి. ఆ నిరూపణ అసాధారణంగానే ఉంటుంది. తన సామర్థ్యాలు ఎంతటివో పార్టీ వేదికల్లో ప్రదర్శించాలి. మన దేశంలో పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నం. అక్కడ కులం లెక్కలు, బలాలు ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. బాజపాదైనా, కాంగ్రెస్‌దైనా, ప్రాంతీయపార్టీలదైనా ఇదే పద్ధతి. మొన్నటి ఎన్నికల్లో పార్టీ టికెట్ల కేటాయింపు గతానికి భిన్నంగా ఏమీ లేదు. నియోజకవర్గ స్థాయిలో కులం, మతం లెక్కల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతున్నప్పటికీ దేశస్థాయిలో అత్యున్నత పదవికి పోటీపడుతున్న నాయకుడి సామర్థ్యం, వ్యక్తిత్వ లక్షణాల ముందు ఈ లెక్కలు క్రమేపీ ప్రాధాన్యాన్ని కోల్పోయే క్రమం దేశంలో మొదలైతే మంచి కాలం వస్తోందనుకోవాలి. రాజకీయాలు సంకుచిత సరిహద్దులను దాటుతున్నాయని సంతోషించవచ్చు.

దేశ రాజకీయాలను మోదీ ఆ సరిహద్దులను దాటించే విధంగా తీర్చిదిద్దాలంటే బాజపా కూడా చాలా మార్పులను చవిచూడాల్సి వస్తుంది. ముఖ్యంగా మూడు దశాబ్దాలకు పైగా దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తోన్న మెజారిటీ-మైనారిటీ సిద్ధాంతరాద్ధాంతాలకు బాజపా స్వస్తిపలకాలి. మైనారిటీలు కూడా విశ్వసించే విధంగా ఆ పార్టీ వ్యవహరించాలి. మోదీ ప్రకటించిన 'సబ్‌కా విశ్వాస్' అంటే అందరి నమ్మకాన్ని పొందడం. బహుశా ముస్లిములను దృష్టిలో ఉంచుకునే ఆయన 'సబ్‌కా విశ్వాస్' అన్న పద బంధాన్ని వాడారు. దేశంలో ముస్లిముల జనాభా 20 కోట్లకు చేరుకుంటోంది. మరి కొన్నేళ్లలో ప్రపంచంలో అత్యధిక ముస్లిములు గల దేశంగా భారత్ మారబోతోంది. మరోవైపు ముస్లిముల రాజకీయ ప్రాతినిధ్యం క్రమంగా తగ్గుతోంది. బాబ్రీ మసీదు విధ్వంసం, దాని తరవాత అనేక పరిణామాలతో ఆ వర్గంలో క్రమేపీ ఒక భయం, ఒక అనిశ్చితి నెలకొన్న విషయం ఎవరూ కాదనలేనిది. ఇంత పెద్దసంఖ్యలో ఉన్న జనాభా వ్యాకులతతో ఉండటం ఎవరికీ వాంఛనీయం కాదు. నిజానికి దేశ విభజన సమయంలో ముస్లిముల్లోని ఉన్నతశ్రేణిలో పెద్ద వర్గమంతా పాకిస్థాన్ వెళ్లిపోయింది. ఇక్కడ మిగిలినవారిలో అత్యధికులు శ్రామిక వర్గానికి చెందిన వారు. ఇంకా స్పష్టంగా చెప్పుకోవాలంటే వీరంతా శతాబ్దాల కాలంలో ఇస్లాములోకి క్రమేపీ మారినవారు. గతంలోనూ చాలా కొద్దిమంది మూలాలు మాత్రమే సంప్రదాయ ఇస్లాం దేశాల్లో ఉన్నాయి. అలాంటి మూలాల పట్ల నిరంతరం ఎరుకతో ఉన్న వర్గాలు 1947లో పాక్‌కు వెళ్లిపోయాయి. కుటుంబంలో ఒక వ్యక్తి నిరంతరం అభద్రతతో, వ్యాకులతతో ఉంటే ఆ కుటుంబం కుదురుగా ఉండలేదు. దేశానికైనా ఇదే వర్తిస్తుంది. దేశంలో ముస్లిముల మనసులను ప్రభావితం చేసే మరో ముఖ్యమైన సమస్య కశ్మీర్‌ది. బాజపా అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఎను రద్దు చేస్తామని అమిత్ షా ప్రకటించారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలా అడుగులేస్తుందో నిశితంగా చూడాలి. అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో ఆ అడుగులు ఉంటే అనేక సంవత్సరాలుగా విపరీత మానవ నష్టాన్ని కలగచేస్తున్న సమస్య పరిష్కారం అవుతుంది.

అనాదిగా అనుచిత పోకడలు

కులం, మతం ఆధారంగా అభ్యర్థులకు ఓటువేయడం నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకోదు. కానీ, మన దేశంలో వందల ఏళ్ల నుంచి కులాల ప్రభావం పాతుకుపోయి ఉంది. ఆధునికులు అనుకున్న వ్యక్తుల్లోనూ 'వాడు మనవాడేనా' అన్న ఆలోచన పనిచేస్తుండటం కాదనలేని విషయం. కులానికి ఆధారంగా ఉన్న వృత్తి పోయింది. వృత్తులు, స్నేహాలు వ్యక్తి ఇష్టాయిష్టాల ఆధారంగా నడుస్తున్నాయి. 1990లో మొదలైన ఆర్థిక సంస్కరణల తరవాత సంపద సృష్టిలో వేగం పెరిగింది. మధ్యతరగతి సంఖ్య బాగా అధికమైంది. కొన్ని విషయాల్లో కుల, మత ప్రభావం వేగంగా తగ్గుతోంది. బాజపా హిందూత్వ సిద్ధాంతం ప్రకారం- స్థూలంగా ఏ వ్యక్తికైనా హిందూ అస్తిత్వమే మొదటి గుర్తింపుగా ఉండాలి. ఒక వ్యక్తి తనను తాను ముందు హిందూ జాతికి చెందినవాడిగా విశ్వసించాలి. అతడి చైతన్యంలో, ఆలోచనల్లో ఆ గుర్తింపే ప్రధానంగా ఉండాలి. కులం, ప్రాంతంపై మమకారాలు ఎక్కడా ముందుండకూడదు. ఈ మమకారాలను ఎంతగా తొలగించగలిగితే ఆ మేరకు నాయకుడి నిజాయతీ, నిబద్ధత, సామర్థ్యం తదితర విశాల లక్షణాల ఆధారంగా ప్రజలు తమ తీర్పిస్తారు. మోదీ నేతృత్వంలోని బాజపా ఆ దిశగా అడుగులు వేస్తుందా లేదా అన్నది వేచిచూడాల్సిందే.

ఇక్కడే సామాజిక మాధ్యమాలు దేశంలో నిర్వహిస్తోన్న పాత్ర గురించి కూడా చెప్పుకోవాలి. సోషల్‌మీడియాలో నాయకుల సామర్థ్యం, గుణగణాల ఆధారంగా ప్రచార వ్యూహాలకు పదునుపెట్టి ఓటర్లను ప్రభావితం చేయడం పెద్దయెత్తున మొదలైంది. మోదీ విజయం వెనక ఈ మీడియా పాత్ర చాలా ఉంది. ప్రతిపక్షం ఇక్కడ బాజపా ధాటికి తట్టుకోలేకపోయింది. కుల, మత ఆధార రాజకీయ ఆలోచనలను చెరిపివేయడంలో దానిపాత్ర కాదనలేం. మరోవైపు అదే- ఒక జన సమూహానికి వ్యతిరేకంగా ద్వేషాన్ని, శత్రుత్వాన్ని వ్యాప్తి చేయగలదు. రెండు వైపులా పదునున్న మహా ఆయుధమది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఏం జరిగిందో అక్కడి భారతీయులకు తెలుసు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేవి ప్రజాస్వామ్యానికి పునాదులుగా అందరం అంగీకరిస్తాం. మనకు స్వేచ్ఛ తక్కువ లేదు. లేనిదల్లా సామాజికంగా సమానత్వం, సౌభ్రాతృత్వమే! అఖండ విజయాన్ని ఆలంబనగా చేసుకుని ఈ రెండూ మోదీ తీసుకురాగలిగితే అది దేశానికి మేలుమలుపే అవుతుంది!

– ఎన్.రాహుల్ కుమార్

అర్థం లేని బెదిరింపులు

భారత్, అమెరికా వాణిజ్యానుబంధం ఊహించని మలుపులు తిరుగుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై పన్ను రాయితీలు తొలగించడంతో ద్వైపాక్షిక వాణిజ్యంపై వాడి వేడి చర్చ మొదలైంది. ట్రంప్ నిర్ణయాన్ని మితిమీరిన దూకుడుగానే భావించాల్సి ఉంటుంది. సాధారణీకరించిన ప్రాధాన్యతల విధానం (జీఎస్‌పీ) ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశంగా 1976నుంచి భారత్ చేసే కొన్ని ఎగుమతులకు అమెరికా పన్ను రాయితీలు అమలుపరుస్తోంది. భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా మరికొన్ని దేశాలూ ఈ తరహా రాయితీలు పొందుతున్నాయి. అయితే తమ దేశం చేస్తున్న ఎగుమతులకు భారత్ సరైన మార్కెట్‌ను సృష్టించలేకపోతోందంటూ ఇన్నేళ్లుగా ఇస్తున్న పన్ను రాయితీలపై ట్రంప్ వేటు వేశారు. ట్రంప్ తీసుకున్న నిర్ణయం భారత్‌పై ఎలాంటి ప్రభావాన్ని కనబరుస్తుందన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

మనదేశంనుంచి అమెరికాకు చేస్తున్న ఎగుమతుల్లో ఔషధాలు, చర్మ ఉత్పత్తులు, శుద్ధి చేసిన ఆహారం, రసాయనాలపై జీఎస్‌పీ కింద పన్ను రాయితీలను అమెరికా తొలగించింది. ఈ ఉత్పత్తుల మొత్తం విలువ రూ.41,400 కోట్లు. అమెరికాకు భారత్ చేసే మొత్తం ఎగుమతుల విలువ రూ.3,51,000 కోట్లు (2018లో). ఇందులో జీఎస్‌పీ పరిధిలోకి వచ్చే ఉత్పత్తులు 11.7శాతం మాత్రమే. వీటిపై పన్ను రాయితీలను ఎత్తేయడంవల్ల భారత్‌కు వాటిల్లే నష్టం రూ.1,174 కోట్లు. ఈ లెక్కన చూస్తే ట్రంప్ నిర్ణయంవల్ల భారత్‌కు వాటిల్లే నష్టం నామమాత్రమే! అమెరికా బెదిరింపులకు లొంగి అది ఆడమన్నట్లల్లా ఆడితే కలిగే నష్టం నిజానికి చాలా ఎక్కువ. ద్వైపాక్షిక వాణిజ్యంలో మొదటినుంచీ మిగులు భారత్‌వైపే ఉంది. పన్ను రాయితీల తొలగింపు దిశగా ట్రంప్‌ను ప్రేరేపించిన కారణాల్లో ఇదీ ఒకటి. 2018 ఏప్రిల్‌నుంచి 2019 మార్చి మధ్య కాలంలో ఇరుదేశాల మధ్య చోటుచేసుకున్న వాణిజ్యాన్ని విశ్లేషిస్తే భారత్ రూ.1,03,500 కోట్ల మిగులులో ఉంది. ఈ కాలంలో అమెరికాకు భారత్ చేసిన ఎగుమతుల విలువ రూ.9,31,200 కోట్లు. అమెరికా నుంచి భారత్ చేసుకున్న దిగుమతుల విలువ రూ. 2,20,800 కోట్లు. ద్వైపాక్షిక వాణిజ్యంలో భారత్ మిగులు స్థానంలో ఉంటున్నప్పటికీ- కొన్నేళ్లుగా ఆ మిగులు తగ్గుతుండటం గమనార్హం. 2017-18లో ఇరు దేశాల మధ్య జరిగిన వాణిజ్యంలో భారత్ రూ.1,44,900 కోట్లు. 2018-19నాటికి అది రూ.1,03,500 కోట్లకు తగ్గడం గమనార్హం. గడచిన మూడేళ్లుగా భారత్‌కు అమెరికా ఎగుమతులు క్రమంగా పెరుగుతున్నాయి. 2016-17లో రూ.1,51,800 కోట్లుగా ఉన్న అమెరికా ఎగుమతుల విలువ 2018-19నాటికి రూ.2,20,800 కోట్లకు ఇనుమడించింది. అంటే అమెరికా ఎగుమతులు 23శాతం పెరిగాయన్నమాట! ఒకవైపు ద్వైపాక్షిక వాణిజ్యం ఆగాధం తగ్గుతూ, అమెరికన్ ఎగుమతుల విలువ పెరుగుతున్న తరుణంలో అమెరికన్ అధ్యక్షుడు ట్రంప్ ఈ తరహా బెదిరింపు చర్యలకు దిగడం ఏ రకంగానూ తర్కానికి అందని విషయం.

భారత్‌పై ట్రంపరితనం

అమెరికాలోని పాల ఉత్పత్తులు, వైద్య పరికరాల వాణిజ్య లాబీ ఒత్తిళ్ల మేరకే డొనాల్డ్ ట్రంప్ ఈ రకంగా వ్యవహరిస్తున్నారన్న అంచనాలున్నాయి. మరీ ముఖ్యంగా ట్రంప్‌పై వైద్య పరికరాల తయారీదారుల లాబీ ఒత్తిడి ఎక్కువగా ఉందన్న వార్తలు వినిపిస్తున్నాయి. అమెరికా ఎగుమతి చేసే వైద్య పరికరాలపై గరిష్ఠ ధరల పరిమితిని అమలు చేస్తోంది. ప్రాణాధార వైద్య పరికరాలపై మరీ ముఖ్యంగా స్టెంట్ ధరలపై భారత్ కొంతకాలంగా గరిష్ఠ పరిమితిని అమలు చేస్తోంది. గతంలో అత్యధిక రేట్లకు వైద్య పరికరాలను విక్రయించి గరిష్ఠంగా లాభం సంపాదించిన అమెరికన్ కంపెనీలకు భారత్ చర్య కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. భారత్‌కు ఎన్నో రకాల ఉత్పత్తులను అమెరికా ఎగుమతి చేస్తున్నప్పటికీ- ఆ దేశం దృష్టంతా వైద్య పరికరాలపైనే ఉండటం గమనార్హం. ట్రంప్‌పై వైద్య పరికరాల లాబీ ఒత్తిడి పెరుగుతోందనడానికి ఇది సంకేతం. కొన్నేళ్లుగా భారత్‌లోకి అమెరికన్ వైద్య పరికరాల దిగుమతుల పరిమాణం క్రమక్రమంగా పెరుగుతోంది. 2014-15 మధ్యకాలంలో అమెరికానుంచి భారత్‌కు రూ.6,100 కోట్ల విలువ చేసే వైద్య పరికరాలు దిగుమతయ్యాయి. ప్రపంచ దేశాలనుంచి మొత్తంగా భారత్ దిగుమతి చేసుకునే వైద్యపరికరాల విలువ రూ.22,000 కోట్లు. ఈ మొత్తంలో అమెరికన్ వైద్యపరికరాల దిగుమతుల విలువ మాత్రమే 27శాతం కావడం గమనార్హం. ఈ శాతం తగ్గుతూ వస్తున్నప్పటికీ అది ఎప్పుడూ 25శాతం కన్నా క్షీణించలేదు. ద్వైపాక్షిక వాణిజ్యంలో అమెరికా పరిస్థితి క్రమంగా మెరుగుపడుతున్న పరిస్థితుల్లో ఆ దేశం ఈ తరహా బెదిరింపులకు దిగడం అసంబద్ధం. వీటిపై భారత్ ఎలా స్పందించాలన్నది ఇప్పుడు ప్రశ్న. ప్రతీకార చర్యలకు ఒడిగడుతూ అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలకు నిజానికి భారత విధానకర్తలు బెంబేలెత్తిపోవాల్సిన అవసరం లేదు. ఇలాంటి ఒత్తిళ్లకు లొంగితే ఇక అవి అంతూపొంతూ లేకుండా కొనసాగుతాయన్న విషయాన్ని గమనంలోకి తీసుకోవాల్సిన తరుణమిది.

– సత్యపాల్ మెనన్

ఈనాడు లేఖలు

మనోభావాల సమస్య

అందరి ఇళ్లలో దేవుడి చిత్రపటాలు ఉంటాయి. సంవత్సరం పూర్తికాగానే వాటిని చెత్తబుట్టలో పడేస్తారు. అలాగే శుభలేఖల మీద దేవుడి బొమ్మలు ముద్రిస్తారు. దేవాలయాల్లో ప్రసాదాలు సైతం దేవుడి బొమ్మ ఉన్న కవర్లలో ఇస్తుంటారు. ఇలా పలురకాలుగా ముద్రితమవుతున్న దేవుడి చిత్రాలు ఆ తరవాత చెత్తకుప్పల్లో కనబడుతుంటాయి. వినాయక చవితి సందర్భంగా చేసే విగ్రహాలు సైతం రోడ్ల పక్క అపరిశుభ్ర పరిస్థితుల్లో ఏడాది అంతా దర్శనమిస్తుంటాయి. మనం పవిత్రంగా భావించే దేవతల పాటోలు, విగ్రహాలను ఇలా రోడ్లపై పడేస్తుంటే బాధ కలుగుతుంది. మనోభావాలూ దెబ్బతింటాయి. ఈ విషయంలో ఎవరికివారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. శుభలేఖల మీద దేవుడి బొమ్మలకు బదులుగా సన్నాయిమేళం, అరటి, మామిడి వంటి తోరణ చిత్రాలు ముద్రించవచ్చు. ఇలా తీసుకోదగు చర్యలు గురించి ధార్మిక సంస్థలు, భక్తి కార్యక్రమాల నిర్వాహకులు, ప్రభుత్వాలు తగిన ఆలోచనలు చేయాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

బంగరు తెలంగాణ బాటలో...

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాయి. సర్పంచులు, మండల, జడ్పీ చైర్మన్‌లు కొలువుతీరారు. స్థానిక సంస్థలు సరిగ్గా పనిచేస్తేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యం. కానీ స్థానిక సంస్థలు ఏళ్ల తరబడి నిధుల కొరతతో సతమతమవుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులకు గల అధికారాలు అరకొర. అధికారాలు, నిధుల విషయంలో స్థానిక సంస్థలు బలోపేతమైతే, వారి మధ్య సమన్వయం ఏర్పడితే గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాలు వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తాయి. ప్రజలు సైతం రాజకీయాలను పక్కనపెట్టి ప్రజాప్రతినిధుల పనితీరును పరిశీలిస్తుండాలి. ప్రభుత్వం నుంచి సహకారం అందుకుంటూ, పనుల్లో అవినీతికి తావులేకుండా చూస్తే బంగరు తెలంగాణ స్వప్నం సత్వరమే సాకారమవుతుంది.

- రావుల రామ్మోహన్‌రెడ్డి, వెల్దండ, నాగర్‌కర్నూల్‌జిల్లా

పశుపతి

పశుపతి అనే పదానికి జీవులను కాపాడే, రక్షించేవాడు అని అర్థం. పిపీలికాది బ్రహ్మ పర్యంతం జీవులే. వాటన్నింటినీ కాచేవాడు ఆ పరమాత్మే.

శిశుపాలన, పశుపాలన ఒకలాంటివే. అతి సున్నితమైనవి. ఓర్పు, సహనం కావాలి. అవ సరమైతే వాటితో మమేకమై గడపాలి. దానికి చనువు, మాలిమి కావాలి. అన్నింటినీ మించి నమ్మకం కలిగేలా మసలుకోవాలి. దానికి నైపుణ్యం ఉండాలి. సమయానుకూలంగా అదిలించాలి. ఒక్కోసారి బెదిరించాలి.

అంతలోనే బుజ్జగించాలి. అలా చేయడానికి మమకార రాహిత్య గుణం, సంయమనం కలిగి ఉండాలి. ఒక్కోసారి ఇన్ని భావాలూ ఒకేసారి వెంట వెంటనే ప్రదర్శించాల్సిన అవసరం కలగవచ్చు. అందుకోసం లౌక్యం తెలియాలి. చతురత ప్రదర్శించాలి. చంచల మనస్కులను సాకడం అంత సులభమైన పనేమీ కాదు.

అమ్మలాంటి మనసున్నవారికే అది సాధ్యం. ఆ లక్షణాలు సంపూర్ణంగా ఉన్నది ఒక్క పరమాత్మకే

అందుకే భాగవతంలో 'విశ్వమే నీవై, ఆ విశ్వాన్ని చూస్తూ, దాన్ని నిరంతరం నిర్మిస్తూ, ఆ విశ్వానికి హేతువువీ నీవే అయిన ఓ పరమాత్మా! పంచభూతాత్మకమైన ఈ దేహానికి- మనసు, ప్రాణం, బుద్ధి, తెలివి మొదలైనవాటికి నీవే ఆత్మ స్వయంపుడవై, నీ అంశతోనే జనించిన

కేసీఆర్‌ను గద్దె దించేదాకా పోరాటం

- కాంగ్రెస్ నేత మల్లు భట్టివిక్రమార్క

హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద కాంగ్రెస్ తరపున మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన దీక్షకు హాజరై ఆయనకు సంఘీభావం ప్రకటిస్తున్న శైలజానాథ్, శ్రీధర్‌బాబు, పరమేశ్వరన్, కుంతియా, వీహెచ్ తదితరులు

ఈనాడు, హైదరాబాద్ - కవాడిగూడ, న్యూస్‌టుడే: అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని బూనీ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దెదించేంత వరకూ పోరాటం సాగిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. సీఎల్పీ విలీనానికి నిరసనగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద కాంగ్రెస్ తరపున ఆయన చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష ఆదివారం రెండో రోజూ కొనసాగింది. దీక్షా శిబిరానికి పలువురు కాంగ్రెస్ నేతలు, ఇతర ముఖ్యులు వచ్చి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. కేసీఆర్ మనస్తత్వం ఉన్న సీఎంలు నలుగురుంటే దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిపోతుందన్నారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నికల సంహార్ని, రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. న్యాయ, ప్రజా పోరాటాల ద్వారా విలీన చర్యలను అడ్డుకుంటామని ప్రకటించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు ఆర్.సి.కుంతియా మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా విలీనం ఎలా చేస్తారని ప్రశ్నించారు.

కర్ణాటక ఉపముఖ్యమంత్రి పరమేశ్వరన్, మల్కాజిగిరి ఎంపీగా ఎన్నికైన ఎ.రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డి.శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి, సీతక్క, పొదెం వీరయ్య, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్, సీనియర్ నేత వి.హనుమంతరావు, ఏపీ కాంగ్రెస్ నేత శైలజానాథ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఏఐసీసీ కార్యదర్శులు సలీం అహ్మద్, సంపత్‌కుమార్, చల్లా వంశీచంద్‌రెడ్డి, తెలంగాణ ఇంటిపార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్, కంచ ఐలయ్య, మల్లురవి తదితరులు భట్టి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో పలువురు నేతలు మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి దీక్షకు సంఘీభావం తెలిపారు.

ఇది జాతీయ పోరాటం: పరమేశ్వరన్

అధికారం శాశ్వతం కాదని.. ఆయన కుమార్తె కూడా ఎన్నికల్లో ఓడిపోయిందన్న విషయాన్ని తెలంగాణ సీఎం కేసీఆర్ గుర్తించాలని కర్ణాటక ఉపముఖ్యమంత్రి పరమేశ్వరన్ అన్నారు. ఎమ్మెల్యేలను కోట్ల రూపాయలు ఇచ్చి కొంటున్నారని ఆరోపించారు. ఇది తెలంగాణ కాంగ్రెస్ పోరాటం మాత్రమే కాదని.. జాతీయ కాంగ్రెస్ పోరాటమన్నారు. భట్టి దీక్షకు నైతిక మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.

భట్టి పోరాటానికి మా మద్దతు: మందకృష్ణ

కేసీఆర్ రాజకీయ చర్యలకు దళితులు బలయ్యారని మందకృష్ణ మాదిగ విమర్శించారు. అప్పట్లో డిప్యూటీ సీఎం రాజయ్యపై వేటు వేశారని.. ఇప్పుడు సీఎల్పీ నేత దళితుడు కావడంతోనే ఆయనకు పదవి లేకుండా చేశారని ఆరోపించారు. సామాజిక న్యాయం కోసం ఎవరు పోరాటం చేసినా సంఘీభావం తెలుపుతామన్నారు. భట్టి పోరాటం ఏ రూపం తీసుకున్నా మద్దతు ఇస్తామని చెప్పారు.

ప్రొఫెసర్ కంచ ఐలయ్య మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపుల చట్టానికి పదును పెట్టాలన్నారు. తెరాస లాంటి కుంటలు.. సముద్రంలాంటి కాంగ్రెస్‌ను ఏమీ చేయలేవని సీతక్క చెప్పారు. వీరయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చాలాకాలంగా దళితులను అవమానిస్తున్నారని ఆరోపించారు. అత్రమాలు, అవినీతికి పాల్పడుతున్నందునే కేసీఆర్‌కు భయం పట్టుకుందని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజాపోరాటాలతో ఎంతో మంది నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని రాజగోపాల్‌రెడ్డి దుయ్యబట్టారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కమిటీలు వేసి ప్రజలకు వాస్తవాలు వివరిస్తామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. దీక్ష చేస్తున్న భట్టివిక్రమార్కకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఉదయం నిలకడగా ఉన్న ఆయన ఆరోగ్యం సాయంత్రానికి క్షీణించిందని వైద్యులు ప్రకటించారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటాం: రేవంత్‌రెడ్డి

సీఎల్పీ భేటీ పెట్టుకునేందుకు పార్టీ మారిన ఎమ్మెల్యేలకు పీసీసీ అనుమతి ఉందా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రం పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు ఉందన్నారు. శాసనసభ కంటే లోక్‌సభ ఎన్నికల్లో తెరాసకు ఓట్లు తగ్గాయని.. ఫిరాయింపులను ప్రోత్సహించడం కూడా దీనికి కారణమని విశ్లేషించారు. అవినీతిని ప్రశ్నించే వారు ఉండకూడదనే వివక్ష లేకుండా చేయాలని చూస్తున్నారని.. విలీనం చట్టరీత్యా చెల్లదని పేర్కొన్నారు. తెదేపా శాసనసభా పక్షాన్ని తెరాసఎల్పీలో విలీనం చేసినప్పుడు హైకోర్టు అదే విషయాన్ని స్పష్టంగా చెప్పిందన్నారు. కేసీఆర్ చర్యలను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆనందం శాశ్వతం కాదని.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామన్నారు.

రవిప్రకాశ్ భవితవ్యం తేలేది నేడే

- న్యాయస్థానానికి నివేదిక సమర్పించనున్న పోలీసులు
- విచారణకు ఏమాత్రం సహకరించలేదని రూపకల్పన

ఈనాడు, హైదరాబాద్: టీవీ 9 వాటాల వివాదంలో ఆ సంస్థ మాజీ సీఈవో రవిప్రకాశ్ భవితవ్యం సోమవారం తేలనుంది. తప్పుడు పత్రాల్ని సృష్టించడంతోపాటు సంతకం ఫోర్జరీకి పాల్పడ్డారని రవిప్రకాశ్‌పై అలందా మీడియా సంచాలకుడు కౌశిక్‌రావు ఇచ్చిన పిర్యాదు మేరకు సైబరాబాద్ పోలీసులు దర్యాప్తు చేశారు. ఈనెల 4-6 తేదీల్లో రవిప్రకాశ్‌ను విచారించారు. ఆయన ఏమాత్రం సహకరించలేదని పోలీసులు పేర్కొంటున్నారు. విచారణ సందర్భంగా ఆయన ఇచ్చిన సమాధానాలతో నివేదిక రూపొందించారు. కౌశిక్‌రావు ఇచ్చిన పిర్యాదులోని అంశాలు తప్పని నిరూపించే ఆధారాలేవీ రవిప్రకాశ్ సమర్పించలేకపోయారని పోలీసులు తెలిపారు. ఆయన దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని నిర్ధారణకు వచ్చారు. ఏవైనా ఆడిగితే తనకు గుర్తు లేదని చెబుతుండటంతో కావాలనే బుకాయిస్తున్నారని వారు నమ్ముతున్నారు. అవే అంశాలతో రూపొందించిన నివేదికను సోమవారం న్యాయస్థానంలో సమర్పించాలని నిర్ణయించారు. కోర్టు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకొంటామని సైబర్‌క్రైమ్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ పరిణామాల్ని గమనిస్తే రవిప్రకాశ్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు పకడ్బందీ ప్రణాళికను రూపొందించినట్లు కనిపిస్తోంది.

AMRITA VISHWA VIDYAPEETHAM
Inspired by Love, Guided by Knowledge

Admission Notification 2019
www.amrita.edu/school/ayurveda

Applications are invited from eligible candidates for admission to

BAMS Programme

offered at **School of Ayurveda, Amritapuri Campus, Kollam**

Qualification: National Eligibility cum Entrance Test (NEET) UG - 2019 qualified candidates are eligible for admissions to BAMS for the academic year 2019-20

Age Limit: Not below 17 years and not above 25 years as on 31.12.2019

Admissions subject to approval from Ministry of Health, Govt. of India

Important Dates

Commencement of Online Registration
10.06.2019

Last Date for Online Registration
10.07.2019

How to Apply?

APPLY ONLINE

Visit our website
www.amrita.edu/school/ayurveda
for instructions

Cost of Application: Rs. 1000/-

For more information contact

The Admission Coordinator, Amrita School of Ayurveda, Clappana P.O., Vallikkavu, Kollam – 690525.

0476 280 5994 / 90720 03160 (9.00 am - 5.00 pm only)

ugadmissions@ay.amrita.edu

NIRF India Rankings 2019

#5 RANKED 5 in Medical category
#8 RANKED 8 in University category
#15 RANKED 15 in Overall category
#15 RANKED 15 in Pharmacy category

ముగిసిన చేప ప్రసాదం పంపిణీ

- రెండోరోజు గందరగోళం

అబిడ్స్, నాంపల్లి

ఆస్తమా బాధితులకు చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం తొలిరోజు సక్రమంగానే సాగినా రెండోరోజైన ఆదివారం కాస్త గందరగోళానికి దారితీసింది. మధ్యాహ్నం క్యూ లైన్లలో వేచి ఉన్న వారికి సకాలంలో చేపల టోకెన్లు అందకపోవడం, చేప పిల్లలు అందుబాటులో లేకపోవడం, అదే సమయంలో మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది గంటపాటు పంపిణీ ఆపేసి భోజనాలకు వెళ్లడంతో ఆస్తమా బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రూ.25కు అమ్మాల్సిన టోకెన్లను రూ.50 చొప్పున అమ్మడంతో సిబ్బందే కృత్రిమ కొరత సృష్టించి సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో గ్యాలరీల్లో గందరగోళం నెలకొంది. ఆదివారం తెల్లవారేసరికి సుమారు 76 వేలమంది చేప ప్రసాదం స్వీకరించినట్లు అంచనా. ఆదివారం కూడా బాధితులు తరలివచ్చారు. అయితే అధికారులు 32 కౌంటర్లకు బదులుగా 10 కౌంటర్ల లోనే ప్రసాదం పంపిణీ కొనసాగించారు. తర్వాత వాటిని 6కు కుదించారు. అంతలోనే చేప పిల్లలు లేకపోవడంతో టోకెన్లను ఆపివేశారు. దీంతో క్యూలో వేచి ఉన్న బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అక్కడికి చేరుకోవడంతో బాధితులు విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. చేపలు అయిపోయిన విషయం వాస్తవమేనని.. వెంటనే తెప్పిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది.

ఆరోపణలు అవాస్తవం: మత్స్యశాఖ

మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది చేప టోకెన్లను రెట్టింపు ధరలకు విక్రయించారని జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శంకర్ రాథోడ్ అన్నారు. తమ సిబ్బంది టోకెన్లను బ్లాక్‌లో విక్రయించినట్లు తేలితే చర్యలు తీసుకుంటామన్నారు.

నేటి నుంచి మా ఇంటి వద్ద పంపిణీ: బత్తిని

చేప ప్రసాదం పంపిణీ ఈనెల 10, 11, 12 తేదీల్లో మూడురోజుల పాటు హైదరాబాద్ దూద్‌బౌలిలోని తమ ఇంటి వద్ద కొనసాగుతుందని మృగశిర ట్రస్టు నిర్వాహకులైన బత్తిని హరినాథ్‌గౌడ్ ప్రకటించారు.

ఐపీఎస్‌ల బదిలీలకు రంగం సిద్ధం

- రెండేళ్లకు మించి పనిచేసే ఎస్పీలకు స్థానచలనం
- ఎన్నికల కోడ్ ముగియడంతో కార్యాచరణ

ఈనాడు - హైదరాబాద్

రాష్ట్రంలో ఐపీఎస్‌ల బదిలీలకు రంగం సిద్ధమైంది. అనేక జిల్లాల ఎస్పీలు, కమిషనర్లతో పాటు ఉన్నతాధికారులకు స్థానచలనం కలగనుంది. 2018 సెప్టెంబరులో చివరిసారిగా ఐపీఎస్‌ల బదిలీలు జరిగాయి. ఆ తర్వాత చిన్న చిన్న మార్పులు, చేర్పులు తప్ప రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి భారీ స్థాయిలో బదిలీలు జరగలేదు. చాలా ప్రతిపాదనలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు రకరకాల సాంకేతిక కారణాల వల్ల కుదరలేదు. మధ్యలో స్వల్ప విరామం మినహా ఇంచుమించు ఆర్నెల్లుగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. పార్లమెంటు ఎన్నికలతో పాటు రాష్ట్రంలో మండల పరిషత్ ఎన్నికలు కూడా పూర్తికావడంతో ఇప్పుడు బదిలీలకు రంగం సిద్ధమైంది. ముందుగా ఖాళీలను భర్తీ చేయడంతో పాటు పదోన్నతులు పొందిన వారికి తగిన పోస్టింగులు ఇవ్వాల్సి ఉంది. రెండేళ్లకు మించి పనిచేస్తున్న జిల్లా ఎస్పీలు, కమిషనర్లను మార్చే అవకాశం ఉంది.

పది జిల్లాల ఎస్పీలకు బదిలీలు!

మొత్తంమీద రాష్ట్రంలో పది జిల్లాల ఎస్పీలు, ముగ్గురు కమిషనర్లకు స్థానచలనం ఉంటుందని భావిస్తున్నారు. సీఐడీలో ఒక ఐజీ, ఒక డీఐజీ పదవీ విరమణ చేశారు. హైదరాబాద్ రేంజి ఐజీ స్టీఫెన్ రవీంద్ర ఆంధ్రప్రదేశ్‌కు డిప్యుటేషన్‌పై వెళ్లారు. వరంగల్ రేంజి ఐజీ నాగిరెడ్డి, రాచకొండ, కరీంనగర్ కమిషనర్లు బదిలీల జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. జైళ్లశాఖ డీజీ వి.కె.సింగ్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి రాజీవ్ త్రివేది అయిదేళ్లుగా అదేస్థానంలో కొనసాగుతున్నారు. వారిని కూడా బదిలీ చేయవచ్చని భావిస్తున్నారు.

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో...

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో అనేక మంది అధికారులు బదిలీ అయ్యే అవకాశం ఉంది. డీఐజీలుగా పదోన్నతులు పొందిన తూర్పు, మధ్య, పశ్చిమ మండల డీసీపీలను మార్చాల్సి ఉంది. కేంద్రంలో డిప్యుటేషన్ పూర్తి చేసి వచ్చిన వారికి పోకల్ పోస్టింగులు ఇవ్వడం ఆనవాయితీ. హైదరాబాద్ అదనపు కమిషనర్లయిన అనిల్‌కుమార్(ట్రాఫిక్), డీఎస్‌చౌహాన్ (సమన్వయం)లకు మంచి పోస్టింగులు దక్కవచ్చని భావిస్తున్నారు. అలానే అదనపు డీజీగా పదోన్నతి పొంది ప్రస్తుతం అదనపు కమిషనర్‌గా ఉన్న షికాగోయల్‌ను కూడా అక్కడ నుంచి మార్చాల్సి ఉంది. దాంతో హైదరాబాద్ కమిషనరేట్‌లో ఒకేసారి అనేక మంది అధికారులు బదిలీ కావచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఐపీఎస్‌ల బదిలీలకు అధికారులు ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టినట్లు, ముఖ్యమంత్రితో చర్చించిన తర్వాత తుది జాబితా ఖరారు కానున్నట్లు తెలుస్తోంది.

BAYER

ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్‌మెంట్ వ్యవసాయంలో ఆరు నెలల ఉచిత శిక్షణకోర్సు

- ఆధునిక వ్యవసాయ విధానాల్లో ముమ్మర శిక్షణకు గాను వ్యవసాయంలో ఆరునెలల ఉచిత శిక్షణకోర్సుకు ఆసక్తి గలఅభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానించడమైంది. వయస్సు అభ్యర్థులు 16-20 ఏళ్ల లోపు వారై ఉండాలి. • విద్యార్హత: పదో తరగతి లేదా తత్సమాన ఉత్తీర్ణత కలిగి ఉండాలి. • కుటుంబ ఆదాయం: అభ్యర్థి కుటుంబ మొత్తం ఆదాయం సంవత్సరానికి రూ.60,000గా ఉండాలి. • గ్రామీణ వ్యవసాయ నేపథ్యం లేదా వ్యవసాయంలో పని చేసిన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం. • కోర్సు చేసేందుకు ఎలాంటి రుసుము లేదు. క్యాంపస్ లోనే ఉచిత వసతి. • రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులఎంపిక ఉంటుంది.

కోర్సు July 2019 నుంచి ఆరంభమవుతుంది. ఆసక్తి గలఅభ్యర్థులు (1) తాజా బయోడేటా (2) పదో తరగతి మార్కులజాబితా జిరాక్స్ ప్రతి (3) తాజా ఆదాయ ధ్రువపత్రం జతపరుస్తూ తమ అభ్యర్థనలను బిగువ చిరునామాకు పంపించాలి.

డైరెక్టర్
బేయర్ - రామానాయుడు విజ్ఞాన జ్యోతి స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్
తునికి గ్రామం, కొడిపల్లి మండలం, మెదక్ జిల్లా - 502316, తెలంగాణ
ఫోన్: 81850 60769, 8919492493

అభ్యర్థులు తమ బయోడేటాను, స్కాన్ చేసిన పత్రాలను drnvjird@gmail.com కు మెయిల్ చేయవచ్చు. ఇనిస్టిట్యూట్ వద్ద దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 25 June 2019 ఆ తేదీ తరువాత అందిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవు.

10-06-2019
డైరెక్టర్

త్వరలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- రెండు జిల్లాల కలెక్టర్లకు స్థానచలనం
- మరికొందరి మార్పుపై కసరత్తు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో భారీఎత్తున ఐపీఎస్‌ల బదిలీలు జరగబోతున్నాయి. ఆదివారం ఇద్దరు కలెక్టర్లకు స్థానచలనం కలిగింది. మరికొందరు సీనియర్ ఐపీఎస్‌లు, కలెక్టర్ల మార్పిడికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం కసరత్తు చేసినట్లు తెలిసింది. రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా ఎన్నికల నియమావళి ఉండడం వల్ల ఐపీఎస్, ఐఏఎస్‌ల బదిలీలు నిలిచిపోయాయి. శనివారంతో ఎన్నికల కోడ్ ముగిసింది. దీంతో బదిలీలపై సీఎం దృష్టి సారించారు. ఆయన ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్‌ను రాజన్న సిరిసిల్లకు, అక్కడ ఉన్న వెంకట్రామిరెడ్డిని సిద్దిపేటకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. శాసనసభ ఎన్నికలకు ముందు సిరిసిల్ల కలెక్టర్‌గా కృష్ణభాస్కర్, సిద్దిపేట కలెక్టర్‌గా వెంకట్రామిరెడ్డి ఉండేవారు. ఎన్నికల నిబంధనల మేరకు అప్పట్లో వారిని బదిలీ చేసింది. తాజాగా వారికి పూర్వస్థానంలోనే బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. మరో ఆరు నుంచి ఎనిమిది జిల్లాల కలెక్టర్లతో పాటు 20 మందికి పైగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, కమిషనర్లు బదిలీ కానున్నట్లు తెలిసింది.

కేటీఆర్‌కు తెలంగాణ ఎమ్మార్పీఎస్ వినతి పత్రం

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలోని మాదిగల డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను కోరింది. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కేటీఆర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది.

*CT100 KS అలాయ్ CBS కోసం ఎక్స్-షోరూమ్ తెలంగాణ ధర. నియమ నిబంధనలు వర్తిస్తాయి. ఇవిలా 5 ఏళ్ల ఓన్ డ్యామేజ్ ఇన్సూరెన్స్ CT100 ES, CT100KS అలాయ్, CBS మరియు non-CBS మోడల్స్ తండిలో ప్లస్ ఎంపిక రేయిబడిన రాష్ట్రములో మాత్రమే లభిస్తుంది. బజాజ్ వారువు అథ్రిలో ప్లస్ ఇవిలా 5 ఏళ్ల వారంటీ అన్న రాష్ట్రములలో లభిస్తుంది. వివరాల కోసం దయచేసి సందర్శించండి www.bajajauto.com/doublebuchat. ఎలువలలో మూడ్సు సమాచారం లేకుండా అన్ని ఆధరులలోనూ మార్పులూ చేర్పులూ చేయుటకూగా లేదా పైదైనా ఆధరుసు లేదా అన్ని ఆధరులను వివిమించుకోవుటకూగా బజాజ్ ఆటోకు పర్ వాన్సుబ గలదు. ఉచిత ఇన్సూరెన్స్ ఆధరులో థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ మరియు కంపల్సరీ పర్సనల్ యాక్సిడెంటల్ కవర్ భాగం కాదు. మారిందుబడిన ఇన్సూరెన్స్ పీరియడ్స్ మొత్తం ఆయా సేల్స్ డీలర్లను బట్టి విభిన్నంగా ఉండవచ్చును. **బజాజ్ ఆటోకు, ఇన్సూరెన్స్ పాలసీల విభ్రమం విషయంలో ప్రత్యక్షంగానూ లేదా పరోక్షంగానూ ప్రమేయం లేదు.** పేటెమ్ మరియు ఆయా డీలర్ల నియమ నిబంధనలను బట్టి పేటెమ్ ఆఫర్ ఉంటుంది. ఎంపిక చేసిన ప్రదేశాలలు మరియు ఎంపిక చేసిన డీలర్లకు మాత్రమే పేటెమ్ ఆఫర్ వర్తిస్తుంది. పేటెమ్ ఆఫర్ విషయంలో నిర్ణయాధికారాలు పూర్తగా డీలర్లే చేతి ఉంటాయి. **హైబ్రిడ్ యొక్క రంగు నిర్ధారణం ప్లస్ హైబ్రిడ్ ఆధారపడే ఉంటుంది. ప్రకటనింగ్ ఫీజు అదనం.

Authorised Dealers For Bajaj Auto Ltd.: Karimnagar STANDARD BAJAJ 08782-276545, 9848576545 • Nizamabad BIJAY BAJAJ 08462-234013, 234014, 8885671855, VIJAYA GANAPATHI AUTOMOTIVES 08462-238239, 9849590160 • Mancherial MAHI BAJAJ 08736-259088 9912278641 • Adilabad SRR MOTORS 9491249451, 9491159452, 2221966 • Warangal ANIKA BAJAJ 0870-2422299, 9885953888 • Hanamkonda SELECT BAJAJ 7702611220, 0870-6565205 • Nalgonda SANSAI BAJAJ 9160789555, 9160888876 • Miryalaguda SANSAI BAJAJ 9247020304, 9160059997 • Khammam VENKATRAMANA BAJAJ 9100266191, 9618378135 • Kothagudem SAI ANJANA BAJAJ 7799444544, 9912162299 • Mahboobnagar HAROON BAJAJ 08542-220060, 220070, 9010844457 • Gadwal SRI SAI BAJAJ 8886667721 • Siddipet TALWAR BAJAJ 7702015577. **Authorised Service Centre:** JAGITIAL 8522038460, 9949565692 SIRICILLA 8309314141, METPALLY 9866766607, KORUTLA 9440653412, HUZURABAD 9440682444, VEMULAWADA 9866838847, PEDDAPALLY 9849184700, 9849362096, MORTHAD 9959279313, ARMOOR 9959908353, BODHAN 9440414119, KAMAREDDY 9849852992, BHEEMGAL 9030960100, ARMOOR 9848163064, JANNARAM 9440004495, KAGAZNAGAR 9491344501, ASIFABAD 9440838208 CHENNUR 9949993645, NIRMAL 9912663515, BHAINSA 8341437171, KHANAPUR 9440229720, KADEM 9440586978, NIRMAL 9010792792, THORRUR 9440874469, MAHABUBABAD 9949518874, 9063932333 MARRIPEDA 9908243623, KESAMUDRAM 9705580303, NARSAMPET 9346070143, MULUGU 7396336262, JANGAON 7702711220, STN GHANPUR 7702322110, PARKAL 7702922110, BHUPAL PALLY 8341027588, CHOUTUPAL 9290121333, BHONGIR 9247023637, MUNUGODE 9912996208, SURYAPET 8886936767, KODAD 9542488888 9848644441, THALLADA 9701802572, YELLANDU 9849869835, SATHUPALLI 9491924400, MADHIRA 8886888789, ENKURU 7732020146, ASWARAOPET 8367219219, WYRA 9052528181, NELAKONDAPALLI 9959691501, BHADRACHALAM 7799555355, PALAVANCHA 9848382500, MANUGURU 9440509779, WANAPARTHY 9010878618, KODANGAL 9010844470, KOTHAKOTA 9666211068, KALWAKURTHY 9010878619, SHADNAGAR 9010844462, NAGARKURNOOL 966610050, Maktha 9640783999, PEBBAIR 9603926999, KALLURU 9000380161, AMANGAL 8978934455, IEEJA 9989922894, SHANTINAGAR 9494767233, YERRAVALLI 9948276249, ALAMPUR 9849304403.

అబ్బాయిల దూకుడు

ఈనాడు - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ అనుబంధ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశపరీక్ష ఎంసెట్-2019 ఫలితాల్లో ఇంజినీరింగ్ విభాగంలో బాలురు సత్తా చాటారు. తొలి పది ర్యాంకుల్లో 9 మంది బాలురే కావడం విశేషం. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విభాగాల్లో తొలి మూడు ర్యాంకులూ వీరికే లభించాయి. ఇంజినీరింగ్ తొలిర్యాంకు ఏపీలోని తాడేపల్లి గూడేనికి చెందిన కురిశేటి రవిశ్రీతేజకు, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో తొలిర్యాంకు తెలంగాణ భూపాలపల్లికి చెందిన ఎంపటి కుశ్వంత్‌కు వచ్చింది. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదేసి చొప్పున ర్యాంకులు బాలబాలికలకు లభించాయి. రాష్ట్రస్థాయి ఆరోర్యాంకును తమిళనాడు మదురైకి చెందిన మోనీషా ప్రియ జె పొందారు. రాష్ట్రంలో ఎంసెట్‌కు 2,17,199 మంది దరఖాస్తు చేయగా, 1,99,759 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో ఇంజినీరింగ్‌లో 1,08,213 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ అనుబంధ రంగాల కోర్సులకు 63,758 మంది అర్హత సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో 82.47%, అగ్రికల్చర్ విభాగంలో 93.01% ఉన్నారు. ఎంసెట్-2019 ఫలితాలను ఆదివారం హైదరాబాద్‌లో జేఎన్‌టీయూ ఆవరణలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి, జేఎన్‌టీయూ హైదరాబాద్ వీసీ వేణుగోపాల్‌రెడ్డి, ఎంసెట్ కన్వీనర్ యాదయ్య విడుదల చేశారు.

తెలంగాణ ఎంసెట్ ఫలితాలను విడుదల చేస్తున్న ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పాపిరెడ్డి, ఎంసెట్ కన్వీనర్ యాదయ్య, జేఎన్‌టీయూహెచ్ వీసీ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

ఈ నెల 20 తరువాత కౌన్సెలింగ్ ప్రక్రియ

రాష్ట్రంలో ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశాలను షెడ్యూలు ప్రకారమే నిర్వహిస్తామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి వెల్లడించారు. ప్రవేశాలకు సంబంధించి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని చెప్పారు. ఇంటర్ ఫలితాల్లో కొన్ని సమస్యలు ఎదురైనా, సకాలంలో ప్రవేశాలు పూర్తిచేస్తామని ప్రకటించారు. షెడ్యూలు ప్రకారం తరగతులు నిర్వహించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. కళాశాలలకు సంబంధించిన గుర్తింపు ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని వెల్లడించారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశాల ప్రక్రియను ఈ నెల 20 తరువాత ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల అనుమతి ప్రక్రియ పూర్తయిందన్నారు. ఎంసెట్ ఫలితాలను ముందుగానే వెలువరించాలని భావించినా, ఇంటర్ ఫలితాల్లో జాప్యం కారణంగా ఆలస్యమైందని పేర్కొన్నారు.

6 వేల సీట్లు తగ్గే అవకాశం

ఏఐసీటీఈ 200 కళాశాలకు అనుమతి ఇవ్వడంపై విలేకరులు జేఎన్‌టీయూ వీసీని వివరణ కోరగా, ఇప్పటి వరకు 156 కళాశాలకు సంబంధించి జేఎన్‌టీయూ అనుమతులు పూర్తయ్యాయని వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. గత ఏడాది 174 కళాశాలకు జేఎన్‌టీయూ అనుమతులు ఇచ్చిందన్నారు. కళాశాలల జాబితా, అందుబాటులోని వివరాలు కౌన్సెలింగ్ సమయంలో వెల్లడిస్తామన్నారు. గత ఏడాదితో పోల్చితే ఇంజినీరింగ్ సీట్లు దాదాపు 6 వేల వరకు సీట్లు తగ్గే అవకాశాలున్నాయని వివరించారు. జేఎన్‌టీయూ పరిధిలో 77,500 సీట్లు ఉండే అవకాశాలున్నాయని చెప్పారు. జేఎన్‌టీయూ పరిధిలో 86 వేల వరకు సీట్లు వచ్చే అవకాశముందన్నారు. కొన్ని కళాశాలలు మూతపడ్డాయని, నూతనకోర్సుల అనుమతికి కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

ఇంజినీరింగ్ విభాగం..

ఇంజినీరింగ్ విభాగంలో నిర్వహించిన ప్రవేశపరీక్షలో 121 ఆపైన మార్కులు పొందిన అభ్యర్థులు చాలా స్వల్పంగా ఉన్నారు. మొత్తం అభ్యర్థుల్లో 0.13 శాతం కింద 145 మందికి మాత్రమే ఆ పరిధిలో మార్కులు వచ్చాయి. ఇక 81 నుంచి 120 లోపు మార్కులు వచ్చిన అభ్యర్థుల సంఖ్య ఐదు శాతం లోపు ఉంది. సీబీఎస్‌ఈ, ఐఎస్‌సీ పరీక్షలతో ఎంసెట్ రాసిన విద్యార్థుల్లో అత్యధిక మంది అర్హత సాధించారు. ఐటర్మీడియట్‌తో ఎంసెట్‌కు హాజరైన వారిలో 21.95 శాతం మంది అర్హత సాధించలేదు.

అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల్లో...

ఇంజినీరింగ్‌తో పోల్చితే అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశపరీక్షలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు. 121-160 మార్కులు పొందిన అభ్యర్థులు 544 మంది, 81-120 మార్కులు పొందిన వారు 10,544 మంది ఉన్నారు. ఇంజినీరింగ్‌లో ఈ మార్కులు పొందిన అభ్యర్థులతో పోల్చితే దాదాపు రెండింతలకు పైగా ఉన్నారు. ఈ విభాగంలోనూ సీబీఎస్‌ఈ, ఐఎస్‌ఈ విభాగాలతో ఎంసెట్‌కు హాజరైనవారిలో ఎక్కువ మంది అర్హత సాధించారు.

ఎంసెట్ దరఖాస్తులు 2,17,199

ఇంజినీరింగ్	1,42,210
పరీక్షకు హాజరు	1,31,209 మంది
అర్హత పొందినవారు	1,08,213 మంది
121-160 మార్కులు	145 మంది
81-120 మార్కులు	4,198 మంది
40-80 మార్కులు	98,203 మంది
అర్హత శాతం	82.47

అగ్రికల్చర్, ఫార్మసీ దరఖాస్తులు 74,989

పరీక్షకు హాజరు	68,550 మంది
అర్హత పొందినవారు	63,758 మంది
121-160 మార్కులు	544 మంది
81-120 మార్కులు	10,544 మంది
40-80 మార్కులు	48,973 మంది
అర్హత శాతం	93.01

ఇంజినీరింగ్ ఎంసెట్ టాప్-10 ర్యాంకర్లు..

విద్యార్థి పేరు	ర్యాంకు	ప్రాంతం
కురిశేటి రవిశ్రీతేజ	1	తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్
డి.చంద్రశేఖర ఎస్ఎస్ హేతహవ్య	2	కాప్రూరి హిల్స్, మాదాపూర్, రంగారెడ్డి
గిల్లేల ఆకాశ్‌రెడ్డి	3	కాప్రూరి హిల్స్, మాదాపూర్, రంగారెడ్డి
బట్టిపాటి కార్తికేయ	4	కాప్రూరి హిల్స్, మాదాపూర్, రంగారెడ్డి
జి.భానుదత్తా	5	భీమవరం, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్
బి.సాయి వంశీ	6	కాప్రూరి హిల్స్, మాదాపూర్, రంగారెడ్డి
సూరపనేని సాయి విజ్ఞ	7	కాప్రూరి హిల్స్, మాదాపూర్, రంగారెడ్డి
గొరిపెడ్డి హితేంద్ర కశ్యప్	8	గిద్దలూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్
పి.వేద ప్రణయ	9	కాప్రూరి హిల్స్, మాదాపూర్, రంగారెడ్డి
అప్పకొండ అభిజిత్‌రెడ్డి	10	కాప్రూరి హిల్స్, మాదాపూర్, రంగారెడ్డి

అగ్రికల్చర్-ఫార్మసీ తదితర కోర్సుల టాప్-10 ర్యాంకర్లు

ఎంపటి కుశ్వంత్	1	భూపాలపల్లి, తెలంగాణ
దాసరి కిరణ్‌కుమార్‌రెడ్డి	2	రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్
మరకని వెంకటసాయి అరుణ్‌తేజ	3	కాకినాడ, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్
సుంకర సాయిస్వాతి	4	తిరుపతి, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్
ఆరే అక్షయ్	5	బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ
మోనీషా ప్రియ జె	6	మదురై, తమిళనాడు
బుర్ర శివానీ శ్రీవాత్సవ	7	నిజామాబాద్, తెలంగాణ
సిద్ధార్థ్ భరద్వాజ్ బృందావనం	8	గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
వి.పూజ	9	తిరుపతి, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్
తిప్పరాజు హసిత	10	గంగమహల్, హైదరాబాద్

అర్హత సాధించినా మెప్పించని ప్రభుత్వ విద్యాసంస్థలు

ఎంసెట్ ఇంజినీరింగ్‌లో కనీస అర్హత మార్కులు పొందడంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ముందున్నాయి. అయితే ఎంసెట్‌లో మెప్పించే స్కోరు సాధించలేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుని ఎంసెట్‌కు హాజరైన వారిలో 84.63 శాతం మంది అర్హత సాధించారు. నవోదయ, కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులు భారీగానే అర్హత పొందారు. ప్రైవేటు కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో అర్హత 82.27 శాతం ఉన్నప్పటికీ మెరుగైన మార్కులు పొందిన విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యార్థుల అర్హత శాతం 93.21గా ఉంటే, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే వారి శాతం 91.59గా ఉంది. మార్కుల్లోనూ ప్రైవేటు విద్యాసంస్థల హవా కొనసాగింది.

ఇంజినీరింగ్ విభాగం...

కేటగిరీ	హాజరు	అర్హత
ప్రభుత్వ జూనియర్ కళాశాలలు	7,960	6,737
కేంద్రీయ విద్యాలయాలు	463	401
జవహర్ నవోదయ	263	237
డీఆర్‌డీఏ సహాయ పథకం	482	424
ప్రైవేటు, కార్పొరేటు కళాశాలలు	1,22,041	1,00,414

అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం...

కేటగిరీ	హాజరు	అర్హత
ప్రభుత్వ జూనియర్ కళాశాలలు	9,886	9,055
కేంద్రీయ విద్యాలయాలు	212	203
జవహర్ నవోదయ	182	180
డీఆర్‌డీఏ సహాయ పథకం	468	442
ప్రైవేటు, కార్పొరేటు కళాశాలలు	68,550	63,758

తెలంగాణ, ఏపీ ఎంసెట్ రెండింటిలో పలువురి ప్రతిభ

ఈనాడు, హైదరాబాద్: ఏ ప్రవేశ పరీక్ష అయినా ర్యాంకు సాధించడమే వారి లక్ష్యం. పలువురు విద్యార్థులు తెలంగాణ, ఏపీ ఎంసెట్‌లలో మొదటి పది ర్యాంకుల్లో వారి స్థానాలను పదిలం చేసుకున్నారు. తెలంగాణ ఎంసెట్ పరీక్షల్లో రాణించిన కొందరు విద్యార్థులు.. ఏపీ ఎంసెట్‌లోనూ ప్రతిభ కనబరిచారు. తెలంగాణ ఎంసెట్ ఇంజినీరింగ్ విభాగంలో టాప్-10లో స్థానం పొందిన ఆరుగురు అభ్యర్థులు ఏపీ ఎంసెట్‌లోనూ మొదటి పది స్థానాల్లో ఉండటం విశేషం. తెలంగాణ ఎంసెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాప్-10లో స్థానాలు దక్కించుకున్న వారు ఏపీ ఎంసెట్ టాప్-10లో ముగ్గురు ఉండటం గమనార్హం. తెలంగాణ ఎంసెట్‌లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాప్-10లో నిలిచిన చాలామంది సీట్లలో మంచి ర్యాంకులు దక్కించుకున్నారు.

విద్యార్థి	తెలంగాణ ర్యాంకు	ఏపీ ర్యాంకు
కె.రవిశ్రీతేజ	1	1
డి.చంద్రశేఖర	2	4
బి.కార్తికేయ	4	5
జి.భాను దత్త	5	3
పి.వేద ప్రణవ్	9	2
ఎ.అభిజిత్‌రెడ్డి	10	8

ఎంసెట్‌లో ఏపీ విద్యార్థికి మొదటి ర్యాంకు

తాడేపల్లిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: తెలంగాణ ఎంసెట్-2019 ఫలితాల్లో ఇంజినీరింగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన కురిశేటి రవిశ్రీతేజ 150.80911 మార్కులతో తెలంగాణ మొదటి ర్యాంకు సాధించాడు. పదో తరగతిలో 9.8 జీపీఏ, ఇంటర్‌లో 10 జీపీఏ, జేఈఈ మెయిన్స్‌లో 360 మార్కులకు 337 మార్కులతో 136 ర్యాంకు, బిట్‌శాట్‌లో 450 మార్కులకు 450 మార్కులు కైవసం చేసుకున్నాడు. ఏపీ ఎంసెట్‌లో కూడా 155 మార్కులతో రాష్ట్ర మొదటి ర్యాంకు పొందాడు. ఇతని తండ్రి నాగవెంకట ఉమామహేశ్వర గుప్త వ్యాపారి. తల్లి గీతాకుమారి గృహిణి.

ఐఏఎస్ అవుతా: రవిశ్రీతేజ

లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికనుగుణంగా ప్రణాళికతో ముందుకెళితే ఏదైనా సాధ్యమే. పాఠ్యాంశాలతో పాటు అధ్యాపకులు చెప్పిన ముఖ్యమైన అంశాలను రాసుకుని వాటిని అర్థం చేసుకుంటూ చదువుకునేవాడిని. ఒత్తిడిని అధిగమించేందుకు క్యారమ్స్, చదరంగం ఆడేవాడిని. దీనివల్ల మనసుకు ప్రశాంతత చేకూరడంతో పాటు చదువుపై ఎక్కువ ఏకాగ్రత, శ్రద్ధ పెట్టేందుకు వీలుకలిగేది. ఈ సూత్రాన్ని మొదటి నుంచి పాటించేవాడిని. దీంతో నా గురి ఎప్పుడూ లక్ష్యసాధనపైనే ఉండేది. నా తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ర్యాంకులు సాధిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఐఏఎస్‌గా స్థిరపడి పేదలకు సేవ చేయాలన్నదే జీవితాశయం.

పేదింటి చిన్నోడి సత్తా

- స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన భూపాలపల్లి విద్యార్థి కుశ్వంత్
- వరుసగా ఏపీ ఎంసెట్, నీట్, తెలంగాణ ఎంసెట్‌లో మెరిసిన విద్యార్థి

ఈనాడు డిజిటల్, జయశంకర్ భూపాలపల్లి, (భూపాలపల్లి, న్యూస్‌టుడే): ఎంసెట్, నీట్‌లో ర్యాంకు సాధించడమంటే ఆషామాషీ విషయం కాదు. కానీ ఓ పేదింటి చిన్నోడికి ర్యాంకులు సాధించడం సునాయాసంగా మారింది. ఇటీవల విడుదలైన ఏపీ ఎంసెట్‌లో 10వ ర్యాంకు, నీట్‌లో 55వ ర్యాంకు సాధించాడు. ఆదివారం విడుదలైన తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో అగ్రికల్చర్, ఫార్మసీల్లో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించాడు. వరుస ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటుతూ అందరివేత శభాష్ అని పించుకుంటున్నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ఎంపటి కుశ్వంత్. పేదింటిలో జన్మించిన ఆ విద్యా కుసుమానికి సరస్వతీ కటాక్షం లభించింది. తండ్రి ఆకాల మరణంతో తల్లి అనిత దర్జీ పనిచేస్తూ ఆతణ్ని చదివించారు. కుశ్వంత్ కష్టపడి చదివి తల్లి కలను సాకారం చేశాడు. ఎంసెట్‌లో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అతని తల్లి అనిత తెలిపారు.

పేదలకు ఉచిత వైద్యం అందిస్తా: కుశ్వంత్

అమ్మ ప్రోత్సాహంతో పాటు కళాశాల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపించటం వల్లే మొదటి ర్యాంకు సాధించాను. ప్రతిరోజూ కనీసం 10 గంటల పాటు చదివాను. న్యూరోసర్జరీ చదివి పేదలకు ఉచిత వైద్యం అందిస్తాను.

ఎంసెట్‌లో అర్హులైనా ర్యాంకులేవీ..?

- 5,281 మంది విద్యార్థుల పరిస్థితి ఇదే..
- అభ్యర్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్మీడియట్‌లో రెండోసంవత్సరం హాల్‌టికెట్ నంబరు ఇవ్వని వారికి, సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి మార్కులు సేకరించకుండానే జేఎన్‌టీయూ ఎంసెట్ ఫలితాలను ప్రకటించింది. దీంతో ఆయా అభ్యర్థులు ఎంసెట్‌లో అర్హత సాధించినప్పటికీ ర్యాంకులు వెల్లడించలేదు. ఈ తరహాలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల్లో దాదాపు 5,281 మంది ర్యాంకులు వెల్లడించలేదు. సీబీఎస్‌ఈ చెన్నై ప్రాంతీయ కార్యాలయ అధికారులు మార్కులు ఇచ్చేందుకు నిరాకరించినపుడు సాధారణ ర్యాంకుల వెల్లడికి ముందుగానే సరైన వివరాలు తీసుకునే ప్రయత్నం చేయకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంసెట్ దరఖాస్తులో కనీస అర్హత పరీక్షలైన ఇంటర్మీడియట్, సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ ఒకేషనల్ తదితర కోర్సుల హాల్‌టికెట్ నంబరు నమోదు చేయాలి. దాదాపు 2 వేలకు పైగా విద్యార్థులు ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం హాల్‌టికెట్ నంబరుకు బదులుగా మొదటిసంవత్సరం నంబరును నమోదు చేశారు. ఇంటర్మీడియట్ ఫలితాల సమాచారాన్ని తీసుకున్నప్పుడు మార్కులు వెల్లడి కాలేదు. మరోవైపు సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ పరీక్షలు రాసి ఎంసెట్ రెండు విభాగాలకు కలిపి దరఖాస్తు చేసిన 2,623 మంది విద్యార్థులు ఫ్లస్‌టూ హాల్‌టికెట్ నంబరు నమోదు చేశారు. అభ్యర్థుల వివరాల్తో ఇవ్వాలని జేఎన్‌టీయూ హైదరాబాద్ అధికారులు పలుమార్లు సీబీఎస్‌ఈ బోర్డుకు వెళ్లినా అక్కడి అధికారులు ఇచ్చేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో ర్యాంకుల ప్రకటనకు ముందుగానే సంబంధిత అభ్యర్థులకు వ్యక్తిగతంగా సమాచారం పంపించి, ఆ వివరాలు తీసుకునే ప్రయత్నం చేయలేదు. ఫలితాలను ప్రాసెస్ చేసే సమయంలో గుర్తించినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదు. దీంతో దాదాపు 5,281 మంది అభ్యర్థులు ఎంసెట్‌లో ఉత్తీర్ణులైనప్పటికీ తమకు ఏ ర్యాంకు వచ్చిందో తెలియని పరిస్థితి నెలకొంది. ఆదివారం ఫలితాలను వెబ్‌సైట్లో చూసిన అభ్యర్థుల ర్యాంకు స్థానంలో వివరాలేమీ లేకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. ఎంసెట్ హెల్ప్‌డెస్కును సంప్రదించేందుకు ప్రయత్నాలు చేశారు.

ఫలితాల్వాక వివరాల సేకరణ..: ఎంసెట్ ర్యాంకులు వెల్లడించిన తరువాత జేఎన్‌టీయూ ర్యాంకులు పొందని అభ్యర్థుల నుంచి వివరాలను సేకరిస్తోంది. అభ్యర్థుల మొబైల్ నంబర్లకు సమాచారాన్ని పంపించాలంటూ ప్రత్యేక లింకులు ఇస్తోంది. ఈ లింకు ద్వారా ఆ అభ్యర్థి తన ఇంటర్మీడియట్ సెకండియర్ హాల్‌టికెట్ నంబరు నమోదు చేయాలని సూచిస్తోంది. సీబీఎస్‌ఈ, ఐఎస్‌ఈ అభ్యర్థులు హాల్‌టికెట్, ఆ పరీక్షలో వచ్చిన మార్కులు, వాటికి అర్హాల్ని అప్‌లోడ్ చేయాలని చెబుతోంది. ఈ వ్యవహారంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు ఇంటర్మీడియట్ ఫలితాల గందరగోళం నేపథ్యంలో... పాసైనా ర్యాంకులు ప్రకటించకపోవడంపై విమర్శిస్తున్నారు. అయితే ఫలితాలకు ముందుగానే విద్యార్థుల నుంచి ఈ వివరాలు అడిగితే మరింత ఆందోళన వచ్చే అవకాశమున్న నేపథ్యంలో, ర్యాంకుల ప్రకటన తరువాత వారికి ర్యాంకులు ఇచ్చేందుకు ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు యూనివర్సిటీ వర్గాలు వెల్లడించాయి.

ఆ అభ్యర్థులకు ప్రత్యేకంగా ర్యాంకులు...: ఎంసెట్‌లో ఉత్తీర్ణులై ఇంటర్మీడియట్, సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ మార్కులు లేక ర్యాంకులు పొందని అభ్యర్థులకు త్వరలోనే ర్యాంకులు ప్రకటిస్తామని ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్.యాదయ్య తెలిపారు. అభ్యర్థులకు ఎస్ఎంఎస్‌లు పంపిస్తామని, ఆ వివరాలు అప్‌లోడ్ చేసిన తరువాత వాటిని తనిఖీ చేసి ర్యాంకులు ఇస్తామన్నారు. ఉదాహరణకు ఒక అభ్యర్థికి అప్పటికే 100ర్యాంకు పొందారనుకుందాం. తాజాగా మార్కుల వివరాలు తీసుకున్నవుడు ర్యాంకు పొందని అభ్యర్థికి ర్యాంకు 100 నుంచి 101 మధ్య వచ్చే అవకాశముంటే.. ఆ అభ్యర్థికి 100 నుంచి 101 మధ్యలో డెసిమల్స్ స్థాయిలో ర్యాంకులు ఇస్తారు. ఒకవేళ సమానమైన మార్కులు వచ్చినపుడు ఒకే ర్యాంకు ఇద్దరికీ వచ్చే అవకాశముంది.

ఎంసెట్‌లో గట్టెక్కినా.. ఇంటర్లో ఫెయిలయిన వారు 17,445 మంది: ఎంసెట్‌లో అర్హత సాధించినప్పటికీ ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణులు కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులకు ర్యాంకులు రాలేదు. ఇలాంటివారు ఇంజినీరింగ్ విభాగంలో 13,251 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల్లో 4,194 మంది (మొత్తం 17,445 మంది) ఉన్నారు. ఎంసెట్‌లో అర్హత వచ్చినా వీరి విషయంలో అది నిష్ప్రయోజనమే అయింది.

ఎంసెట్ ఫలితాల్లోనూ అవే తప్పులు...: ఇంటర్మీడియట్ పరీక్షల్లో తప్పుల మాదిరి ఎంసెట్‌లోనూ కొన్ని పొరపాట్లు చోటు చేసుకున్నాయి. సాంకేతికంగా వివరాలు నమోదు చేయడంలో దొర్లిన తప్పులతో కొందరి ఫలితాలు వెల్లడి కాలేదు. ఎంసెట్‌లో ర్యాంకు వచ్చిందా? అర్హత లభించిందా? వివరాలు తెలుసుకునే అవకాశాల్లేకుండా పోయాయి. ఇంజినీరింగ్ విభాగంలో ముగ్గురు అభ్యర్థులకు ర్యాంకుల స్థానంలో 'నల్' అని వచ్చింది. మరో నలుగురు అభ్యర్థులకు 'అదర్స్' అని ఉంది. వీరితో పాటు ఒక విద్యార్థి ఫలితాన్ని విత్‌హెల్డ్‌గా జేఎన్‌టీయూ పేర్కొంది. అగ్రికల్చర్, ఫార్మసీ కేటగిరీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఒక అభ్యర్థికి ర్యాంకు స్థానంలో 'నల్' అని, ఇద్దరికి 'అదర్స్' వచ్చింది.

ఎస్సీ, ఎస్టీలు అత్యధికం.....

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విభాగాల్లో ఎంసెట్‌తో పాటు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ర్యాంకులు పొందిన అభ్యర్థుల్లో ఈసారి అత్యధికంగా ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు. ఉన్నత విద్యారంగంలో ఎస్సీ, ఎస్టీ కేటగిరీ అభ్యర్థులు అత్యధిక అర్హత శాతం నమోదు చేయడం గమనార్హం. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో ర్యాంకులు పొందిన కేటగిరీలో ఎస్టీ కేటగిరీలో విద్యార్థుల శాతం అత్యధికంగా ఉంది. ఆ తరువాత ఎస్సీ, మైనార్టీ, బీసీ విద్యార్థులు నిలిచారు.

ఇంజినీరింగ్...

- ★ ఎంసెట్‌లో అర్హత పొందినవారు : 1,08,213 మంది
- ★ ఇంటర్మీడియట్‌తో ఉత్తీర్ణులై ర్యాంకులు పొందిన అభ్యర్థులు : 91,446 (69.69 శాతం)
- ★ ఇంటర్మీడియట్‌లో ఫెయిలైన విద్యార్థులు : 13,251
- ★ ఇంటర్మీడియట్ మార్కులు అందుబాటులో లేనివారు : 3,491

అగ్రికల్చర్, ఫార్మసీ...

- ★ ఎంసెట్‌లో అర్హత పొందినవారు : 63,758 మంది
- ★ ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణులై ర్యాంకులు పొందిన అభ్యర్థులు : 57,774 (84.28శాతం)
- ★ ఇంటర్మీడియట్‌లో ఫెయిలైన విద్యార్థులు : 4,194
- ★ ఇంటర్మీడియట్ మార్కులు అందుబాటులో లేనివారు : 1,790

తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల్లో తొలి 5 ర్యాంకర్ల అభిప్రాయాలు

ఐఐటీలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చేస్తా

కళాశాలలో రోజూ పది గంటలకు పైగా చదివాను. ప్రణాళికాబద్ధంగా చదవడం వల్లే ఈ ర్యాంకు సాధించాను. చదువులతో పాటు ఆటవిడుపు కోసం ఆటలు ఆడుతుంటాను. ఒలింపియాడ్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. జేఈఈ మెయిన్స్‌లో 33వ ర్యాంకు వచ్చింది. ఐఐటీలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చేయాలనేది నా లక్ష్యం. దిల్లీ, ముంబయి, చెన్నై.. మూడింటిలో ఎక్కడైనా చేరాలని ఉంది.

–డి.చంద్రశేఖర ఎస్ఎస్, 2వ ర్యాంకు

చదువంటే చిన్నప్పటి నుంచీ ఆసక్తి

బాల్యం నుంచి చదువంటే ఎంతో ఇష్టం. ముంబయి ఐఐటీలో బీటెక్ చేయాలనేది నా లక్ష్యం. ఆటలంటే ఇష్టమే. బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ ఆడతాను. జేఈఈ మెయిన్స్‌లో 117వ ర్యాంకు వచ్చింది. ఈ ర్యాంకు రావడం పట్ల ఆనందంగా ఉంది. నాన్న అశోక్‌రెడ్డి పంచాయత్‌రాజ్ శాఖలో డీఈగా పనిచేస్తుండగా అమ్మ డీఆర్‌డీఓలో సీనియర్ శాస్త్రవేత్త.

– జి. అశోక్‌రెడ్డి, 3వ ర్యాంకు

ఐఏఎస్ కావాలనేదే లక్ష్యం

మాది నెల్లూరు. మాదాపూర్‌లోని ఓ కళాశాలలో ఇంటర్ చదివాను. 4వ ర్యాంకు వస్తుందని ఊహించలేదు. ర్యాంకు రావడం ఆనందంగా ఉంది. ఐఐటీ లక్ష్యంగానే చదివాను. జేఈఈ మెయిన్స్‌లో జాతీయ స్థాయిలో 5వ ర్యాంకు సాధించాను. ముంబయి ఐఐటీలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ తీసుకుంటాను. ఐఏఎస్ అధికారిగా పేదలకు సేవలందించాలన్నది నా లక్ష్యం. నాన్న సురేష్‌నాయుడు అక్వా ఫార్మ్ నిర్వహిస్తారు. అమ్మ గృహిణి.

–బత్తిపాటి కార్తికేయ, 4వ ర్యాంకు

మంచి ర్యాంకు వస్తుందని ఊహించా

తెలంగాణ ఎంసెట్‌లో మంచి ర్యాంకు వస్తుందని ముందుగానే ఊహించాను. జేఈఈ మెయిన్స్‌లో 44వ ర్యాంకు సాధించాను. అడ్వాన్స్‌డ్‌లోనూ మంచి ర్యాంకు వస్తుందనే నమ్మకం ఉంది. ఇటీవల విడుదలైన ఏపీ ఎంసెట్ ఫలితాలో 2వ ర్యాంకు సాధించాను. అదే పట్టుదలతో చదివి తెలంగాణ ఎంసెట్‌లోనూ అయిదో ర్యాంకు సాధించాను. మాది పశ్చిమగోదావరి జిల్లా భీమవరం. మా నాన్న నాగవెంకట విశ్వనాథ్ మా అమ్మ సూర్య సుందరలక్ష్మి. ఇద్దరూ ఉపాధ్యాయులే.

–గొర్తి భానుదత్తా, 5వ ర్యాంకు

వారంలో ఒకరోజు ఉచితంగా వైద్యం చేస్తా

తెలుగు రాష్ట్రాల ఎంసెట్ అగ్రికల్చర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించడం గర్వంగా ఉంది. అయితే ఎయిమ్స్‌లో సీటు సాధించి కార్డియాలజీ చేయాలన్నదే నా లక్ష్యం. వారంలో ఒకరోజు ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలనుకుంటున్నా. వైద్యవిద్యలో కొత్త ఆవిష్కరణలు చేసి పేదలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనేది నా కల.

– దాసరి

ఘనమైన సైకిళ్లు!

పీక్కుబలం ఉన్నవాడే దూసుకుపోతాడు.. కండబలం ఉన్నవాడు చైన్‌లాగుతాడు.. సైకిల్‌తో మనకున్న అనుబంధం అలాంటిది! ఒకప్పుడు జీవితంలో భాగమైన సైకిల్.. ఇప్పుడు ఓ వ్యాయామ సాధనంగా మారిపోయింది. పిల్లల ఆటవస్తువైపోయింది. మన దగ్గర ఇలా ఉంటే.. మనాలో సైకిళ్లకు ఘనమైన దశ పట్టింది. ఇవి అల్లాటప్పావి కావు. కొత్తగా ఉన్నప్పుడు తొక్కేని.. ఆపై తుక్కు కింద అమ్మేసే బాపతూ కావు. ప్రకృతి నుంచి పుట్టుకొచ్చిన ద్విచక్రవాహనాలివి. మళ్లీ అదే ప్రకృతిలో కలిసిపోతాయి. వెదురుతో చేసిన సైకిళ్లు.. ఎదురు లేకుండా దూసుకెళ్తున్నాయి. మనాకు చెందిన బెర్నీస్ దపా అనే మహిళ పర్యావరణ పరిరక్షణ కోసం వినూత్న సైకిళ్ల తయారీకి శ్రీకారం చుట్టింది. ఇందులో టైర్లు, వైన్ మినహా మిగతా బాగాలన్నీ వెదురుతోనే రూపొందించారు. సైకిల్‌లో వాడిన వెదురు ఎక్కువ కాలం మన్నేందుకు రకరకాల ప్రక్రియలు చేపడతారు. కొత్త రకం సైకిళ్ల తయారీ కోసం 35 మందికి ప్రత్యేకంగా శిక్షణనిచ్చింది దపా. వీరిలో కొందరు దివ్యాంగులు కూడా ఉన్నారు. వినియోగదారుల కోరిక మేరకు కస్టమైజ్డ్ సైకిళ్లు కూడా తయారు చేస్తున్నారు వీళ్లు. సోషల్ మీడియా పుణ్యమా అని.. వెదురు సైకిళ్ల కథాకమామీషూ నెట్‌లో చెక్కర్లు కొడుతోంది. ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు బాన్‌కీమూన్ సైతం బాంబూ సైకిల్‌పై సవారీ చేయడం విశేషం.

వెదురును ఉపయోగిస్తూ.. పర్యావరణానికి హితం చేయడం ఏమిటనే కదా! సైకిళ్ల తయారీ కోసం ఒక్క వెదురు చెట్టును కొట్టివేస్తే.. అందుకు ప్రతిగా పది వెదురు మొక్కలు నాటుతూ పర్యావరణ సమతౌల్యతకు తమవంతు దోహదం చేస్తున్నారు దపా అండ్ కో.

గృహమే కదా స్వచ్ఛసీమ

వ్యర్థాలతో ఇల్లు కట్టి చూడు...

ఇల్లు కట్టి చూడు..
ముందంతా.. సిమెంట్ దుమ్ము
వెనకంతా.. ఇనుప చువ్వలు..
పక్కలన్నీ మార్బుల్ ముక్కలు, ప్లాస్టిక్ సంచులు..
కానీ, ఈయన ఇల్లు కడితే...
ఆ ఇంటి పరిసరాల్లోని చెత్తంతా మాయమైపోతుంది.

ఇంటి చుట్టూ ఐదు కిలోమీటర్ల దూరంలో ఎక్కడ కొబ్బరి చిప్పలున్నా.. విరిగిన ఇటుకలున్నా.. నరికిన చెట్లున్నా.. పగిలిన అద్దాలున్నా.. వదిలిన వ్యర్థాలున్నా.. అన్నీ ఇంటికి వచ్చేస్తాయి. గోడలుగా, పైకప్పుగా ప్రాణం పోసుకుంటాయి. ఇంటిని నిలబెడతాయి. బంకమట్టితో కలిసిపోయి.. పర్యావరణహితం కోరుతాయి. ఇలాంటి ఇళ్ల సృష్టికర్త విను డేనియల్. కేరళకు చెందిన యువ ఆర్కిటెక్ట్ గురించి ఇటీవలే కిరణ్ మజుందార్ షా ట్విటర్‌లో పేర్కొనడంతో ఒక్కసారిగా అతడు వెలుగులోకి వచ్చాడు. ఆ కథేంటో చదివేయండి..



సూర్య కిరణాలు నా ఇంట్లోకి రావాలి. కానీ వేడి ఉండకూడదు
ఇంట్లో వాన కురవాలి. కానీ, నీటి చెమ్మ తెతికిన కనిపించొద్దు
అన్నిరకాల వసతులూ ఉండాలి. నిర్వహణ ఖర్చు ఉండొద్దు..
కొత్త ఇల్లు కట్టుకోవాలనుకున్న ఓ క్లయింట్ (రామానుజన్) పెట్టిన షరతులు..

ఇంటి పైభాగాన్ని విడదీసి.. సరికొత్త నమూనాతో వెలుతురు అంతటా ప్రసరించేలా చేశాడు విను డేనియల్. వాన కురిసినా.. చెమ్మ లేకుండా నిర్మించాడు. అలాగని అంగుళాల మందంతో కాంక్రీట్ వేయలేదు.. పర్యావరణహితమైన బంకమట్టితో ఓ అద్భుతాన్ని ఆవిష్కరించాడు. పనికిరాని వస్తువులతో రామానుజన్ కలల సౌధాన్ని.. కళాత్మకం చేశాడు. ఇల్లు చూశాక యజమాని ముఖంపై చిరునవ్వు. అందులో వెలకట్టలేని సంతృప్తి.

బ్లూప్రింట్లు, కాంక్రీటు, ఇనుప చువ్వలు.. ఇల్లంటే మరెన్నో ఉండాలి. డేనియల్ నిర్మించే ఇళ్లకు కొబ్బరి చిప్పలు, పనికిరాని కర్రలు, విరిగిపోయిన వస్తువులు ఉంటే చాలు. చకచకా గోడలు లేస్తాయి. టకటకా పైకప్పు పడుతుంది. బంకమట్టితో నిర్మించే ఈ నెలవుల్లో వేసవిలో చల్లగా, చలిలో వెచ్చగా.. ఉంటుంది. ఇలాంటి ఇళ్లు నిర్మిస్తానని, పర్యావరణానికి తనవంతుగా ఏదో చేస్తానని.. డేనియల్ కలగన్నది కూడా లేదు. అమ్మనాన్నల దగ్గర అబుదాబిలో పెరిగాడు. బిడ్డను డాక్టర్ చేయాలని వాళ్లనుకున్నారు. మంచి సంగీత కళాకారుడు కావాలని ఇతగాడు కోరుకున్నాడు. ఇప్పుడు కళాత్మకమైన రీతిలో ఇళ్లు కడుతూ.. రోజురోజుకూ కలుషితమైపోతున్న పర్యావరణానికి చికిత్స చేస్తూ.. గొప్ప ఇంజినీర్‌గా కీర్తి సంపాదించాడు.

ఆయన స్ఫూర్తితో..

ఇంజినీరింగ్, డిగ్రీ ఎంట్రెన్స్ కోసం కేరళ రాజధాని తిరువనంతపురం వచ్చిన డేనియల్.. పరీక్షలైతే రాశాడు గానీ, మనసంతా సంగీతంపైనే! ఆ పలితాలు విడుదల కాకముందే.. ఓమనకుట్టి దగ్గర సంగీత విద్యార్థిగా చేరాడు. ఇంతలో సీఈటీలో ఆర్కిటెక్చర్ కోర్సులో అడ్మిషన్ వచ్చింది. సంగీత సాధనలో కాలక్షేపంగా ఉంటుంది కదా అని.. అందులో చేరాడు. కచేరీలు, ఉత్సవాల్లో గళం వినిపించడమే పనిగా పెట్టుకున్నాడు. ఈ ప్రయాణంలో ఓ వ్యక్తి పరిచయం డేనియల్ జీవితాన్ని మార్చింది. ఆయనే లారీ బేకర్. 'పర్యావరణహిత, చౌక, దీర్ఘకాలం మన్నే ఆర్కిటెక్చర్‌కు భారతపిత లాంటివారు ఆయన. పర్యావరణంపై ఆయనకున్న ప్రేమ నాలో మార్పు తీసుకొచ్చిందంటాడు డేనియల్. భూమిని కాపాడుకోవాలని తరచూ ఆయన చెప్పే మాటలు డేనియల్‌పై మంత్రంలా పనిచేశాయి. వ్యర్థాన్ని వదిలేయకుండా దానితో అద్భుతాలు చేయవచ్చని బోధించేవారు. చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలోని దొరికే వ్యర్థాలు, పనికిరాని వస్తువులతోనే ఇళ్లు నిర్మించాలని చెబుతూ ఉండేవారు. ఆయన స్ఫూర్తితో మట్టి ఇటుకలు, రీసైకిల్ చేసిన వస్తువులను కలగలిపి పర్యావరణహిత నిర్మాణ పద్ధతుల్లో గృహ నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు.

గోడల నుంచి భవనాల దాకా..

వ్యర్థాలను సమర్థంగా ఉపయోగిస్తూ, సహజ వనరులను సరిగ్గా వినియోగిస్తూ.. సరికొత్త నమూనాలు రూపొందించాడు ఈ యువ ఇంజినీర్. 2005లో బీఆర్క్ పూర్తయ్యాక ఆరోవిల్లే ఎర్త్ ఇన్‌స్టిట్యూట్‌లో సస్టెయినబుల్ ఆర్కిటెక్చర్‌తో కలిసి సునామీ అనంతర కట్టడాల కోసం యునైటెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(యూఎన్‌డీపీ)లో కొంతకాలం పనిచేశాడు. నైపుణ్యానికి అనుభవం కూడా తోడవ్వడంతో తాను అనుకున్న ప్రయోగానికి శ్రీకారం చుట్టాడు. డేనియల్‌ను సంప్రదించిన తొలి క్లయింట్ ఓ ఇంటికి ప్రహరీ గోడ కట్టాలని ఆడిగాడట. ముడిపదార్థాల వినియోగంపై అవగాహన పెరిగిందీ అప్పుడే! 2007లో 'వాల్‌మేకర్స్' కంపెనీ ఏర్పాటు చేశాడు. అప్పటికి అతడి వయసు 26 ఏళ్లు. గోడ నుంచి భవనాల నిర్మాణం దాకా వెళ్లాడు. ఒక్కో ఇల్లు రాజభవనంలా నిర్మించాడు. పనికిరాని వస్తువులు, బంకమట్టితో కట్టిన ఇల్లు అని చెప్తే గానీ తెలుసుకోని విధంగా తీర్చిదిద్దాడు. మచేలికరాలో నిర్మించిన 'వల్సాలా కాటేజ్'ని 2009లో 'ఎకో ప్రైండ్లీ హౌస్ ఆఫ్ ద ఇయర్' అవార్డు వరించింది. రాహుల్ మెహ్రోత్రా రచించిన 'ఆర్కిటెక్చర్ ఇన్ ఇండియా' పుస్తకంలోనూ ఈ ఇల్లు చోటు దక్కించుకోవడం విశేషం. ఆనాటి నుంచి డేనియల్ నిర్మాణశైలిపై ఎందరికో ఆసక్తి కలిగింది. తమకూ పర్యావరణహిత భవంతులను నిర్మించాలని ఆడిగే వారి సంఖ్య పెరిగింది.

పనికిరానిదంటూ లేదు..

ప్రతి ఇంటినీ ఓ కళాఖండంగా తీర్చిదిద్దాలని సంకల్పించుకుంటుంది డేనియల్ బృందం. వినూత్న డిజైన్లు ఎంచుకుంటాడాయన. ఇంటి చుట్టుపక్కల ఉన్న వ్యర్థాలను సేకరించి నిర్మాణంలో వినియోగిస్తాడు. ఇల్లు పూర్తయ్యేలోపు చుట్టూ ఉన్న వ్యర్థాలన్నీ మాయమైపోతాయి. అవన్నీ.. ఈ ఇంట్లో భాగమైపోతాయి. ఒక చోట వాషింగ్ మెషీన్లలో పనికిరాని వస్తువులతో గోడలు కట్టేశారు. వార్డ్‌రోబ్‌లు, కప్‌బోర్డులకు పనికిరాని మొద్దులు, కలప ఉపయోగించారు. సహజ సిద్ధమైన కాంతి లోనికి వచ్చేలా నిర్మాణం ఉంటుంది. ఇప్పటిదాకా దాదాపు 20 ప్రాజెక్టులు పర్యావరణహితంగా నిర్మించి ఔరా అనిపించుకున్నాడు డేనియల్. ఓవైపు తన ప్రత్యేకతను చాటుకుంటూనే.. మరోవైపు పుడమితల్లికి చేతనైన సాయం చేస్తూ.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు.

- బెజవాడ వెంకటేశ్వర్లు

రెండింటికి పేటెంట్లు

డెబ్రిస్ వాల్ (శిథిలాలతో తయారు చేసిన గోడ), పట్టర్డ్ డెబ్రిస్ వాల్ అనే రెండు ప్రాజెక్టులకు పేటెంట్లను పొందాను. తక్కువ వ్యయంతో పర్యావరణ ఇంటిని నిర్మించినందుకు గాను 'సేవ్ పెరియార్ పొల్యూషన్ కంట్రోల్ కమిటీ' నుంచి అవార్డు అందుకోవడం సంతృప్తినిచ్చింది. ప్రముఖ గాయకుడు కేజే యేసుదాస్ స్పాన్సర్ చేసిన ఆ ఇల్లు ఒక కేన్సర్ పేషెంట్ కోసం నిర్మించాం. మట్టన్‌చెర్రిలో శిథిలావస్థకు చేరిన సెయింట్‌జార్జ్ ఆర్థడాక్స్ చర్చును మా పద్ధతిలో పునర్నిర్మించాం. దీనికి జాతీయ స్థాయి అవార్డు లభించింది. పథనంతిట్టాలో నిర్మించిన ఇంటికి పలు అవార్డులు వచ్చాయి.

కలలుకన్న ఆ కళ్లు... అద్భుతాల వాకిళ్లు!

అతనిదో పేద రైతు కుటుంబం. పుట్టుకతో అంధుడు. అతని తండ్రి వ్యవసాయ పనులు చేసి పంటలను పండిస్తేగానీ కుటుంబం గడవని పరిస్థితి. ఈ నేపథ్యంలో అతను పాఠశాలకు వెళ్తానే సెలవు రోజులు, తీరిక వేళల్లో పొలం వద్దకు వెళ్లి తండ్రికి చేదోడువాదోడుగా పనులు చేస్తుండేవాడు. తండ్రితో పాటు ఎంత పని చేసినా... చదువు విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేసేవాడు కాదు. పై చదువులు చదివే ప్రయత్నంలో భాగంగా ఆయన ఎదుర్కొన్న ఓ సంఘటన మానసిక వేదనకు లోనుచేసింది. ఓ ప్రభావవంతమైన ఆలోచనకు బీజం వేసింది. అది అంకురించింది.. మహావృక్షంగా మారి ఎందరో అంధులకు నీడనిస్తోంది.

1990

రాహుల్ దేశ్‌ముఖ్‌ది మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ సమీపంలోని ఓ పల్లెటూరు. పుట్టుకతోనే అంధుడు. కానీ చదువంటే వల్లమాలిన శ్రద్ధ. రోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లి చదువుకుంటుండే వాడు. ఖాళీ సమయంలో తండ్రితోపాటు పొలానికి వెళ్లి వ్యవసాయ పనుల్లో సహకరించేవాడు. నాన్న కష్టాలు తీర్చాలని కలలు కనేవాడు. అంధ పాఠశాలలో చదివితేనే కలలను సాకారం చేసుకునే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు సూచించారు. అది ఎక్కడ ఉందని ఆరా తీస్తే.. పుణెలో ఉందన్న విషయం తెలిసింది. దీంతో అక్కడి అంధుల పాఠశాలలో ప్రవేశం పొందాడు. పాఠశాలలో అయితే ప్రవేశం దొరికింది కానీ... మరి నివాసం?

గదిని అద్దె తీసుకోవడం కోసం చాలా ఇళ్లకు తిరిగాడు. ఏ కాలనీకి వెళ్లి.. ఏ ఇంటి యజమానిని ఆడిగినా ఒకటే సమాధానం..

'అంధులకు గదిని అద్దెకు ఇవ్వలేం' అని.

"ఏం... కళ్లు లేనంత మాత్రాన గదిని అద్దెకు ఇవ్వకూడదా..?.. అంధులు గదుల్లో ఉండి చదవకూడదా..? ప్రయోజకుడు అవ్వ కూడదా..?"

అంధుల జీవితాలు ఇలా 'తెల్లారిపోవాల్సిందేనా'..?

జీవితంలో ఏం సాధించలేక కుమిలిపోవాల్సిందేనా..? లేదు.. ఏదో ఒకటి చేయాలి.. అది నేనే చేయాలి... అని అప్పుడే సంకల్పించుకున్నాడు.

మనసు నిండా లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నాడు.

1999

ఎక్కడెక్కడో ఉండి, ఇబ్బందులు పడుతూనే చదువుకున్నాడు దేశ్‌ముఖ్. అంధ పాఠశాలలో 12వ తరగతి(ఇంటర్మీడియట్) పూర్తిచేశాడు.

ఇక తన సంకల్పానికి రూపం ఇచ్చే ప్రయత్నం మొదలుపెట్టాడు. పుణెలో అంధుల కోసం 'స్నేహంకిత్' పేరిట ప్రత్యేకంగా ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించాడు. బ్రెయిలీ లిపితో కూడిన కంప్యూటరు శిక్షణ ఇవ్వడం ఈ కేంద్రం ప్రత్యేకత. పుణె ప్రాంతంలో చదువుకోవడానికి ఆసక్తి ఉన్న అంధులను చేరదీసి అందులో చేర్చుకున్నారు. బ్రెయిలీ లిపిలో ఉన్న పుస్తకాలతో గ్రంథాలయాన్నీ ఏర్పాటు చేశారు.

మరి అంధులు ఉండటానికి గదులు..? మిత్రుల సహకారం, సొంత డబ్బుతో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని వారికి అందులోనే ఆశ్రయం కల్పించారు. ఆ తర్వాత సంవత్సరం నుంచి సంగీతం, శాస్త్రీయ నృత్యంలో కూడా శిక్షణ ప్రారంభించారు. స్వయంగా పరీక్షల్లో ప్రతిభ కనబరిచి బ్యాంకు ఆఫ్ ఇండియాలో స్కేల్- 1 అధికారిగా ఉద్యోగం సాధించిన దేశ్‌ముఖ్ పోటీ పరీక్షలకు తోటివారినీ సిద్ధం చేస్తున్నారు. పుణెలోని ప్రముఖ కళాశాలల అధ్యాపకులు ఇక్కడకు వచ్చి ఉచితంగా పాఠాలు బోధించి వెళుతున్నారు.

అంధులకు కంప్యూటరు శిక్షణ ఇస్తూ పాఠాలను బోధించడానికిగాను ప్రత్యేకంగా రాహుల్ దేశ్‌ముఖ్.. 2008లో 'నేషనల్ అసోసియేషన్ ఫర్ ది వెల్ఫేర్ ఆఫ్ ది ఫిజికల్లీ చాలెంజ్‌డ్(ఎన్‌ఏడబ్ల్యూపీసీ) అనే సంస్థను ఏర్పాటు చేశారు. తన సొంత డబ్బుతో 2014లో పుణెలో 'చైతన్య విశ్వ' పేరిట వసతి గృహాన్ని ఏర్పాటు చేసి అందులకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చారు. పుణెలో సహ విద్యార్థి దేవతను రాహుల్ దేశ్‌ముఖ్ పెళ్లి చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె నేషనల్ అసోసియేషన్ ఫర్ ది వెల్ఫేర్ ఆఫ్ ది ఫిజికల్లీ చాలెంజ్‌డ్(ఎన్‌ఏడబ్ల్యూపీసీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిక్షణ కేంద్రం, 'చైతన్య విశ్వ' వసతి గృహాన్ని పర్యవేక్షిస్తున్నారు. మొత్తంమీద ఇప్పటి వరకు ఈ కేంద్రంలో 1500 మందికిపై పైగా అంధ విద్యార్థులు శిక్షణ తీసుకున్నారు. వందలమంది ఉద్యోగాలు సాధించారు.

ఈ కేంద్రంలో శిక్షణ తీసుకొని కొలువులు సాధించిన వారంతా తమ జీవితాల్లో వెలుగులు నింపిన శిక్షణ కేంద్రం, తమ గురువు, దైవం అయిన రాహుల్ దేశ్‌ముఖ్‌ను మరిచిపోవడం లేదు. నెలలో ఒకసారైనా శిక్షణ కేంద్రం, వసతి గృహాన్ని సందర్శిస్తారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న అంధులను కలుస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా పలు అంశాలను బోధిస్తారు. స్ఫూర్తిని రగిలిస్తారు.

- ఏలేటి ప్రభాకర్ రెడ్డి

ఈనాడు సినిమా

ఇద్దరిలో నాయిక ఎవరు?

నిధి అగర్వాల్

రుక్సార్ థిల్లాన్

సాయిధరమ్ తేజ్

సాయిధరమ్ తేజ్ కథానాయకుడిగా గీతా ఆర్ట్స్ సంస్థ ఓ చిత్రాన్ని తెరకెక్కించనుంది. మారుతి దర్శకుడు. ఈనెలాఖరు నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ మొదలవుతారు. కథానాయిక ఎవరన్నది ఇంత వరకూ తేలలేదు. అయితే ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. నిధి అగర్వాల్, రుక్సార్ థిల్లాన్.. ఈ ఇద్దరిలో ఒకరిని ఎంపిక చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. 'సవ్యసాచి', 'మిస్టర్ మజ్ను' చిత్రాల్లో నాయికగా కనిపించింది నిధి. ఇప్పుడు 'ఇస్మార్ట్ శంకర్'లోనూ నటిస్తోంది. 'ఏబీసీడీ'లో మెరిసింది రుక్సార్. మరి వీరిలో ఆ ఛాన్స్ ఎవరికొస్తుందో చూడాలి. మారుతి చిత్రాలు వినోద ప్రధానంగా సాగుతాయి. కుటుంబ బంధాలతో చోటుంటుంది. ఈసారీ అదే పంథాలో కథని తయారు చేసుకున్నారని తెలుస్తోంది. 'ప్రతిరోజూ పండగే', 'జోగి' అనే పేర్లు పరిశీలనలో ఉన్నాయి. 2020 సంక్రాంతికి ఈ చిత్రాన్ని విడుదల చేస్తారు.

కొత్త కబుర్లు

'రౌడీ రాథోడ్'కు సీక్వెల్ సిద్ధమవుతోంది



అక్షయ్‌కుమార్

బాలీవుడ్‌లో సీక్వెల్ చిత్రాల జోరు కొనసాగుతోంది. 'కిక్ 2', 'హౌస్‌ఫుల్ 4', 'దబాంగ్ 3' ఇలా వరసపెట్టి సీక్వెల్స్ తెరపై సందడి చేయబోతున్నాయి. తాజాగా మరో హిట్ చిత్రం 'రౌడీ రాథోడ్'కు సీక్వెల్ రాబోతోంది. ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన 'విక్రమార్కుడు' హిందీలో 'రౌడీ రాథోడ్'గా రీమేక్ అయ్యింది. అక్షయ్‌కుమార్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం మంచి విజయం అందుకొంది. ఈ చిత్రానికి సీక్వెల్ తీసే ఆలోచనలో ఉన్నారు ప్రభుదేవా. ఈ విషయంపై ప్రభుదేవా స్పష్టత ఇచ్చినట్టు సమాచారం. "రౌడీ రాథోడ్' సీక్వెల్‌కు కథ సిద్ధం చేస్తున్నాం. ఇందులో అక్షయ్‌కుమార్ నటిస్తారు" అని ప్రభుదేవా మనసులో మాట బయటపెట్టినట్టు బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. తొలి చిత్రంలో అక్షయ్‌కు జోడీగా సోనాక్షి సిన్హా నటించింది. సీక్వెల్‌లో ఆమె ఉంటుందా? కొత్త నాయికను తీసుకుంటారా అన్నది తెలియాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే. వచ్చే ఏడాది ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లే అవకాశాలున్నాయి.

మైదానంలో మహర్షి



మన కథానాయకుల్లో క్రికెట్ ప్రియులు చాలా మందే ఉన్నారు. అందులో మహేష్ ఒకరు. ఆయనకి టెస్టు మ్యాచ్‌లంటే ఇష్టం. ఆయన తనయుడు గౌతమ్ వన్డే మ్యాచ్‌లని బాగా ఆస్వాదిస్తాడట. 'మహర్షి' విజయోత్సాహంలో ఉన్న మహేష్ కుటుంబంతో కలిసి విదేశీ పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగానే మహేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం లండన్‌లోని ఓవల్ మైదానంలో జరిగిన ఇండియా - ఆస్ట్రేలియా క్రికెట్ మ్యాచ్‌ని తిలకించారు. వారితో 'మహర్షి' దర్శకుడు వంశీ పైడిపల్లి కూడా ఉన్నారు.

పంచ్ డైలాగ్

జీవించడానికి తినాలి కానీ, తినడానికి జీవించకూడదు.
చిత్రం: భక్త తుకారం
- పంపినవారు: నందు, ఉయ్యాలవాడ

యాక్షన్ చాణక్య

గోపీచంద్

గోపీచంద్ కథానాయకుడిగా ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మిస్తోంది. కేథరిన్ కథా నాయిక. తిరు దర్శకుడు. రామబ్రహ్మం సుంకర నిర్మాత. ఈ చిత్రానికి 'చాణక్య' అనే పేరు ఖరారు చేశారు. ఆదివారం టైటిల్ లోగోని చిత్ర బృందం విడుదల చేసింది. దర్శకుడు మాట్లాడుతూ "యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే కథ ఇది. కథకి తగిన పేరే పెట్టాం. గోపీచంద్‌ను సరికొత్త పంథాలో చూపిస్తున్నాం. ఇప్పటికే సగం సినిమా చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుతున్నాం. బాలీవుడ్ నటి జరీన్ ఖాన్ కీలక పాత్రలో కనిపిస్తారు"న్నారు. సంగీతం: విశాల్ చంద్ర శేఖర్, ఛాయాగ్రహణం: వెట్రి, మాటలు: అబ్బూరి రవి, కళ: రమణ వంకా.

అమ్మాయి నో చెప్పినందుకు ఆమీర్ ఏం చేశారు?

మీకు తెలుసా

ఆమీర్ ఖాన్

ప్రేమలో విఫలమైతే ఎవరికైనా బాధ ఉండటం సహజం. అయితే ఆ బాధను తట్టుకోలేక వారు పాల్పడే చర్యలు కొన్ని సార్లు అయ్యో పాపం అనిపిస్తే, మరి కొన్ని కాస్త విచిత్రంగా ఉంటూ నవ్వు తెప్పిస్తాయి. బాలీవుడ్ అగ్రకథానాయకుడు ఆమీర్ ఖాన్ చేసిన పని కూడా అలాగే అనిపిస్తుంది. ఆయన టీనేజ్‌లో ఉన్నప్పుడు ఓ అమ్మాయి నచ్చి తన ప్రేమ విషయాన్ని చెప్పారట. అయితే ఆమీర్ ప్రతిపాదనను ఆమె తిరస్కరించింది. ఇలా ఒకసారి కాదు.. మూడు సార్లు ముగ్గురు అమ్మాయిలతో తిరస్కారానికి గురయ్యారు ఆమీర్. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా నాలుగోసారీ ప్రేమించారట. కానీ ఆ అమ్మాయి కూడా నో చెప్పడంతో హతాశుడయ్యారు ఆమీర్. గుండెల నిండా దుఃఖం ఆవరించగా, ఏం చేయాలో పాలుపోని స్థితిలో సరాసరి సెలూన్‌కు వెళ్లి గుండు కొట్టించుకున్నారట. అసలు ఆ పని ఎందుకు చేశానో తెలియదని, ఇప్పుడు తల్చుకుంటే తనది ఎంత మూర్ఖత్వమో అనిపిస్తుందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు ఆమీర్. టీనేజ్ ప్రేమలు విఫలమైనా తర్వాత సినీ రంగంలోకి ప్రవేశించి కథానాయకుడిగా ఓ ప్రత్యేకతను సాధించుకోవడమే కాదు.. ప్రేమలోనూ విజయం సాధించి కిరణ్‌రావ్‌ను పెళ్లి చేసుకున్నారు ఆమీర్.

ఇండియా- పాక్ క్రికెట్ మ్యాచ్‌లా

ప్రశాంత్ వర్మ, సి.కల్యాణ్, జీవితా రాజశేఖర్

రాజశేఖర్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కల్కి'. ప్రశాంత్ వర్మ దర్శకుడు. సి.కల్యాణ్ నిర్మాత. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈనెల 28న విడుదల చేస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ "పక్కా వాణిజ్య చిత్రమిది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. త్వరలోనే పాటల్ని విడుదల చేస్తాం. శ్రవణ్ అందించిన సంగీతం ఆకట్టుకుంటుంది. నేపథ్య సంగీతానికే ప్రాధాన్యం ఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "ఇండియా - పాక్ మ్యాచ్ ఎంత ఉత్కంఠ భరితంగా ఉంటుందో ఈ సినిమా అలానే ఉంటుంది. ప్రతి పాత్ర, సన్నివేశం కథలో భాగంగానే వస్తాయ"న్నారు. జీవితా రాజశేఖర్ మాట్లాడుతూ "రాజశేఖర్‌గారి ఇమేజ్‌కి తగ్గట్టుగా ఉంటూనే కొత్త తరహాలో సాగే సినిమా ఇది. దర్శకుడు ఈ కథని చక్కగా తీర్చిదిద్దార"న్నారు. అదాశర్మ, నందితా శ్వేత, పూజిత పొన్నాడ, రాహుల్ రామకృష్ణ, నాజర్, అశుతోష్ రాణా తదితరులు నటించారు.

అదృష్టం 3 సార్లు తలుపుతడితే.. ఒక్కసారే తీస్తామా?

శ్రద్ధాకపూర్

శ్రద్ధాకపూర్.. బాలీవుడ్‌లో దూసుకుపోతున్న యువ కథానాయిక. గత ఏడాది తొమ్మి నుంచి రెండు చిత్రాలొచ్చాయి. ప్రస్తుతం శ్రద్ధ మూడు చిత్రాలతో బిజీగా ఉంది. 'సాహో', 'చిచ్చోరే', 'స్ట్రీట్ డ్యాన్సర్ థ్రీడీ'... ఈ మూడూ వేటికవే భిన్నమైన చిత్రాలు. ఈ మూడు సినిమాల షూటింగ్‌ల మధ్య తిరుగుతోంది శ్రద్ధ. ఓ పాత్రలో లీనమై బయట కొచ్చి మరో కొత్త పాత్రలో ఒదిగిపోవాలి. ఇది కొంచెం కష్టమైన పరిస్థితే శ్రద్ధకు. మరి దీని గురించి శ్రద్ధ ఏమంటుందంటే... "నా జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడు వస్తాయా? అని ఎదురుచూశాను. మూడు విభిన్న పాత్రలంటే మూడు కొత్త ప్రపంచాలే. ఒకే జీవితంలో ఇన్ని జీవితాల్ని అనుభవించే అవకాశం రావడం నా అదృష్టం. అందరికీ ఇలాంటి అవకాశం రాదు కదా. ఒక పాత్ర నుంచి మరో పాత్రలోకి మారడానికి కొన్ని సందర్భాల్లో కష్టమవుతుంది. కానీ ఆ మాత్రం కష్టం లేకపోతే నాకు థ్రిల్ ఏముంటుంది?" అంటోంది. "ఒకేసారి రెండు మూడు చిత్రాల్లో నటించడం కష్టంగానే ఉంది. ఒక్కోసారి కంటినిండా నిద్ర కూడా ఉండటం లేదు. మెడిటేషన్ ద్వారా ఆ లోటును భర్తీ చేస్తున్నాను. నటులకు మంచి అవకాశాలు అరుదుగా వస్తుంటాయి. ఇదిగో ఒక్కోసారి ఇలా ఒకే సారి వచ్చేస్తాయి. అప్పుడు కష్టం తప్పదు. అదృష్టం మూడుసార్లు తలుపుతడితే ఒక్కసారే తీస్తానంటామా... సినిమా అవకాశాలు కూడా అంతే" అని చెప్పింది శ్రద్ధ.

'శివలింగాపురం' గీతావిష్కరణ

మధుబాల

ఆర్.కె.సురేష్, మధుబాల జంటగా నటించిన చిత్రం 'శివలింగాపురం'. తోట కృష్ణ దర్శకుడు. రాహూరి వెంకటస్వామి నిర్మాత. రాహూరి అల్లికేశ్వరి సమర్పిస్తున్నారు. హైదరాబాద్‌లో నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు పాటల సీడీని, కథానాయకుడు ఆర్.కె. సురేష్ ట్రైలర్‌ని ఆవిష్కరించారు. దర్శకుడు మాట్లాడుతూ "గ్రామీణ నేపథ్యంలో సాగే పొంటసీ చిత్రమిది" అన్నారు. నిర్మాత మాట్లాడుతూ "తోట కృష్ణ చెప్పిన బడ్జెట్‌లోనే సినిమా తీశారు. ఈ నెలాఖరులో విడుదల చేస్తామ"న్నారు. చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ "చిన్న సినిమాలు ఎక్కువగా వచ్చినప్పుడే పరిశ్రమలో అందరికీ ఉపాధి లభిస్తుంద"న్నారు. "తమిళ, మలయాళ చిత్రాల్లో నటించా. తెలుగులో ఇదే నా తొలి చిత్రం" అన్నారు ఆర్.కె.సురేష్. కార్యక్రమంలో టి.ప్రసన్నకుమార్, సాయివెంకట్, డి.ఎస్.రావు, టి.రామసత్యనారాయణ, మోహన్ వడ్లపట్ల, ఎన్.పద్మిని తదితరులు పాల్గొన్నారు.

స్వరూప్, నాగ్‌అశ్విన్, నవీన్, రాహుల్ యాదవ్

నవ్విస్తాడు.. ఏడిపిస్తాడు

"మా అత్రేయ నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, థ్రిల్‌కి గురిచేస్తాడు. ఒక మంచి అనుభూతితో థియేటర్ నుంచి బయటికి వచ్చేలా చేస్తాడు" అన్నారు స్వరూప్ ఆర్.ఎస్.జె. ఆయన తెరకెక్కించిన చిత్రం 'ఏజెంట్ సాయి శ్రీనివాస అత్రేయ'. నవీన్ పొలిశెట్టి కథానాయకుడు. శ్రుతిశర్మ నాయిక. రాహుల్ యాదవ్ నక్కా నిర్మాత. హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. దర్శకుడు నాగ్‌అశ్విన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "నవీన్‌లో మంచి నటుడున్నాడు. కామెడీ, థ్రిల్లింగ్ అంశాలతో కూడిన కథ అని ట్రైలర్‌ని బట్టి అర్థమవుతోంది" అన్నారు. నిర్మాత మాట్లాడుతూ "నా తొలి చిత్రం 'మళ్లీ రావా'కి పేరుతో పాటు డబ్బులొచ్చాయి. అప్పుడే ఐదుగురు కొత్తదర్శకుల్ని పరిచయం చేయాలని అనుకున్నా. ఈ చిత్రంతో స్వరూప్‌ని పరిచయం చేస్తున్నా. చిత్రాన్ని ఈ నెల 21న విడుదల చేస్తున్నామ"న్నారు. దర్శకుడు మాట్లాడుతూ "అచ్చమైన తెలుగు పేరు ఉండాలనే ఈ పేరును ఖరారు చేశాం" అన్నారు. నవీన్ మాట్లాడుతూ "లండన్‌లో ఉద్యోగం మానేసి స్క్రిప్టు రచయితగా మారాను. కొన్ని లఘు చిత్రాలు, వెబ్ సిరీసుల్లో నటించా. ఈ చిత్రంతో కథానాయకుడిగా పరిచయమవుతున్నా" అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ కె.రాబిన్, మధుర శ్రీధర్ రెడ్డి, కృష్ణకాంత్, నాగార్జున్ తల్లపల్లి, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

మలుపుల ప్రేమ కథ

తులిక సింగ్

హర్షకుమార్, తులిక సింగ్ జంటగా నటించిన చిత్రం 'లాస్ట్ సీన్'. దీపక్ బల్లేవ్ దర్శకుడు. గ్రిట్టర్ ఫిల్మ్ అకాడమీ, ఏజీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు నిర్మించాయి. ఆదివారం హైదరాబాద్‌లో ప్రచార చిత్రాన్ని దర్శకుడు కోదండరామిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "కథ బాగుంది అనిపించింది. ప్రచార చిత్రంతో నా నమ్మకం నిజమైంద"న్నారు. దర్శకుడు మాట్లాడుతూ "మలుపులతో కూడిన ప్రేమకథ ఇది. మా గ్రిట్టర్ అకాడమీ విద్యార్థులతోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించామ"న్నారు. కార్యక్రమంలో నీలకంఠ, రవికుమార్‌చౌదరి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందుడి ఘనత

బ్రహ్మయ్య, నరేంద్ర, సప్తగిరి, జీవీఎన్ రెడ్డి, అరుణ్‌పవార్

సప్తగిరి, వైభవి జోషి జంటగా నటించిన చిత్రం 'వజ్ర కవచధర గోవింద'. అరుణ్‌పవార్ దర్శకుడు. నరేంద్ర, జీవీఎన్ రెడ్డి నిర్మాతలు. 14న చిత్రం విడుదలవుతోంది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దర్శకుడు మాట్లాడుతూ "వెళ్లే మార్గం సరైనదైనప్పుడు లక్ష్యసాధన సులువవుతుందనే విషయాన్ని హాస్య వినోదాత్మకంగా చూపిస్తున్నామ"న్నారు. సప్తగిరి మాట్లాడుతూ "మా చిత్రంలో గోవిందుడి ఘనతలన్నీ చక్కటి వినోదాన్ని పంచుతాయి" అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ "వజ్రాన్ని సొంతం చేసుకోడానికి గోవిందే అనే యువకుడు చేసిన కృషి నేపథ్యంలో సాగే చిత్రం" అన్నారు. కార్యక్రమంలో బ్రహ్మయ్య, జబర్దస్త్ అప్పారావు, ప్రవీణ్ వనమాలి, శ్రీనివాస్, ఆర్వీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వసుంధర

ఎంతో అవసరం!

సరైన పోషకాహారం తీసుకోకపోతే ఆ లోపం వల్ల జుట్టు రాలడం, చిట్లడం, ఇతరత్రా ఎన్నో సమస్యలు ఎదురవుతాయి. ఈ పరిస్థితిని అధిగమించాలంటే... ఇవి రోజూ ఆహారంలో చేర్చుకోవాలి.

పాలకూర: దీనిలోని ఫోలేట్, ఇనుము, విటమిన్ ఏ, సి పోషకాలు జుట్టు ఎదుగుదలలో కీలకంగా పనిచేస్తాయి. చర్మగ్రంథులు సెబమ్ ఉత్పత్తి చేసేందుకు విటమిన్ ఏ తోడ్పడుతుంది. ఇది మాడు, జుట్టుని తేమగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజూ ఒకప్పు పాలకూర తీసుకుంటే శరీరానికి అవసరమైన విటమిన్ ఏ దాదాపు యాభై నాలుగుశాతం వరకూ అందుతుంది. దీనిలో ఎక్కువగా ఉండే ఇనుము పోషకం వెంట్రుకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

నట్స్: రుచిగా ఉండే నట్స్‌లో జుట్టుని ఆరోగ్యంగా ఉంచే ఎన్నో కీలక పోషకాలు అధికమోతాదులో లభిస్తాయి. వాటిల్లో విటమిన్ బి, జింక్, ప్యాటీ యాసిడ్లు ఎక్కువగా దొరుకుతాయి. ఇవన్నీ జుట్టు రాలే సమస్యను నివారిస్తాయి. గుండెజ్వాదుల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఉదాహరణకు గుప్పెడు బాదం గింజల్ని నానబెట్టుకుని తినగలిగితే రోజులో అవసరమైన విటమిన్ ఇ మోతాదులో ముప్పై ఏడు శాతం శరీరానికి అందినట్లే. అలానే పొద్దుతిరుగుడు గింజల్ని రోజూ తినగలిగితే శరీరానికి కావలసిన విటమిన్ ఇ సగానికిపైగా లభిస్తుంది. అవిసెగింజల్లో ఒమేగా-3 ప్యాటీయాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు సాయపడేవే.

గుడ్లు: వీటిల్లో మాంసకృత్తులు, బయోటిన్ జుట్టు ఆరోగ్యాన్ని కాపాడతాయి. సాధారణంగా హెయిర్ పాలిక్స్ ప్రొటీన్‌తో నిండి ఉంటాయి. ఈ పోషకం లోపించినప్పుడు జుట్టు రాలే సమస్య మొదలవుతుంది. బయోటిన్ జుట్టు ఎదుగుదలకు కీలకంగా పనిచేసే కెరొటిన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇవి రెండూ లోపించకుండా చూసుకుంటే చాలు. మీ సమస్య అదుపులో ఉంటుంది. గుడ్లలో జింక్, సెలీనియం వంటి ఇతర పోషకాలూ ఎక్కువే. అందుకే గుడ్డుని క్రమం తప్పకుండా తింటే ఒత్తైన జుట్టు మీ సొంతం అవుతుంది.

చిలగడ దుంపలు: వీటిల్లో బీటా కెరటిన్ ఎక్కువ. దీన్ని శరీరం విటమిన్ ఏ గా మార్చుకోగలదు. సెబమ్ ఉత్పత్తిలో కీలకంగా పనిచేసే జుట్టు రాలే సమస్యను అరికడుతుంది.

బీన్స్: వీటిల్లో ఎన్నో రకాలు ఉన్నాయి. ఏది తీసుకున్నా పోషకాలు పుష్కలంగా మనశరీరానికి అందుతాయి. ప్రొటీన్‌లోపంతో బాధపడే శాకాహారులు బీన్స్‌ని ఆహారంలో భాగం చేసుకుంటే మేలు. ఇందులో జుట్టుకి మేలు చేసే జింక్ ఎక్కువగా లభిస్తుంది. సోయా బీన్స్‌లో ఉండే స్పెర్మిడైన్ కుదుళ్లను బలంగా మారుస్తుంది.

క్యాప్సికం: దీనిలో విటమిన్ సి ఎక్కువ. ఒక కమలాఫలం నుంచి అందే విటమిన్ సితో పోలిస్తే... పసుపురంగు క్యాప్సికం నుంచి ఐదు రెట్లు అందుతుందట. అలానే దీనిలోని యాంటీఆక్సిడ్లు జుట్టు ఒత్తుగా పెరిగేలా చేస్తాయి.

రెండేళ్లక్రితం... శ్రావ్య ప్రజల ఓటింగ్ ద్వారా మిస్ వరల్డ్ కెనడా టైటిల్‌ని సొంతం చేసుకుంది. అనుకోకుండా పోటీల్లో పాల్గొన్నా అక్కడితో ఆగిపోలేదామె. చదువు, వ్యాపారం, సేవ అన్నింటినీ సమన్వయం చేసుకుంటోంది. శ్రావ్య స్వస్థలం ఖమ్మం. తండ్రి రవికుమార్, తల్లి పార్వతి. పదేళ్ల వయసులో కెనడా వెళ్లిన ఆమె అల్బెర్టా యూనివర్సిటీ నుంచి కెమికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసింది. మిస్ కెనడా పోటీల గురించి చెబ్తి మయూఖ చెప్పినా మొదట ఆసక్తి చూపలేదు. అది కేవలం అందాల పోటీ మాత్రమే కాదని, దానిద్వారా సామాజిక సేవ చేయొచ్చని కుటుంబసభ్యులు చెప్పడంతో దరఖాస్తు చేసింది. దానిలో బాగంగా మేక్ ఏ విష్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేసింది. కుకీస్‌తోపాటు ఇతర ఆహారపదార్థాలు వండి ఇంటింటికీ వెళ్లి అమ్మి నాలుగువేల డాలర్లు సేకరించింది. ఆమె గురించిన ఆ వివరాల్నీ పోటీ నిర్వాహకులు ఆన్‌లైన్‌లో పెట్టడంతో పీపుల్స్ ఛాయిస్‌లో బాగంగా మిస్ కెనడా టైటిల్‌ని రెండేళ్ల క్రితం అందుకుంది.

ఆమె చదివింది కెమికల్ ఇంజినీరింగ్ అయినా... మోడలింగ్‌లో సత్తా చాటింది. లిప్‌స్టిక్‌లు తయారుచేసి అమ్ముతూ... తద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని సేవకు కేటాయిస్తోంది. ఆమే కెనడాలో స్థిరపడ్డ తెలుగమ్మాయి శ్రావ్య కల్యాణపు.

వ్యాపారం+సేవ= శ్రావ్య

పరిశోధన చేశాకే...

శ్రావ్యకు ముందు నుంచీ భిన్నంగా రాణించాలనే తపన. అందుకే స్కూల్ స్నేహితురాలితో కలిపి వందశాతం ఆర్గానిక్ లిప్‌స్టిక్‌లను తయారు చేయాలనుకుంది. 'మనం వాడే సౌందర్య ఉత్పత్తుల్లోని చాలా పదార్థాలు పర్యావరణానికి హానిచేసేవే. అందుకే కొబ్బరి, ఆలివ్ నూనెలు, రంగు కోసం కొన్నిరకాల క్లేలు, వాసనకోసం పండ్లు... వంటి సహజంగా దొరికే పదార్థాల మేళవింపుతో లిప్‌స్టిక్‌లు తయారుచేయాలనుకున్నా. చదువుకుంటూ ప్రయోగాలు చేయాలి కాబట్టి సరైన ఫార్ములా రావడానికి రెండేళ్లు పట్టింది. వీటిని సెలెస్ట్ లిప్‌స్టిక్స్ పేరుతో ఆన్‌లైన్‌లో అమ్ముతున్నాం. ఉత్తర అమెరికాలో మాకు వినియోగదారులు ఎక్కువ. మా మీద మాకు నమ్మకం వచ్చాక బ్రాంజర్, బ్లష్, ఐక్రీం.. వంటి ఆరు రకాల మరికొన్ని ఉత్పత్తులను వందశాతం సేంద్రియంగా తయారు చేయడం మొదలుపెట్టాం. అన్నీ మ్యాట్ రకాలే అవి. ప్రస్తుతం మా మార్కెట్‌ని భారత్‌లో విస్తరించే ప్రయత్నాల్లో ఉన్నా' అని చెబుతుంది ఆమె.

లిప్‌స్టిక్‌ల తయారీ మొదలుపెట్టినప్పుడు ఓ వైపు చదువు, మరోవైపు ప్రయోగాలతో సమయం సరిపోయేది కాదు. దాదాపు 200 నుంచి 500 ఫార్ములాలు పనిపెట్టాం. కష్టపడి ఓ లిప్‌స్టిక్ తయారుచేస్తే వాసన బాగుండేది కాదు. లేదా విరిగిపోయేది. లోపాల్ని దిద్దుకుంటూ ఉత్పత్తిని బయటకు తీసుకొచ్చాం. ఇందుకోసం అమ్మ నుంచి కొన్ని సలహాలు తీసుకున్నాం. మామయ్య హోమియోపతీ డాక్టర్ కావడంతో అయనతోనూ మాట్లాడా. ఆయుర్వేదిక్ పుస్తకాలు తిరగేశా. అన్ని జాగ్రత్తలు తీసుకునే వీటిని అందుబాటులోకి తెచ్చా.

కొంత సేవకీ...

సంపాదించిన దానిలో సమాజానికి కొంత ఇవ్వాలని తల్లిదండ్రుల నుంచే నేర్చుకుంది శ్రావ్య. మొదటి ఏడాది తనకు వచ్చిన ఆదాయంలో కొంత మొత్తంతో 200 మంది పిల్లలకు ఉచిత ఆరోగ్యపరీక్షలు చేయించింది. రక్తహీనత బారిన పడకుండా మందుల తయారీ సంస్థలతో మాట్లాడి విటమిన్, ఐరన్‌మాత్రలు ఇప్పించింది. రెండో ఏడాది ముంబయికి చెందిన నలభైమంది అంధ విద్యార్థులకు బ్రెయిలీ కిట్స్ అందించింది. ఈ ఏడాదీ దాన్ని కొనసాగించనుంది. కొన్నాళ్లక్రితం కెనడాలో లిబరల్స్ పార్టీ శ్రావ్య గురించి తెలుసుకుని ఎంపీగా పోటీచేయమంటూ ఆహ్వానించింది. చదువు వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నానంటుంది. సమాజానికి ఎక్కువ సేవ చేయాలంటే.. రాజకీయాలే సరైన మార్గమని, ఆ దిశగా భవిష్యత్తులో ఆలోచిస్తానంటోందామె.

పొదుపుకోసం పక్కా ప్రణాళిక!

వచ్చిన జీతం వచ్చినట్టే ఖర్చయిపోతోంది. కనీసం రాబోయే నెల నుంచైనా దాచిపెడదాం అనుకుంటాం. కానీ అది ఆచరణలోకి రాదు. అలా కాకూడదంటే ఇలా చేయాల్సిందే...!

- కనీసం ఒక నెల ఖర్చులని పక్కాగా డైరీలో రాయాలి. అలాని కేవలం ఇంటి అద్దె, చిట్టీలు వంటి పెద్ద ఖర్చులే కాదు... కాఫీ-టీలు, సినిమాలు, చిరుతిళ్లు, గ్యాస్, ఫోన్ డేటాలకు అయిన ప్రతిరూపాయి లెక్క రాయాల్సిందే. అప్పుడే ఎక్కడ ఖర్చు అదుపు తప్పుతున్నామో స్పష్టంగా తెలుస్తుంది.
- ఇప్పుడు పైఖర్చుల ఆధారంగా ఒక నిర్ణయానికి రండి. మీకోసం ఓ బడ్జెట్‌ని తయారుచేసుకోండి. దీనిలో కనీసం పదిశాతం పొదుపు కోసం కేటాయించండి. ఆ తరువాతే మిగిలినవి. ఆ పొదుపు దీర్ఘ, స్వల్ప కాలిక లక్ష్యాలు పెట్టుకుని చేయండి. అప్పుడే మీ భవిష్యత్తు బాగుంటుంది.
- చేతిలో డబ్బు తీసి దాచిపెట్టడం అంటే ఎవరికైనా కాస్తంత బాధే. అందుకనే ఆటోమేటిక్ చెల్లింపులు చేసే విధానాన్ని ఎంచుకోండి. దాంతో నెల మొదటి తారీఖు రాగానే వాటిని ఆయా సంస్థలు తీసుకుంటాయి. అప్పుడు వృథా అనే మాటే ఎదురుకాదు.

చీరలో... సన్నజాజిలా!

చీర ఎలాంటి వారికైనా చక్కగా నప్పుతుంది. అయితే దాన్ని కట్టుకునే తీరులో కొన్ని మార్పులు చేసుకుంటే సన్నగా, నాజూగ్గా కనిపించవచ్చు. ఆ చిట్కాలు ఏంటో మనమూ తెలుసుకుందామా!

- కుచ్చిళ్లను ఓ క్రమపద్ధతిలో పెట్టుకోవడం వల్ల చీర బాగా కుదురుతుంది. ఎక్కువ కుచ్చిళ్లు పెట్టుకుంటే పొట్ట దగ్గర చాలా ఎత్తుగా కనిపిస్తుంది. అలాంటప్పుడు అవన్నీ ఒక్కచోటే వచ్చేలా కాకుండా కాస్త పక్కకీ పరచండి.
- పొడుగ్గా, సన్నగా కనిపించాలంటే చీరను వదులుగా కాకుండా శరీరానికి ఆతుక్కున్నట్టుగా కట్టుకోవాలి. అందుకోసం జార్జెట్, క్రేప్, శాటిన్, షిఫాన్ లాంటి తేలికగా ఉండే వస్త్రకాల్ని ఎంచుకోవాలి. ఇవి సన్నగా కనిపించేలా చేస్తాయి.
- స్లీవ్‌లెస్, హాల్టర్ నెక్, ఆఫ్ షోల్డర్, కేప్ బ్లవుజులను ప్రత్యేక సందర్భాల్లోనే ఎంచుకోవాలి. ఇవి మీ శరీర పై భాగాన్ని పెద్దగా కనిపించేలా చేస్తాయి. రవుల్స్ చేతి అంచుల్లో కుట్టించుకుంటే దృష్టివాటిమీదకు వెళ్లి సన్నగా కనిపిస్తారు.
- కాస్త బొద్దుగా ఉన్నవారు లేత రంగుల్లో, తక్కువ డిజైను ఉన్న చీరల్ని ఎంపిక చేసుకోవాలి. పెద్ద ప్రింట్లు మీ వయసు కంటే పెద్దవారిలా చూపిస్తాయి. అదే చిన్న ప్రింట్లు, సన్నటి అంచు మిమ్మల్ని సన్నగా, పొడుగ్గా కనిపించేలా చేస్తాయి.
- స్లిమ్‌ఫిట్ పెట్టీకోట్‌ని చీరకు జతగా ఎంచుకోవాలి. చీర కట్టే విధానం, కట్టుకున్న తరువాత మీరెలా కనిపిస్తారేనేది పూర్తిగా దీనిమీదే ఆధారపడి ఉంటుంది. అది మడమల వరకు ఉండేలా ఎంచుకోవాలి. ఇప్పుడు పెట్టీకోట్‌లకు బదులుగా ప్యాంట్‌లనూ ఎంచుకుంటున్నారు. ఇలాంటివారు ఎలాస్టిక్ రకాల్ని కాకుండా బటన్స్, నాడాలు ఉండేవి ఎంచుకుంటే కావలసినంత బిగుతుగా చేసుకోవచ్చు. జీన్స్‌ని కూడా వాడొచ్చు.
- పొడవాటి చేతులున్న బ్లవుజు వేసుకున్నా సన్నగా కనిపిస్తారు. భుజాలు లావుగా ఉన్నవారు వీటిని ఎంచుకోవడం వల్ల ఆ లోపాన్ని కనిపించకుండా చేయొచ్చు.

వృథా వస్తువులనే అందంగా...

ఇంట్లో వాడకుండా ఉండే పాత లేదా వృథా వస్తువులను బయట పడేస్తుంటాం. అలా పర్యావరణ కాలుష్యానికీ కారణమవుతూ ఉంటాం. కాస్తంత సృజనాత్మకంగా ఆలోచిస్తే... వీటితో ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవచ్చు.

అలాంటివాటిల్లో ఇస్త్రీ పెట్టె, బ్యాట్, నీళ్ల తొట్టె, ప్లాస్టిక్ సీసా, చేట, జల్లెడ, పాత కుట్టుమిషన్, హ్యాంగర్లు, పాన్‌లు, గరిటెలు, లాంతర్లు ఇలా ఏవైనా ఉండొచ్చు. వాటిపై లేదంటే అల్లేయొచ్చు. లేదా వాటర్ కలర్స్‌తో ఇష్టమైన డిజైన్లు వేయొచ్చు. ఇవన్నీ ఇంటికి అదనపు ఆకర్షణను తెస్తాయి. అలాంటివాటిల్లో ఇవి కొన్ని...!

మంచుకొండపై మన్యం యువతి...

ఐతుకుతెరువు కోసం గుట్టల్లో వంటచెరుకు ఏరుకుని విక్రయించిందామె. పూట గడవడానికి పళ్లు కాసరిగా పనిచేసేంది. అడవుల్లో ప్రయాణం... నిత్యం సవాళ్లు, సమస్యలతో సావాసం అమె అలవాట్లు. ఇప్పుడు మంచుకొండల్ని అలవోకగా ఎక్కి ఔరా అనిపించింది ఆ అదివాసీ యువతి మడావి కన్నీబాయి. ఆ విశేషాలివి...

మాది కుమురం భీం జిల్లా కెరమెరి మండలం భీమన్‌గొందిలోని ఓ చిన్న ప్రాంతం. ఎత్తైనకొండలు, దట్టమైన వృక్షాలతో తాగునీరు, విద్యుత్ వంటి కనీస అవసరాలకూ మా ప్రాంతం చాలా దూరం. ఒక పక్క చదువుతూనే ఇల్లు గడవడం కోసం పళ్లు కాయడం, వంటచెరుకు, అటవీ ఉత్పత్తులు సేకరించి అమ్మడం వంటివెన్నో చేశాను. గిరిజన వసతిగృహాల్లో ఇంటర్ వరకు చదువుకున్నా. ప్రస్తుతం ఐటీడీఏ ఐకేపీలో సీసీడీపీగా పనిచేస్తున్నా.

సాహసమే...ఊపిరిగా..: ఈ క్రమంలోనే ఓ రోజు దినపత్రికల్లో వచ్చిన తెలంగాణ అడ్వెంచర్ క్లబ్ పోటీల గురించి తెలుసుకున్నా. కొండల మధ్యే పుట్టి పెరగడం వల్ల ఎత్తైన వాటిని సునాయసంగా ఎక్కేస్తా. ఆ ఇష్టంతోనే ఆ పోటీల్లో పాల్గొనాలనుకున్నా. అరకులోని కటిక జలపాతం వద్ద నిర్వహించిన వరల్డ్ ర్యాపెల్లింగ్ పోటీల్లో 15 దేశాల సాహసికులతో పోటీపడ్డా. 245 అడుగుల ఎత్తున్న ఈ జలపాతాన్ని రెండు నిమిషాల 35 సెకన్లలో ఎక్కి ద్వితీయ స్థానంలో నిలిచా. నేను శిక్షణ ఇచ్చి తీసుకెళ్లిన నా స్నేహితురాలు మడావి కల్పనకు మూడో స్థానం దక్కింది. దాంతో ఎవరెస్ట్ శిఖరానికి సమీపంలో ఉన్న భగీరథ-11 శిఖరాన్ని ఎక్కడానికి మమ్మల్ని ఎంపిక చేశారు. ఇద్దరికీ కలిపి రూ.3 లక్షల మేర ఖర్చు అవుతుందని తెలిసి డీలా పడిపోయాం. ఐటీడీఏ పీఓ ఆర్థిక సహాయం చేయడంతో ఈనెల 2న భగీరథ-11 మంచు శిఖరాన్ని అధిరోహించా.

ప్రతికూలతలెన్నో: భగీరథని అధిరోహించే దారిలో నందనవనం పర్వతం వద్ద బస్ ముక్కలు మీద పడడం, కాళ్ల కింద ఉన్న మంచు ఒక్కసారిగా కరిగి, భూమి రెండుగా విడిపోవడంతో కాస్త భయం వేసింది. ఆ లోయలో పడితే ఇక అంతే సంగతులని శిక్షకులు చెప్పారు. 8 నిమిషాలు అలాగే ఉండి, అతికష్టం మీద పైకి రాగలిగా. విపరీతమైన చల్లదనం కారణంగా తలతిరగడం, జ్వరం రావడంతో నీరసించాను. అయినా పట్టు సడలకుండా భగీరథ శిఖరాన్ని ఎక్కి విజయం సాధించా. దాంతో అప్పటి వరకు పడిన కష్టం అంతా మాయమైంది. కల్పన మధ్యలోనే వెనక్కు తిరిగింది.

–చొక్కాల రమేశ్, ఈనాడు డిజిటల్, ఆసిఫాబాద్

వైద్యవిద్య ప్రవేశాల్లో కళాశాలలు, కోర్సులకు సంబంధించిన ఐచ్ఛికాలను ఎంపిక చేసుకునేటప్పుడే.. అప్రమత్తంగా వ్యవహరించాలనీ, లేదంటే విద్యార్థులు నష్టపోయే అవకాశాలున్నాయని కాళోజీ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి **డాక్టర్ కరుణాకరరెడ్డి** అన్నారు. 2019-20 వైద్యవిద్యా సంవత్సరానికి ఈనెల చివరి వారం నుంచి ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తామని తెలిపారు. ఇటీవల నీట్ ర్యాంకులు వెలువడిన నేపథ్యంలో.. ప్రవేశాల ప్రక్రియపై 'ఈనాడు చదువు'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ ముఖాముఖిలోని ముఖ్యాంశాలివి.

ఐచ్ఛికాల్లో జాగ్రత్త!

వైద్యవిద్య ప్రవేశ ప్రక్రియ ఎలా ఉండబోతోంది?

ఒక్కసారి నీట్ ర్యాంకులు వెలువడ్డాయి గనుక ఇక వాటిల్లో ఏవిధమైన తేడా ఉండదు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, డీమ్డ్ విశ్వవిద్యాలయాల్లోని వైద్యసీట్లనూ నీట్ ర్యాంకుల ప్రాతిపదికనే భర్తీ చేస్తారు. వచ్చే వారంలోగా రాష్ట్రాలకు ర్యాంకుల జాబితా వస్తుంది. ఆ తర్వాత ప్రాథమికంగా ఒక అంచనా కోసం మాత్రమే జాబితాను వెల్లడిస్తాం. తుది జాబితా కచ్చితమైనది మనకు ధ్రువపత్రాల పరిశీలన అనంతరమే తెలుస్తుంది. అప్పుడే ఏయే విద్యార్థులు రాష్ట్రంలో సీట్ల కోసం పోటీపడుతున్నారనేది తెలుస్తుంది. సాధారణంగా అఖిల భారత స్థాయిలో రెండు విడతల ప్రవేశాల ప్రక్రియ ఉంటుంది. అఖిల భారత కోటాలో మొదటి విడత పూర్తయ్యాక.. మన రాష్ట్రంలో మొదటి విడత ఉంటుంది. అయితే అఖిల భారత కోటాలో చేరిన విద్యార్థులు మన రాష్ట్రంలో తదనంతర ప్రవేశాల్లో సీట్లు వస్తే చేరడానికి వీలుగా.. ముందుగా మన దగ్గరే ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తాం. అఖిల భారత కోటాలో రెండో విడత పూర్తయ్యాక.. మిగిలిన సీట్లను రాష్ట్రాలకే ఇచ్చేస్తారు. ఆ తర్వాతే మన రాష్ట్రంలో రెండో విడత ప్రవేశాల ప్రక్రియను నిర్వహిస్తాం. రాష్ట్రంలోనూ రెండు విడతల కౌన్సెలింగ్ నిర్వహించిన తర్వాత కూడా మిగిలిన సీట్లకు ఆఖరివిడతగా మాప్‌అప్ రౌండ్ నిర్వహిస్తాం.

అఖిల భారత కోటాలో చేరాలనుకునే విద్యార్థులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

మొదటి విడత ప్రవేశాల ప్రక్రియలో దరఖాస్తు చేసేటప్పుడు ఏ రాష్ట్రంలో, ఏ కళాశాలను ప్రాధాన్య క్రమంలో ఎంచుకుంటున్నామనేది ముఖ్యం. తప్పనిసరిగా చేరాలనుకుంటేనే ప్రాధాన్యక్రమంలో ఆ కళాశాలను చేర్చాలి. లేదంటే వదిలేయాలి. ఒక్కసారి కళాశాలను ఐచ్ఛికంలో చేర్చిన తర్వాత ఒకవేళ సీటు కేటాయిస్తే అప్పుడు చేరనంటే కుదరదు. ప్రభుత్వ కళాశాలలో అయితే సుమారు రూ.30వేలు, డీమ్డ్ విశ్వవిద్యాలయాల్లో అయితే సుమారు రూ.2 లక్షల వరకూ ముందుగా డిపాజిట్‌గా తీసుకుంటారు. ఒకవేళ కళాశాలలో చేరకపోతే ఆ రూ.30వేలు/రూ.2 లక్షలు నష్టపోవాల్సి వస్తుంది. అఖిల భారత కోటాలో మొదటి విడత ప్రవేశాల్లో చేరకపోయినా రెండో విడతలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. చేరి వదిలేస్తే మాత్రం రెండోవిడతకు అర్హత లేదు. మొదటి విడతలో చేరకుండా.. రెండోవిడత ప్రవేశాలకు దరఖాస్తు చేసిన తర్వాత.. ఒకవేళ అప్పుడు కూడా కేటాయించిన సీట్లలో చేరకపోతే.. ఇక అఖిల భారత స్థాయిలో ప్రవేశాలకు అర్హత ఉండదు. ఒకవేళ కళాశాలలో చేరితే మాత్రం మార్చుకోవడానికి కొంత గడువు ఇస్తారు.. నిరిష్ట తేదీలోగా గనుక మార్చుకోకపోతే ఇక అనంతర ప్రవేశాలకు అనుమతి ఉండదు. ఎందుకంటే రెండోవిడత తర్వాత మిగిలిన సీట్లను రాష్ట్రాలకు అప్పగిస్తారు. రాష్ట్రాల్లోని ప్రవేశాల్లోనూ వారికి అనుమతి నిషిద్ధం. అందుకే కళాశాల ఎంపికలోనే జాగ్రత్తలు తీసుకోవాలి. కళాశాలను ముందుగా చూసుకొని అక్కడ పరిస్థితులను అవగాహన చేసుకున్న తర్వాతే ఎంపిక చేసుకోవాలి. ఈ విధానం రాష్ట్ర ప్రవేశాల్లోనూ వర్తిస్తుంది.

అఖిల భారత కోటాలో చేరాలనుకునేవారు ఇంటర్ బోర్డు నుంచి మైగ్రేషన్ ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుందా?

సాధారణంగా పీజీ చేసేటప్పుడు విశ్వవిద్యాలయాల మధ్య ధ్రువీకరణ ఉంటుంది కాబట్టి అప్పుడు మైగ్రేషన్ అవసరమవుతుంది. అయితే ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో అఖిల భారత కోటాలో చేరాలనుకునే విద్యార్థులకు మైగ్రేషన్ సర్టిఫికెట్ అవసరం లేదు. గత ఏడాది కూడా తీసుకోలేదు. ఈ ఏడాది అఖిల భారత స్థాయి ఉన్నతాధికారులతోనూ ఇదే విషయంపై మాట్లాడాను. వారు మైగ్రేషన్ సర్టిఫికెట్ అవసరం లేదని ధ్రువీకరించారు.

వైద్యవిద్య ప్రవేశాలకు ఎలాంటి ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలి?

పదో తరగతి, ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణత ధ్రువపత్రాలు, నీట్ హాల్ టికెట్, నీట్ ర్యాంకు కార్డు, టీసీ, కుల, ఆదాయ ధ్రువపత్రాలు పొందాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు ఇవేవీ సమర్పించనక్కర్లేదు. కేవలం సమాచారాన్ని పొందుపర్చితే చాలు. అయితే సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ సందర్భంలో ఒరిజినల్స్ అవసరమవుతాయి. కళాశాలలో చేరేటప్పుడూ సమర్పించాల్సి ఉంటుంది. అన్ని ధ్రువపత్రాలను కూడా తాజాగా తీసుకోవాలి. ఏపీలో కుల ధ్రువపత్రాలు ఉన్నదున్నట్టుగా తెలంగాణలో చెల్లబాటు కావు. తెలంగాణలో ఆ కులం ఏ కేటగిరీలోకి వస్తుందో.. ఆ విధంగానే పరిగణనలోకి తీసుకుంటారు. తెలంగాణలో ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు ఏ రకమైన ధ్రువపత్రాలిస్తారో.. అదే రకమైన ధ్రువపత్రాలు ఏపీ నుంచి వస్తే సరైనవిగా పరిగణిస్తాం.

ఈడబ్ల్యూఎస్ కింద భర్తీ ఎలా?

ఆర్థికంగా బలహీనవర్గాల కోటా కింద వైద్యవిద్య సీట్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించాల్సి ఉంది. ఆ ఉత్తర్వుల అనంతరం ఈడబ్ల్యూఎస్ సీట్ల భర్తీ ప్రక్రియ నిర్వహిస్తాం. ఈ సీట్ల వల్ల ప్రస్తుతమున్న రిజర్వేషన్ల సీట్ల భర్తీకి ఎలాంటి నష్టమూ వాటిల్లదు. ప్రస్తుతమున్న వైద్యసీట్ల ప్రకారం రాష్ట్రానికి అదనంగా 298 ఎంబీబీఎస్ సీట్లు రానున్నట్లు తెలుస్తోంది. త్వరలో వివరాలు వెల్లడవుతాయి.

రాష్ట్రంలో 15 శాతం అన్‌రిజర్వుడ్ కోటా అమల్లో ఉందా?

రాష్ట్రపతి ఉత్తర్వులు అమల్లో ఉన్నంత కాలం తెలుగు రాష్ట్రాల్లో 15% అన్‌రిజర్వుడ్ కోటా భర్తీ అమల్లో ఉంటుంది. ఈ సీట్లకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులిరువురూ, తెలంగాణ, ఏపీల్లో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలూ అర్హులే.

పూర్తి ఇంటర్వ్యూ www.eenadupratibha.net లో.

- అయితరాజు రంగారావు
ఈనాడు, హైదరాబాద్

పోటీ ఎలా ఉంటుందనుకుంటున్నారు?

ఉపకులపతి: ఈసారి రాష్ట్రంలో వైద్యవిద్య సీట్లు పెరిగాయి. అఖిల భారత స్థాయిలోనూ పెరిగాయి. రాష్ట్రంలో ఇప్పటివరకూ ఉన్న సమాచారం ప్రకారం.. మొత్తం 4600 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. వీటిలో అఖిల భారత కోటాకు మన రాష్ట్రం నుంచి సుమారు 225 ఎంబీబీఎస్ సీట్లు వెళ్తాయి. కన్వీనర్ కోటాలో సుమారు 1550 ఎంబీబీఎస్ సీట్లుంటాయి. రాష్ట్ర స్థాయిలో సుమారు 1500-1600వ ర్యాంకు వరకూ వస్తే.. ఓపెన్‌లో కన్వీనర్ కోటాలో సీటు వచ్చే అవకాశాలుంటాయి.

నాలుగంచెల్లో నీట్ కౌన్సెలింగ్

www.mcc.nic.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా నీట్ కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తారు.

1 మొదట న్యూ రిజిస్ట్రేషన్ వద్ద క్లిక్ చెయ్యాలి. వెంటనే తన సమాచారాన్ని భర్తీ చెయ్యడానికి వీలుగా స్క్రీన్ కనబడుతుంది. తన సమాచారాన్ని నింపిన తర్వాత రోల్ నంబర్, పాస్‌వర్డ్ లభ్యమవుతాయి. దీనికై తగిన ఫీజును చెల్లించాలి.

2 Candidate Login లో పైన పొందిన రోల్ నంబర్, పాస్‌వర్డ్ భర్తీ చెయ్యాలి రోల్‌నంబర్, పాస్‌వర్డ్‌ని ఎర్రరచుకునే ప్రక్రియలో అభ్యర్థి సూచించిన మొబైల్‌కి OTPపంపుతారు.

3 అభ్యర్థి లాగిన్ అయ్యాక అభ్యర్థి తన వివరాలను పొందుపరచడానికి మరొక పేజీ కనబడుతుంది. తగిన వివరాలన్నీ భర్తీ చేసి, SUBMITపై క్లిక్ చెయ్యాలి.

4 పై అంచెలన్నీ పూర్తయిన తర్వాత అభ్యర్థి వివరాలన్నీ స్క్రీన్‌పై కనబడతాయి. అవన్నీ గమనించి నిర్ధారించుకున్నాక 'Confirm Registration'పై క్లిక్ చెయ్యాలి. ఈ పేజీ ప్రింటవుట్ తీసుకోవాలి.

కళాశాలల ఎంపిక: అభ్యర్థి తనకు ఇష్టమైన కళాశాలలను ప్రాధాన్యతా పరంగా ఎంచుకోవడానికి వీలుగా నిర్దిష్ట తేదీ, నియమిత సమయం కేటాయిస్తారు.

నీట్ 2019 కౌన్సెలింగ్ ప్రక్రియలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక "Choices Available" పై క్లిక్ చెయ్యాలి. సిస్టమ్‌లో అభ్యర్థి వివరాలు, కేటగిరీ, అర్హత మొదలైనవి ఉపయోగించుకుంటారు. తుది విశ్లేషణ తర్వాత అభ్యర్థికి లభ్యమయ్యే కళాశాలల వివరాలు, సీట్ల సంఖ్య స్క్రీన్‌పై కనబడతాయి. అభ్యర్థి తన ప్రాధాన్యానికి అనుగుణంగా కళాశాలలను వరుస క్రమంలో ఎంచుకోవాలి. దీనికోసం నీట్- 2018లో వివిధ కళాశాలల కటాఫ్ ర్యాంకులను దృష్టిలో ఉంచుకుని ఎంచుకోవడం మంచిది. కళాశాలలను ఎంచుకొనే ప్రాధాన్య క్రమాన్ని నమోదు చేశాక పాస్‌వర్డ్ నింపి "Lock Choices"పై క్లిక్ చెయ్యాలి. లాక్ చేశాక ఎంపిక విధానాన్ని మార్చుకోవడం సాధ్యం కాదు. లాక్ చేశాక ఆపేజీ ప్రింటవుట్ తీసి ఉంచుకోవాలి.

జాతీయ స్థాయి 15% కోటాని మినహాయిస్తే మిగిలిన 85% సీట్లను ఆయా రాష్ట్రాలలో ఆయా ప్రాంతీయ అభ్యర్థులతో నింపుతారు. మన రెండు తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు ప్రాంతాలవారీగా ఉన్న రిజర్వేషన్ కోటాల ఆధారంగా సీట్లు పొందగలరు. తెలుగు రాష్ట్రాలలో 85% సీట్లను వైద్య విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలోని కమిటీలు భర్తీ చేస్తాయి. జాతీయస్థాయిలో అభ్యర్థులు పొందిన ర్యాంకులు, కేటగిరీ ర్యాంకులు, వివరాలను ఆయా రాష్ట్ర సెలక్షన్ కమిటీలు అందుకున్న తర్వాత రాష్ట్రస్థాయిలో మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు. ఆ మెరిట్ లిస్ట్‌లో పొందిన ర్యాంకు పరంగా అభ్యర్థి వైద్య కళాశాలలో సీటు పొందగలుగుతాడు.

- రవీంద్రకుమార్ కొండముది

డీమ్డ్‌నూ దృష్టిలో పెట్టుకోండి!

గత ఏడాది జరిగిన కౌన్సెలింగ్ ఆధారంగా ఐచ్ఛికాలు పెట్టుకునేముందు ఓ సంగతి గుర్తుంచుకోవాలి. కిందటి సంవత్సరం కంటే ఈసారి నీట్ ప్రశ్నపత్రం తేలిగ్గా వచ్చింది. దీంతో పోటీస్థాయి పెరిగిపోయి ఎక్కువ స్కోరు చేసినా ర్యాంకు మాత్రం తగ్గిపోయింది. ఈ తేడా గమనించాలి.

కొత్త ప్రైవేటు మెడికల్ కళాశాలలతో పోలిస్తే డీమ్డ్ మెడికల్ కాలేజీలపై విద్యార్థులూ తల్లిదండ్రులూ దృష్టి పెట్టటం మేలు. చాలామంది ఈ సంగతిని పట్టించుకోరు. ఈ డీమ్డ్ మెడికల్ కాలేజీలు యూనివర్సిటీ స్థాయికి దాదాపు సమానం. వీటిలో మౌలిక సదుపాయాలు, బోధన ప్రామాణికంగా ఉంటాయి. వీటిలో అడ్మిషన్ కౌన్సెలింగ్‌ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డిల్లీ) నిర్వహిస్తుంది. అయితే వీటిలో సీటు రాగానే ఫీజు కట్టి చేరిపోవాలి. మొదటి రౌండులో చేరేపోట్ల సీటు వచ్చి సీటును వదులుకుంటే ఫీజు తిరిగి ఇచ్చేస్తారు. కానీ రెండో రౌండు కౌన్సెలింగులో సీటు వస్తే మాత్రం దాన్ని వదులుకునే అవకాశం ఉండదు. ఈ విషయంలో జాగ్రత్తపడాలి.

- డా. వి. సతీష్‌కుమార్, నిర్మల్

కొలువుల పోటీలు

విద్యార్థులకు టీసీఎస్ ఆహ్వానం

క్యాంపస్‌లో అవకాశం చేజారితే? అసలు కాలేజీలో క్యాంపస్ నియామకాలే లేకపోతే? ప్రతిభ వృథా కావాల్సిందేనా? లేదు! ఇలాంటివారికోసమే టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఆఫ్ క్యాంపస్ నియామకాలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తోంది. ఇందులో నెగ్గితే టీసీఎస్‌లో చేరిపోవచ్చు. ఈ ఏడు కోర్సులు పూర్తిచేసినవారూ, 2023లోపు పూర్తిచేయబోతోన్న విద్యార్థులూ పరీక్షలు రాసుకోవచ్చు. బీసీఏ, బీఎస్సీ కోర్సులు చదివినవారికి సైతం ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించి శిక్షణ అనంతరం కొలువులను అందిస్తోంది టీసీఎస్!

బీఎస్సీ, బీసీఏ, బీఈ, బీటెక్; ఎంఈ, ఎంటెక్; ఎమ్మెస్సీ, ఎంసీఏ... చదువుతోన్న కోర్సు ఏదైనప్పటికీ. ప్రతిభ ఉన్న విద్యార్థులకు టీసీఎస్ ఆహ్వానం పలుకుతోంది. కోడింగ్‌లో మెరిస్తే కొలువులు అందిస్తోంది. అభ్యర్థులు తమకు సరిపడే విభాగాన్ని ఎంచుకుని అందులో పరీక్ష రాసి, ఇంటర్వ్యూలో నెగ్గితే ఉద్యోగం బాయమవుతోంది. ఇందుకోసం నేషనల్ క్వాలిఫయింగ్ టెస్టు 2019, 2020; కోడ్ విటా-8, ఎన్‌కోడ్, ఎన్‌క్యూటీ-బీఎస్సీ, బీసీఏ పరీక్షలను నిర్వహిస్తోంది.

వెబ్‌సైట్: www.careers.tcs.com

టీసీఎస్ ఆఫ్ క్యాంపస్ టెస్టు (నేషనల్ క్వాలిఫయర్ టెస్టు)

ఎవరి కోసం: 2019 లో ఆఖరు సంవత్సరం కోర్సులు పూర్తిచేసుకున్న బీఈ/ బీటెక్, ఎంఈ/ ఎంటెక్, ఎమ్మెస్సీ, ఎంసీఏ విద్యార్థులకు. ఇంజినీరింగ్ అన్ని బ్రాంచ్‌ల వాళ్లూ ఈ పరీక్ష రాసుకోవచ్చు. యూజీలో మ్యాథ్స్ లేదా స్టాటిస్టిక్స్ ఒక సబ్జెక్టుగా చదువుకున్న ఎంసీఏ విద్యార్థులు, ఎమ్మెస్సీ - ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ కోర్సులు చదువుకున్నవారు అర్హులు.

ఎంత శాతం మార్కులు: పది, ఇంటర్/ డిప్లొమా, యూజీ/ పీజీ అన్నింటా కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరి.

రిజిస్ట్రేషన్లకు గడువు: జూన్ 10
పరీక్ష తేదీ: జూన్ 16

నియామకం ఇలా: ముందుగా ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు. అందులో ఎంపికైనవారికి ముఖాముఖి ఉంటుంది. ఇందులో 3 దశలు అవి టెక్నికల్, మేనేజీరియల్, హెచ్ ఆర్ రౌండ్ ఉంటాయి.

ఎన్‌క్యూటీ: బీఎస్సీ/ బీసీఏ

బీఎస్సీ, బీసీఏ కోర్సులు 2019లో పూర్తిచేసుకున్న విద్యార్థుల కోసం టీసీఎస్ ప్రత్యేకంగా నేషనల్ క్వాలిఫయర్ టెస్టు (ఎన్‌క్యూటీ) నిర్వహిస్తోంది. ఇందులో ఎంపికైనవారిని ఇన్సైట్ ప్రోగ్రాంలోకి తీసుకుంటారు. వీరికి కొత్త టెక్నాలజీల్లో నిపుణులతో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తారు. ఈ విధానంలో చేరినవాళ్లు టీసీఎస్‌లో ఉద్యోగం చేస్తూనే ఎంసీఏ కోర్సు చదువుకునే సౌలభ్యాన్ని కల్పించారు.

రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ: జూన్ 10
పరీక్ష తేదీ: జూన్ 17

ఎవరు అర్హులు: బీసీఏ, బీఎస్సీ -2019లో పూర్తిచేసుకున్న వారంతా దరఖాస్తు చేసుకోవచ్చు. కంప్యూటర్ అప్లికేషన్స్/ కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ సైన్స్ వీటిలో ఏ కోర్సు చదువుకున్నవారైనా అర్హులే.

ఎంత శాతం మార్కులు: పదో తరగతి, ఇంటర్, బీఎస్సీ/ బీసీఏ ప్రతి తరగతిలోనూ కనీసం 50 శాతం మార్కులు తప్పనిసరి.

ఎంపిక విధానం: పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా

కోడ్ విటా

కంప్యూటర్ భాష కోడ్‌లో మెరికలు డిజిటల్ ప్రపంచంలో దూసుకుపోవడానికి కోడ్ విటా సరైన వేదిక. ఇందులో మంచి ప్రతిభ చూపినవారికి టీసీఎస్‌లో ఆకర్షణీయ వేతనంతో ఉద్యోగమూ దక్కుతుంది. ప్రీ క్వాలిఫయర్ రౌండ్ దాటినవారికి సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారు. అభ్యర్థుల ప్రోగ్రామింగ్ స్కిల్స్ పదునుపెట్టడానికి కోడ్ విటా దోహదపడుతుంది.

ఎవరి కోసం: 2020, 2021, 2022, 2023లో ఇంజినీరింగ్/సైన్స్ నేపథ్యంతో యూజీ / పీజీ కోర్సులు పూర్తిచేయబోతోన్న విద్యార్థులకు.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువు: జూన్ 24

ఎంపిక విధానం: ఇందులో 3 రౌండ్లు ఉంటాయి. మొదటిది ప్రీ క్వాలిఫయర్ జోనల్ రౌండ్. రెండోది క్వాలిఫయర్ మూడోది ఫైనల్.

ఎప్పుడు, ఎక్కడ: రౌండ్-1 ఆన్‌లైన్‌లో జూన్ 28 నుంచి జులై 13 వరకు నిర్వహిస్తారు. ఇందులో ఎంపికైనవారికి రెండో రౌండ్ కూడా ఆన్‌లైన్‌లోనే డిసెంబరు 8 నుంచి 10 వరకు ఉంటుంది. ఫైనల్స్ ఫిబ్రవరి 26, 2020న ఎంపిక చేసిన ప్రాంతంలో నిర్వహిస్తారు.

ఎన్‌కోడ్, టీసీఎస్ నేషనల్ క్వాలిఫయర్ టెస్టు (ఎన్‌క్యూటీ)-2020
పోటీల వివరాలు www.eenadupratibha.net లో

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

సెయిల్‌లో మెడికల్ ఆఫీసర్లు

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్).. దేశవ్యాప్తంగా వివిధ స్టీల్ ప్లాంట్లలో మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **పోస్టులు-ఖాళీలు:** మెడికల్ ఆఫీసర్-70, మెడికల్ స్పెషలిస్ట్-59 **అర్హత:** ఎంబీబీఎస్‌తోపాటు సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ/ డిప్లొమా/ సర్టిఫికెట్, పీజీ/ డీఎన్‌బీ, అనుభవం. **వయసు:** మెడికల్ ఆఫీసర్లకు 30 ఏళ్లు, స్పెషలిస్టులకు 37 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** ఆన్‌లైన్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ ఆధారంగా. **పరీక్ష తేది:** జులై 21
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: జూన్ 26
వెబ్‌సైట్: https://sail.co.in/

ప్రవేశాలు

సీడ్యాక్‌లో పీజీ డిప్లొమా కోర్సులు

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడ్యాక్)... దేశవ్యాప్తంగా వివిధ ప్రాంగణాల్లో పీజీ డిప్లొమా కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు: పీజీ డిప్లొమా ఇన్ ఐసీటీ **కాలవ్యవధి:** 24 వారాలు
విభాగాలు: అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్, బిగ్ డేటా అనలిటిక్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, వీఎల్‌ఎస్‌ఐ డిజైన్ తదితరాలు. **అర్హత:** ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్/ ఎంసీఏ ఉత్తీర్ణత. **ఎంపిక:** సీడ్యాక్ కామన్ అడ్మిషన్ టెస్ట్ ఆధారంగా.
పరీక్ష తేదీలు: జూన్ 23, 30 తరగతులు **ప్రారంభం:** ఆగస్టు 20 **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** జూన్ 17
వెబ్‌సైట్: https://cdac.in/

వాక్-ఇన్స్

ఆంగ్రూలో టీచింగ్ అసోసియేట్లు

ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ (ఆంగ్రూ)..బాపట్ల అగ్రికల్చరల్ కాలేజీలో కాంట్రాక్టు ప్రాతిపదికన టీచింగ్ పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ నిర్వహిస్తోంది.
పోస్టు: టీచింగ్ అసోసియేట్ **ఖాళీలు:** 04 విభాగాలవారీ ఖాళీలు: హార్టికల్చర్-02, ఇంగ్లిష్-01, ప్లాంట్ పాథాలజీ-01. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత. **వాక్‌ఇన్ తేది:** జూన్ 27
వేదిక: అగ్రికల్చరల్ కాలేజ్, బాపట్ల. **వెబ్‌సైట్:** https://angrau.ac.in/

సీఐఈటీలో కాంట్రాక్టు పోస్టులు

న్యూఢిల్లీలోని ఎన్‌సీఈఆర్‌టీ విభాగమైన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ (సీఐఈటీ) తాత్కాలిక/ కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ నిర్వహిస్తోంది.
పోస్టులు-ఖాళీలు: ఎసీటీ కన్సల్టెంట్-04, ప్రాజెక్ట్ అసోసియేట్-04, టీచింగ్ అసిస్టెంట్-06, ఆఫీస్ అసిస్టెంట్-01, డేటా ఎంట్రీ ఆపరేటర్-01.
అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, పీజీ, ఎంసీఏ, ఎంటెక్, ఎంఆర్‌డీ/ ఎంఏ (ఎడ్యుకేషన్), టైపింగ్ నైపుణ్యాలు, అనుభవం. **ఎంపిక:** స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా. **వాక్‌ఇన్ తేది:** జూన్ 20, 21 **వెబ్‌సైట్:** https://ciet.nic.in/

పరీక్షలే పెద్ద బూచి!

● తర్వాతే మిగతా భయాలన్నీ! ● ఈ బెరుకు ఆదిలోనే తొలగించాలి
● లేదంటే భవిష్యత్‌లో ఇబ్బందులే ● హెచ్చరిస్తున్న నాగార్జున వర్సిటీ సర్వే

భయం.. సహజం! పిల్లల నుంచి పెద్దల వరకూ.. ప్రతి ఒక్కరిలోనూ ఏవో కొన్ని భయాలు సాధారణంగా కనిపించేవే. అయితే కొన్నిసార్లు ఈ భయాలే పెనుభూతంగా తయారై చివరికి ప్రాణాల మీదికి కూడా తెచ్చిపెడుతుంటాయి. అందుకే పిల్లల్లో పేరుకుంటున్న భయాలేమిటో చిన్నతనంలోనే గుర్తించి, వాటిని తొలగించే ప్రయత్నం చెయ్యటం చాలా అవసరం. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిశోధకులు ఒక సర్వే నిర్వహించారు. దీనిలో మన ప్రాంతంలోని పిల్లలను ఎక్కువగా భయపెడుతున్నది పరీక్షలేనని తేలటం కీలకమైన అంశం. కొన్నిచోట్ల అయితే అసలు పరీక్షల పేరు చెబితేనే పిల్లలు కంపించిపోతున్నారని గుర్తించారు. సర్వేలో భాగంగా ఒక ప్రాంతంలోని పిల్లలనే పలకరించినా చాలా ప్రాంతాల్లో ఒకేరకం పరిస్థితులు నెలకొనటం, మన పిల్లల్లో భయాలకు సంబంధించి మన దగ్గర ఎలాంటి సమాచారం లేని నేపథ్యంలో ఈ సర్వే మరింత ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటోంది.

పిల్లల్లో కొన్ని భయాలు సహజం. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మానసిక వైద్యులు, మనస్తత్వ విశ్లేషకులు నిర్వహించిన అనేకానేక అధ్యయనాలను చూస్తే.. చీకటి భయం, ఒంటరి భయం వంటివే ఎక్కువగా కనబడతాయి. కానీ మన పిల్లల మనసుల్లో వీటితో పాటు... పరీక్షల భయం ఎక్కువగా పేరుకుని ఉండటం గుర్తించాల్సిన అంశం.

– ఆచార్య పొదిలి శంకర పిచ్చయ్య, నాగార్జున విశ్వవిద్యాలయం

తేలిందేమిటి?

41.07% పరీక్షల భయం

25.94% చీకటి భయం

21.88% జంతు భయం

21.56% కలల భయం

21.56% ఎత్తు ఎక్కాలంటే భయం

10.59% ప్రయాణ భయం

10.09% రక్తం చూస్తే భయం

మొదలైంది ఎక్కడ?

గతేడాది గుంటూరు జిల్లాల్లో ముగ్గురు విద్యార్థులు తరగతి గదిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్యలు చేసుకున్నారు. వీరు ముగ్గురూ 8-10 తరగతులు చదువుతున్నవాళ్లే. ముగ్గురూ కూడా ఇంటి నుంచి రోజూలాగే బడికి వెళ్లి.. అక్కడ ఆత్మహత్య చేసుకోవటంతో వీరి మరణాలు సంచలనమే కాదు, పెద్ద చర్చనీయాంశం కూడా అయ్యాయి. తరచి చూస్తే ముగ్గురిలో ఇద్దరు పరీక్షలంటే భయంతో చనిపోయారని, ఒకరు చదివినా గుర్తుండటం లేదన్న ఆందోళనతో చనిపోయినట్లు వెల్లడైంది. ఇది రాష్ట్రంలోని పలువురు మానసిక వైద్యులను కూడా కలచివేసింది. ఈ నేపథ్యంలో అసలు పాఠశాల వయసు విద్యార్థుల్లో ఎలాంటి భయాలు ఉంటున్నాయి? వీటిని నివారించేందుకు మనమేదైనా చెయ్యొచ్చా? అన్న ఆలోచనతో గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సీనియర్ ఆచార్యులు పొదిలి శంకర పిచ్చయ్య సర్వే చేపట్టారు. గుంటూరు జిల్లా ఐదారు మండలాల్లోని 20 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసుకుని దాదాపు 5 నెలల పాటు నేరుగా పిల్లలతో గడిపారు. ఈ క్రమంలో 8-10వ తరగతి చదువుతున్న 3379 మందిని పలకరించి.. వీరిలో నెలకొన్న భయాలేమిటన్నది గుర్తించే ప్రయత్నం చేశారు. ఆశ్చర్యకరంగా ఎక్కువ మంది పిల్లలు పరీక్షలు, చదువులంటే భయపడుతున్నట్లు గుర్తించటం ప్రత్యేకంగా గుర్తించాల్సిన అంశం.

పరిమితులున్నా...

ఈ సర్వేని ఒక ప్రాంతంలో, కొద్ది మండలాల పరిధిలోనే నిర్వహించి ఉండొచ్చు. ఎన్ని పరిమితులున్నా కూడా మన ప్రాంతంలోని పిల్లల్లో ప్రత్యేకించి ఎటువంటి భయాలు నెలకొన్నాయన్నది తెలుసుకునేందుకు చేసిన ప్రయత్నంగా ఈ సర్వే కొన్ని కొత్త విషయాలను పైకి తెచ్చింది. ముఖ్యంగా ఈ సర్వేలో అత్యధికంగా దాదాపు 41% మంది పిల్లలు పరీక్షలంటే భయపడుతున్న వాస్తవం వెల్లడైంది. పరీక్షల్లో సరైన ప్రతిభ కనబరచలేకపోతే ఇంట్లో వాళ్లు, ఉపాధ్యాయులు తిడతారనో, కొడతారనో భయ పడుతున్నవారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. అలాగే ఇతరత్రా భయాలు కూడా ఇబ్బంది పెట్టేవే. మనసుల్లో ఈ భయాలు గూడుకట్టుకుపోతే పిల్లలు పెద్దయిన తర్వాత ఉద్యోగంలో రాణించటం వంటివి కూడా సమస్యగానే తయారవుతాయని నిపుణులు వివరిస్తున్నారు.

పరీక్షల భయం.. పోగొట్టేదెలా?

విద్యార్థి దశలో ఎక్కువ మందిని ఇబ్బందిపెడుతున్న భయం ఇదే. కొందరిలో ఈ భయం పరీక్ష తేదీలు తెలిసినప్పటి నుండే మొదలవు తుండగా మరికొందరికి పరీక్ష దగ్గర పడుతున్న కొద్దీ బలపడుతోంది. పరీక్ష హాల్లోకి ప్రవేశించి, ఒక్కొక్క ప్రశ్న చదువుతున్న కొద్దీ భయానికి లోనయ్యే వాళ్లు కూడా ఎక్కువే. భయం ఎప్పుడు మొదలైనా రాయటం మొదలు పెట్టాక కొందరికి చదివింది చక్కగా గుర్తుకొస్తుంది. వారికి పెద్ద సమస్య ఉండదు. కానీ కొందరికి ఎంత కష్టపడినా చదివింది గుర్తుపడదు. వీరికి భయం వల్ల మనసు మొద్దుబారిపోతుంది. ఇలాంటి భయాలు ఉన్నవారికి పరీక్షలు ముగిసే వరకూ తిండి, నిద్ర కూడా సరిగా ఉండవు. సంతోషంగా ఉండలేరు.

ఏం చెయ్యాలి: ముందు ఇలాంటి భయం ఉన్న వాస్తవాన్ని గుర్తించాలి. వీరికి ప్రశాంతమైన వాతావరణంలో, మార్కులతో సంబంధం లేకుండా పరీక్షలు నిర్వహించి, ధైర్యం చెబుతుంటే మెల్లగా భయాలు మీడిపోయి నింపాదిగా పరీక్షలు రాయటానికి అలవాటు పడతారు. ఇలా పలుమార్లు చెయ్యటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి ఒత్తిడి లేకుండా చూడాలి. చదువు కేవలం జీవితంలో ఒక భాగం మాత్రమేనని అర్థమయ్యేలా చెయ్యాలి. అదే సమయంలో ఏదాదంతా సరదాగా గడిపి పరీక్షల ముందు హడావుడి చెయ్యకుండా సరికాదని తెలియజెప్పాలి. ఇలాంటి వారిని మొదటి నుంచి ప్రణాళికాబద్ధంగా చదివించాలి. చదువుతో పాటు సంగీతం, ఆటలు, పాటల వంటి ఏదో ఒక విషయం పట్ల ఆసక్తి కలిగిస్తే భయాలూ తగ్గుతాయి.

ఎత్తులంటే భయం..

ఎత్తులు ఎక్కడమన్నా, ఎత్తు మీదికి వెళ్లటమన్నా భయపడేవాళ్ల సంఖ్య ఎక్కువే. దీన్ని 'యాక్రోఫోబియా' అంటారు. వీళ్లు ఎత్తైన ప్రదేశం నుండి కిందకు చూస్తే కళ్లు తిరుగుతాయి. వీరిలో కొందరు ఉయ్యాల ఎక్కడానికి కూడా భయపడతారు. వీరితో.. కొద్దిఎత్తుతో ప్రారంభించి మెల్లమెల్లగా ఎక్కువ ఎత్తు ఎక్కడం సాధన చేయించటం ద్వారా ఈ భయాన్ని అధిగమించొచ్చు.

చీకటంటే భయం..

చీకటిలో ఉండాలంటే వణికిపోవటాన్ని యాక్టఫోబియా అంటారు. చీకటి గదిలో ఒంటరిగా ఉండాలన్నా, అనుకోకుండా కరెంటు పోయినా ఉక్కిబిక్కిరైపోతారు. రాత్రి కూడా లైటు లేకుండా నిద్రపోలేరు. దీంతో ఇతరులకూ ఇబ్బందికరంగా తయారవుతారు. సాధన ద్వారా తేలికగా పోగొట్టే వీలున్న భయం ఇది. పెద్దలు తోడుగా ఉండి గదిలో పిల్లలను ఒంటరిగా కూర్చోబెట్టడం ద్వారా వారిని ఈ భయం నుంచి బయటకు తీసుకురావొచ్చు.

రక్తం భయం..

కొందరు రక్తం చూస్తూనే భయంతో నిరుత్తరులైపోతారు. ప్రాణం పోయినా సరే, ఇంజెక్షన్ చేయించుకోనంటారు. ప్రమాద ఘటన చూస్తూనే కళ్లు తిరిగి పడిపోతారు. ఇంజెక్షన్ చేయించుకునే పిల్లల్ని చూపించటం, టీవీలో రోజువారీ ప్రమాద ఘటనల చూపించటం ద్వారా ఈ భయాన్ని పోగొట్టచ్చు.

ప్రయాణ భయం..

ప్రయాణమంటే ఆకారణంగా భయానికి లోనవుతుంటే 'హోడోఫోబియా' అంటారు. కొందరికి విమాన ప్రయాణమంటే భయమైతే మరికొందరు రైలు, బస్సు ప్రయాణాలకు కూడా భయపడుతుంటారు. ఈ భయాన్ని కౌన్సెలింగ్ ద్వారా పోగొట్టచ్చు. తల్లిదండ్రులు పిల్లలను వెంటబెట్టుకుని ఆటో, బస్సుల్లో ప్రయాణించటం వంటివి అలవాటు చేయాలి.

కలల భయం..

కొంతమందికి రాత్రి పడుకుంటూనే భయంకర కలలు వస్తుంటాయి. కొన్నిసార్లు ఇలాంటి కలలు వస్తాయన్న భయం కూడా చుట్టుముడుతుంటుంది. దీన్ని 'ఒనిరోఫోబియా' అంటారు. కలలు మన మానసిక స్థితికి అద్దంపడతాయని ప్రఖ్యాత మనస్తత్వ విశ్లేషకుడు సిగ్మండ్ ఫ్రాయిడ్ విశ్లేషించారు. కలల భయాలున్న వారిలో ఆందోళనా ఎక్కువగానే ఉంటుంది.

ఏం చెయ్యాలి: పడుకునే ముందు మనసుకు ప్రశాంతతను కలిగించే పుస్తకాలు చదువటం, సంగీతం వినటం, స్నేహితులతో ఉల్లాసకరమైన అంశాలు పంచుకోవటివి చెయ్యాలి. ధ్యానం కూడా ఇందుకు ఉపయోగపడుతుంది.

ఈనాడు - గుంటూరు
ఈనాడు ప్రత్యేక విభాగం

సర్వర్ సమస్యతో కదలని భూ దస్త్రాలు

ఈనాడు, హైదరాబాద్: భూ దస్త్రాల నిర్వహణలో రెవెన్యూ యంత్రాంగానికి సర్వర్ సమస్య ఆటంకంగా మారింది. చివరి దశలో ఉన్న పాసుపుస్తకాల జారీ, మ్యుటేషన్‌లు, వారసత్వ బదిలీ, ఒకేరకమైన ఖాతాలను కలపడం, ఖాతాల్లో వ్యవసాయ- వ్యవసాయేతర భూములను విభజించడం లాంటి ప్రక్రియలను ఆన్‌లైన్‌లో చేపడుతున్న క్రమంలో అంతర్జాలం సహకరించడం లేదని సిబ్బంది వాపోతున్నారు. మూడు రోజులుగా సర్వర్ నెమ్మదించిందని పేర్కొంటున్నారు. భూ దస్త్రాలను 'మా భూమి' వెబ్‌సైట్ నుంచి ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం (ఎల్ఆర్ఎంఐఎస్)లోకి మార్చారు. ఇక్కడి నుంచే ధరణి డాష్‌బోర్డుపై యంత్రాంగం పనులు చేస్తోంది. ఏక కాలంలో ధరణి ఆపరేటర్, తహసీల్దారు, సీనియర్ అసిస్టెంట్, డిప్యూటీ తహసీల్దారు వారి కంప్యూటర్లలో బయోమెట్రిక్ సహాయంతో పనిచేస్తేనే దస్త్రం సిద్ధమవుతుంది. గతంలో ఒకటి, రెండు నిమిషాల సమయం పట్టేది ఇప్పుడు ఒకరి లాగిన్ నుంచి మరొకరికి వెళ్లడానికి ఐదేసి నిమిషాలు తీసుకుంటోందని చెబుతున్నారు. దీంతో ప్రజలకు దస్త్రాలు అందించడంలో జాప్యం జోటుచేసుకుంటోందని చెబుతున్నారు. రాష్ట్రంలో 58 లక్షల వ్యవసాయ ఖాతాలకు గాను ఇప్పటి వరకు దాదాపు 55 లక్షల పాసుపుస్తకాల జారీ పూర్తయినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు.

నిలకడగానే అక్బరుద్దీన్ ఆరోగ్యం

మజ్లిస్ శ్రేణుల వెల్లడి

అబిడ్స్, న్యూస్‌టుడే: మజ్లిస్ శాసనసభాపక్ష నేత, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని పార్టీ వర్గాలు స్పష్టంచేశాయి. 2011 ఏప్రిల్‌లో బార్కస్‌లో అక్బరుద్దీన్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. తీవ్ర గాయాలకు గురైన ఆయన చికిత్స అనంతరం కోలుకున్నారు. ఇటీవల కొంత సమస్య తలెత్తడంతో గత నెల 5న చికిత్స కోసం కుటుంబసమేతంగా లండన్ వెళ్లారు. అప్పటి నుంచి అక్కడే ఉన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి బాగోలేదంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగడంతో పార్టీ శ్రేణులు స్పందిస్తూ.. అలాంటిదేమీ లేదని.. నిలకడగానే ఉందని తెలిపాయి. రంజాన్ అనంతరం మజ్లిస్ కార్యాలయంలో అసదుద్దీన్ ఒవైసీ పార్టీ నేతలతో మాట్లాడుతూ.. అక్బర్ ఆరోగ్యం కోసం అల్లాను ప్రార్థించాలని కోరారు. తాజాగా అందిన సమాచారంతో కొంత సమస్య వచ్చిన త్వరగా కోలుకునే పరిస్థితులు ఉన్నాయని కూడా ఆయన స్పష్టం చేశారు.

'శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్' స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తున్న ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు. చిత్రంలో సంస్థ కులపతి చక్రవర్తి, ఉప కులపతి కె.వి.ఆర్.వర్మ, సత్యసాయి సంస్థ ధర్మకర్త ఆర్.ఎస్.రత్నాకర్

నిర్ణయానికి ముందు చర్చ అవసరం

- ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- 'శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్' స్వర్ణోత్సవాలు ప్రారంభం

బెంగళూరు, న్యూస్‌టుడే: ఏదైనా నిర్ణయం తీసుకునేముందు విస్తృత చర్చ అవసరమని ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. సిఫార్సు రాగానే ఒక నిర్ణయానికి రావడం సరైన పద్ధతి కాదన్నారు. ఇటీవల విడుదలైన జాతీయ విద్యా విధాన సిఫార్సులను దృష్టిలో ఉంచుకుని ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు. దేశ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన సిఫార్సులను అధ్యయనం చేసి, మంచి చెడులను పరిశీలించిన అనంతరమే ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందన్నారు. బెంగళూరు వైట్‌ఫీల్డ్‌లోని 'శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్' స్వర్ణోత్సవాలను వెంకయ్యనాయుడు ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. మాతృభాష సహా ఇతర భాషలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని చెబుతూ.. నేటి తరానికి అవసరమైన విజ్ఞానం, నైపుణ్యాలను ఉపయోగించుకుని ముందడుగు వేసేలా యువతకు ప్రేరణ అందించాలని పిలుపునిచ్చారు. బాలల్లో స్నేహాన్ని, పోటీతత్వాన్ని పెంచేలా పాఠశాల విద్యా వ్యవస్థ ఉండాలని ఉద్బోధించారు. పరిశోధనలను ప్రోత్సహించేలా బోధన వ్యవస్థలో మార్పులు అత్యవసరమని అభిప్రాయపడ్డారు. భారతదేశ ఉన్నత వారసత్వ విలువల నుంచి స్ఫూర్తి పొందేలా విద్యార్థులను ప్రేరేపించాలని ఉపాధ్యాయులకు సూచించారు. శ్రీసత్యసాయి చిత్రాలతో కూడిన 'హృదయ బృందావనం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. సంస్థ కులపతి చక్రవర్తి, ఉప కులపతి కె.వి.ఆర్.వర్మ, సత్యసాయి ధార్మిక సంస్థ ధర్మకర్తలు ఆర్.ఎస్.రత్నాకర్, నాగానంద్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు కేటీఆర్ అభినందనలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ దళిత, గిరిజన గురుకులాల్లోని విద్యార్థులు అద్భుత ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తున్నారని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అభినందనలు తెలిపారు. 150 మంది విద్యార్థులు నీట్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్, బీడీఎస్‌లలో ప్రవేశాలకు అవకాశం పొందడం ప్రశంసనీయమని ఆయన ఆదివారం ట్విటర్‌లో పేర్కొన్నారు. 2012లో ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 10 మంది మాత్రమే ఎంబీబీఎస్ సీట్లు పొందారని, ఇప్పుడు ఒక్క తెలంగాణలోనే 150 మందికి ఈ అవకాశం వచ్చిందన్నారు. గురుకులాల కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

జడ్పీ వైస్‌పర్సన్‌కు కవిత శుభాకాంక్షలు

జగిత్యాల జడ్పీ వైస్‌పర్సన్ వసంత, ఆ జిల్లాకు చెందిన జడ్పీటీసీ సభ్యులకు మాజీ ఎంపీ కవిత అభినందనలు తెలిపారు. ఆదివారం వసంత, ఇతర ప్రజాప్రతినిధులు కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిశారు. తమకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కవిత వారిని అభినందించారు.

ధర్మచక్రాన్ని రక్షించే బాధ్యత మోదీకిచ్చారు

- కేంద్రహోం శాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

ఈనాడు, తిరుపతి: గత ఐదేళ్లుగా ఎన్డీయే అమలు చేసిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఆమోదం తెలిపారని, భారత ధర్మచక్రాన్ని రక్షించే బాధ్యతను మోదీకిచ్చారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రేణిగుంట విమానాశ్రయం వద్ద బాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ధన్యవాద సభలో ఆయన మాట్లాడారు. "ఎన్నికల ముందు చక్రం తిప్పుతామంటూ ఆంధ్రా, తెలంగాణ ముఖ్యమంత్రులిద్దరూ దిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేశారు. దిల్లీలో ఉండేది ఒకటే చక్రం. మోదీ రెండోసారి అధికారంలోకి రారని విశ్లేషకులు ప్రచారం చేసినా ప్రజల అండతో ఆయనే తిరిగి ధర్మచక్రాన్ని స్వీకరించారు. రాష్ట్ర విభజనకు సంబంధించిన అంశాలపై గతంలో హోంమంత్రిగా ఉన్న రాజ్‌నాథ్‌సింగ్ తగిన చర్యలు చేపట్టారు. ఇప్పుడు అమిత్ షా సైతం ఆంధ్రా ప్రజలకు తగిన న్యాయం చేస్తారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆదుకున్నాం. దేశంలో కాంగ్రెస్ కనుమరుగవుతున్న పార్టీ. తెదేపాకు పురోగతి లేదు. ఇప్పుడు నందమూరి ఆశయాలు లేవు. ఉన్నవన్నీ నారావారి ఆశయాలే. చంద్రబాబు రాహుల్‌గాంధీ కాళ్ల దగ్గర ఏపీని తాకట్టుపెట్టారు. తెలుగు ప్రజల ప్రతినిధిగా సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందిన నాకు మోదీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బాధ్యతలు అప్పగించారు. రానున్న రోజుల్లో రెండు రాష్ట్రాల్లో పర్యటించి కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని తీసుకొస్తా" అని అన్నారు.

2 ప్రాంతాల్లోనూ కమలం వికసిస్తుంది: లక్ష్మణ్

బాజపా సునామీతో అన్ని పార్టీలు కొట్టుకుపోయాయి. అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరు చంద్రులు కేంద్రం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేసి పక్కదారి పట్టించారు. తెలంగాణలో ఇంకా నిజాం పాలన నడుస్తోంది. పార్లమెంటు ఎన్నికల్లో అక్కడ బాజపా మంచి ఫలితాలు సాధించింది. ఎన్డీయే నేతృత్వంలోని కేంద్రం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తుంది. రెండు రాష్ట్రాలపై కేంద్రానికి ఎలాంటి వివక్ష లేదు. త్వరలో రాష్ట్రంతోపాటు తిరుపతిలోనూ కమలం వికసిస్తుంది.

ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

తిరుమల, న్యూస్‌టుడే: శేషాచలం అడవుల్లో ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కేంద్ర మంత్రి హోదాలో కిషన్‌రెడ్డి సతీసమేతంగా తొలిసారిగా ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో శేషాచలం కొండలను స్వయంగా పరిశీలించి చెట్ల నరికివేతను పరిశీలించినట్లు గుర్తుచేశారు. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉన్నతాధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి స్మగ్లింగ్ కట్టడికి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇటీవల హైదరాబాద్‌లోనూ ఎర్రచందనం పట్టుబడినట్లు గుర్తుచేశారు. దేశంలో శాంతి భద్రతలు బాగుండాలని, దేశ ప్రజలకు ప్రధాని మోదీ నుంచి మంచి పరిపాలన అందాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. కిషన్‌రెడ్డి దంపతులకు తిరుమల జేతవే శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. వీరివెంట బాజపా నేత భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి దంపతులకు శ్రీవారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న తిరుమల జేతవే శ్రీనివాసరాజు

కార్డులు తీసుకుంటే సరిపోదు..

ఐక్యతను చాటాలి

బీటీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ గుర్తింపు కార్డుల పంపిణీలో వక్తలు

నారాయణగూడ, న్యూస్‌టుడే: సొసైటీ గుర్తింపు కార్డులు తీసుకోవడంతో మీ బాధ్యత పూర్తి కాలేదని, సంఘం పెద్దలు ఎప్పుడు అడేశేస్తే.. అప్పుడొచ్చి తమ ఐక్యతను చాటాలని శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామి గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం పబ్లిక్ గార్డెన్స్‌లోని ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంలో భాగ్యనగర్ టీఎన్జీవోస్ (గచ్చిబౌలి) హౌసింగ్ సొసైటీ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ శాఖల్లో పని చేస్తున్న, ఉద్యోగ విరమణ చేసిన సభ్యులు వందల సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడారు. జెవరేజస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు కారెం రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు సి.విఠల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ గుర్తింపు కార్డును విడుదల చేస్తున్న దేవీప్రసాద్, స్వామిగౌడ్, విఠల్

సిద్దిపేటలో మాట్లాడుతున్న త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి. పక్కన మాజీ మంత్రి హరీశ్‌రావు, శ్రీరామచంద్ర రామానుజ జీయర్‌స్వామి, అహోబిల రామానుజ జీయర్‌స్వామి

వేదాలకు అర్థాన్ని భక్తుల గుండెల్లో వెతకండి

- త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి
- సిద్దిపేటలో ఘనంగా 'శ్రీహరి పదార్చన'

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: వేదాలకు అర్థాన్ని భక్తుల గుండెల్లో వెతకాలని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో అన్నమాచార్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో యువ ఆధ్యాత్మిక గాయకుడు అన్నమయ్య పవన్ సారథ్యంలో 'శ్రీహరి పదార్చన' నిర్వహించారు. వేయి మంది శిష్య బృందంతో సహస్ర గళ సంకీర్తార్చన మధ్య వేంకటేశ్వరుడి కల్యాణం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్వామిజీ అనుగ్రహభాషణం చేశారు. 12వ శతాబ్దంలో పాండవుల కృష్ణమాచార్యులు పాడుతుంటే సింహాద్రి అప్పన్న నాట్యమాడేవారని తెలిపారు. మనసులో భగవంతుడిపై ప్రేమ పొంగితే అది పాటగా మారుతుందని, అదే ఆనంద ప్రవాహమవుతుందన్నారు. వేదాల్లో ఉండే సారాన్ని తాళ్లపాక అన్నమాచార్యులు తన సంకీర్తనల ద్వారా చాటారన్నారు. చల్లదనాన్ని గుండెల్లో రగిలించి అందరినీ ముంచెత్తారన్నారు. భగవంతుడిని కొలవాలంటే కులం, మతం, జాతి, రంగు అక్కర్లేదన్నారు. భగవంతుడిపై గుండెల్లో ప్రేమ ఉంటే సంగీతం తెలియాల్సిన అవసరం లేదన్నారు. అళ్వారులు సుమారు 5 వేల ఏళ్లకు పూర్వం వేల సంఖ్యలో పాటలు పాడారని, అవే దివ్య ప్రబంధాలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీరామచంద్ర రామానుజ జీయర్‌స్వామి, అహోబిల రామానుజ జీయర్‌స్వామి, మాజీ మంత్రి హరీశ్‌రావు, ప్రముఖ గాయని శోభారాజ్ తదితరులు పాల్గొన్నారు.

యాచకుడు.. దానగుణ సంపన్నుడు

ఆలయాల వద్ద వసతుల కోసం రెండేళ్లలో రూ.3.35 లక్షలు అందజేత

కామరాజు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ఆయనో బిచ్చగాడు.. అయితేనేం భిక్షాటనలో సంపాదించిన డబ్బును ఆలయాల అభివృద్ధికి విరాళాలుగా అందజేస్తూ దానగుణ సంపన్నుడనిపించుకున్నాడు. శ్రీకాకుళం జిల్లా రేగిడి ఆముదాలవలస మండలం ఒప్పంగి గ్రామానికి చెందిన చేబోలు కామరాజు 60 ఏళ్ల కిందట వ్యాపారం నిమిత్తం విజయనగరం జిల్లా చీపురుపల్లి వచ్చి అక్కడే ఉండిపోయాడు. కొన్నేళ్ల కిందట తన రెండు కాళ్లు చచ్చుబడిపోవడంతో ఏ దిక్కూ లేక తప్పని పరిస్థితుల్లో స్థానిక నీలకంఠేశ్వరస్వామి ఆలయ ఆవరణలో యాచకం చేస్తూ జీవితం గడిపేస్తున్నాడు. ఈయన ఇదివరకే భిక్షాటనలో కూడబెట్టిన రూ.3.05 లక్షలు గత రెండేళ్లలో విడతల వారీగా నీలకంఠేశ్వరస్వామి ఆలయానికి దానమిచ్చాడు. తాజాగా పట్టణ శివారున రావివలస కూడలి సమీపంలోని భారీ ఆంజేయస్వామి విగ్రహం వద్ద ..భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణానికి రూ.30 వేలు అందజేశాడు.

Eenadu epaper

స్వల్పకాలంలో స్థిరీకరణ!

సమీక్ష: దేశీయ పరిణామాలు, అంతర్జాతీయ సంకేతాల ప్రభావంతో గత వారం మార్కెట్లు స్వల్ప నష్టాలతో ముగిశాయి. వృద్ధి భయాలతో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. సానుకూల సంకేతాలు లేకపోవడంతో ఆచితూచి వ్యవహరించారు. రిజర్వు బ్యాంక్ రెపో రేటును పావు శాతం తగ్గించి 5.75 శాతం చేసింది. ఇది 9 ఏళ్ల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. ఇక పరపతి విధాన ధోరణిని స్థిరం నుంచి సర్దుబాటుకు మార్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సర జీడీపీ వృద్ధి అంచనాలను 7.2 శాతం నుంచి 7 శాతానికి తగ్గించగా, ద్రవ్యోల్బణ అంచనాలను పెంచింది. డీహెచ్ఎఫ్ఎల్ వాణిజ్య పత్రాల రేటింగ్‌ను క్రిసిల్, ఇక్రా సంస్థలు తగ్గించడం, ద్రవ్యలభ్యత ఆందోళనలతో ఎన్‌బీఎఫ్‌సీ షేర్లకు అమ్మకాలు వెల్లువెత్తాయి. రుతుపవనాల పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడం నిరాశ పరిచింది. అయితే ముడిచమురు ధరలు తగ్గడం, జీఎస్‌టీ వసూళ్లు వరుసగా మూడో నెలా రూ.లక్ష కోట్లు దాటడం సెంటిమెంట్‌పై సానుకూల ప్రభావం చూపింది. మొత్తం మీద ఈ పరిణామాలతో గత వారం సెన్సెక్స్ 0.2 శాతం నష్టంతో 39,616 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 0.4 శాతం తగ్గి 11,871 పాయింట్ల దగ్గర స్థిరపడింది. చమురు- గ్యాస్, ఆరోగ్య సంరక్షణ, యంత్ర పరికరాల షేర్లు డీలాపడగా, మన్నికైన వినిమయ వస్తువులు, వాహన, లోహ స్క్రిప్‌లు రాణించాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐలు) నికరంగా రూ.725 కోట్ల షేర్ల కొనుగోలు చేయగా, డీఐఐలు, పంక్షు రూ.1289 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

లాభపడ్డ, నష్టపోయిన షేర్ల నిష్పత్తి 2:3గా నమోదు కావడం..

చిన్న, మధ్య శ్రేణి షేర్లలో బలహీనతలను సూచిస్తోంది.

ఈవారంపై అంచనా } గత వారం 40,312 పాయింట్ల వద్ద తాజా జీవనకాల గరిష్ఠాన్ని తాకిన మార్కెట్.. చివరకు స్వల్ప నష్టాలతో ముగిసింది. 39279 పాయింట్ల స్థాయిని కోల్పోయిన మార్కెట్‌కు, 38800- 39350 పాయింట్ల శ్రేణిలో మద్దతు లభించింది. ఈ స్థాయి దిగువకు చేరితే.. దిద్దుబాటుకు అవకాశం ఉంది. 40,000 పాయింట్ల ఎగువకు చేరితే.. సరికొత్త జీవనకాల గరిష్ఠాలను పరీక్షించొచ్చు.

ప్రభావిత అంతాలు } అంతర్జాతీయ సంకేతాలు, దేశీయ ఆర్థిక గణాంకాలు ఈ వారం మార్కెట్లకు దిశా నిర్దేశం చేయనున్నాయి. డీహెచ్ఎఫ్ఎల్ సంక్షోభం నేపథ్యంలో ఎన్‌బీఎఫ్‌సీ, బ్యాంకింగ్ రంగంపై మదుపర్లు దృష్టిపెట్టొచ్చు. ఎన్‌బీఎఫ్‌సీ రంగం మరింత బలహీనపడితే మార్కెట్లు నష్టపోవచ్చు. దేశీయంగా చూస్తే.. పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ), రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు 12న వెలువడనున్నాయి. దక్షిణాసియా ద్రవ్యోల్బణ గణాంకాలు 14న వెలువడటాయి. వీటికి అనుగుణంగా మార్కెట్లు కదలాడొచ్చు. ముడిచమురు కదలికలు సైతం కీలకం కానున్నాయి. ఒపెక్ దేశాలు ఉత్పత్తి కోత ఒప్పందాన్ని కొనసాగించే అవకాశం ఉండటంతో ముడిచమురు ధరలు కనిష్ఠాల నుంచి కోలుకోవచ్చు. ముడిచమురు ధరలు పెరిగితే సెంటిమెంట్ దెబ్బతినొచ్చు. డాలర్‌తో పోలిస్తే రూపాయి కదలికలు, ఎఫ్ఐఐ, డీఐఐల పెట్టుబడుల ధోరణి కీలకం కానుంది. అంతర్జాతీయంగా చూస్తే ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించొచ్చన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరచొచ్చు. అమెరికా- చైనా వాణిజ్య పరిణామాలపై ఓ కన్నేయొచ్చు. బ్రిటన్ రాజకీయ పరిణామాలు సైతం కీలకం కానున్నాయి. ఫెడ్ అధికారుల ప్రసంగాల నుంచి సంకేతాలు అందిపుచ్చుకోవచ్చు.

తక్షణ మద్దతు స్థాయిలు: 39,279, 38,824, 38,500,

తక్షణ నిరోధ స్థాయిలు: 40,000, 40,312, 40,700

38,800-39,350 పాయింట్ల శ్రేణిలో చలించినంత వరకు మార్కెట్ స్థిరీకరించుకోవచ్చు. ఈ స్థాయి కోల్పోతే దిద్దుబాటుకు అవకాశం ఉంటుంది.

– సతీశ్ కంతేటి, జెన్ మనీ

కోడిగుడ్లు

9న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

హైదరాబాద్	350	వరంగల్	353
చిల్లరగా (ఒక గుడ్డు)	4.10	విశాఖపట్నం	375
బెంగళూరు	385	చెన్నై	405
10వ తేదీకి...		చిత్తూరు	398
విజయవాడ/గోదావరి	345	నమక్కల్	395

అంతర్జాతీయ పరిణామాలే కీలకం

- **ద్రవ్యోల్బణ, పారిశ్రామికోత్పత్తి గణాంకాలపైనా కన్ను**
- **లోహ, ఫార్మా కంపెనీ షేర్లపై ఒత్తిళ్లు**
- **ఎఫ్ఎమ్‌సీజీ, బ్యాంకులకు సానుకూలతలు**

స్టాక్ మార్కెట్ ఈ వారం

ఈ వారం స్టాక్ మార్కెట్లు ఎలా కదలుతాయన్నది అమెరికా-మెక్సికో, అమెరికా-చైనా పరిణామాలపై ఆధారపడే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. మెక్సికో వస్తువులపై సుంకాలు వేయాలన్న ప్రణాళికలను అమెరికా ప్రభుత్వం వాయిదా వేసిన నేపథ్యంలో యూఎస్-మెక్సికోల మధ్య వాణిజ్య ఒప్పందం కుదురుతుందా లేదా అన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంది. ఒకవేళ ఎటు తిరిగీ ఏమవుతుందోనన్న ఆందోళనలైతే ఉన్నాయి. మరో పక్క, అమెరికా నిరుద్యోగ గణాంకాలు కూడా మార్కెట్‌పై ప్రభావం చూపనున్నాయి. దేశీయ పరిణామాలకొస్తే.. ఎన్‌బీఎఫ్‌సీల్లో ద్రవ్యలభ్యత సమస్యలు; ఇతర రంగాలపై అవి చూపే ప్రభావం వంటివి ఈ వారం సూచీలపై ఒత్తిడి తీసుకురావొచ్చు. డీహెచ్ఎఫ్ఎల్ రేటింగ్ తగ్గింపు ప్రభావం వల్ల రుణ వ్యయాలు పెరిగి.. చాలా వరకు ఎన్‌బీఎఫ్‌సీలకు రుణ లభ్యత తగ్గుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణం, టోకు ద్రవ్యోల్బణం, పారిశ్రామికోత్పత్తి సూచీ గణాంకాలనూ మార్కెట్ పరిశీలించవచ్చు. నిఫ్టీ-50 ఈ వారం 11,700-12,100 మధ్య కదలాడొచ్చని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. సోమవారం ఇది 11,800-12,000 మధ్య చలించొచ్చని అంటున్నారు. వివిధ రంగాలపై విశ్లేషకులు ఏమంటున్నారంటే..

- వర్షాకాలంలో **సిమెంటు**కు గిరాకీ తగ్గుతుంది కాబట్టి ఈ వారం ఈ రంగ కంపెనీల షేర్లు నష్టపోయే అవకాశం ఉంది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా రెండు మూడు సార్లు ధరలు పెంచిన కంపెనీలు.. ఇవుడు తగ్గించే అవకాశం ఉంది.
- **ఐటీ** కంపెనీల షేర్లు ఈ వారం మిశ్రమ ధోరణిని ప్రదర్శించవచ్చు. రూపాయి మారక విలువ క్షీణిస్తే.. కొంత లాభాలను అందుకునే అవకాశం ఉంది. మొత్తం మీద ఈ రంగ కంపెనీలకు సెంటిమెంటు సానుకూలంగానే కనిపిస్తోంది. మైండ్ ట్రీ కోసం ఎల్ అండ్ టీ ఇచ్చిన ఓపెన్ ఆఫర్ జూన్ 17 నుంచి మొదలు కానున్న నేపథ్యంలో ఈ షేర్లపై మదుపర్లు దృష్టి సారించొచ్చు.
- **ఔషధ** కంపెనీలు ఒత్తిడిలో కొనసాగొచ్చు. అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ నుంచి ఎదురవుతున్న తనిఖీలకు తోడు.. లాభదాయకతపై ఒత్తిడి పెరుగుతుండడం ఇందుకు నేపథ్యం.
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును పావుశాతం మేర తగ్గించడంతో పాటు ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదవుతుందన్న అంచనాలు **ఎఫ్ఎమ్‌సీజీ** షేర్లకు సానుకూలతలను పెంచాయి.
- అమెరికా-చైనాల మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న వాణిజ్య అనిశ్చితులు లోహ ధరలపై ఒత్తిడిని కొనసాగిస్తాయన్న అంచనాల నేపథ్యంలో **లోహ** కంపెనీల షేర్లు ఈ వారం స్తబ్దుగా చలించొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.
- గత వారం లాభాల స్వీకరణకు గురైన **బ్యాంకు** షేర్లు ఈ వారం రాణించే అవకాశం ఉంది. అంతర్లీనంగా సెంటిమెంటు సానుకూలంగా ఉండడం ఇందుకు కారణంగా నిలవవచ్చు. ముఖ్యంగా ఒత్తిడిలో ఉన్న రుణాల పరిష్కారానికి సంబంధించి ఆర్‌బీఐ తాజా ఆదేశాలు విడుదల చేయడం కలిసిరావొచ్చు.
- భవిష్యత్‌లో బలమైన వృద్ధి లభిస్తుందని ఎల్ అండ్ టీ వ్యాఖ్యానించిన నేపథ్యంలో **యంత్ర పరికరాల** కంపెనీల షేర్లు ఈ వారం మోస్తరుగా లాభపడొచ్చు. మోదీ 2.0 ప్రభుత్వం దేశ మౌలిక వసతులను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుందన్న అంచనాలు కూడా కలిసిరావొచ్చు.
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించడంతో పాటు తన విధాన ధోరణిని 'తటస్థం' నుంచి 'సర్దుబాటు'కు మార్చడం **వాహన** కంపెనీల షేర్లకు సానుకూలతలు తెచ్చిపెట్టొచ్చు. మరో పక్క, సాధారణ వర్షపాతం కూడా కలిసి వచ్చే అంశమే.
- భారతీ ఎయిర్‌టెల్ ఈ వారం కూడా లాభాలను కొనసాగించవచ్చు. సగటు ఆదాయాన్ని పెంచుకునే వ్యూహాల్ని ఎయిర్‌టెల్‌తో పాటు వొడాఫోన్ ఐడియా ప్రవేశపెట్టిన నేపథ్యంలో **టెలికాం** షేర్లలో సానుకూలతలు కనిపిస్తున్నాయి.
- ప్రభుత్వ రంగ **చమురు** కంపెనీలు ఒక శ్రేణికి లోబడి చలించవచ్చని సాంకేతిక నిపుణులు అంటున్నారు. ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ వంటి రిఫైనరీ సంస్థల షేర్లు కాస్తంత ప్రతికూల ధోరణితో ట్రేడవవచ్చు. ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియాలు సానుకూలతలను కనబరచవచ్చు.

యంత్ర పరికరాలు	ప్రస్తుత ధర	నిరోధం	మద్దతు
భెల్	68.50	71.90	65.60
సీజ్ పవర్	32.55	36.10	30.20
ఎల్ అండ్ టీ	1,513.85	1,552.60	1,476.20
థెర్మాక్స్	1,033.25	1,053.40	1,005.00
సీమెన్స్	1,253.25	1,287.60	1,211.90

వాహన	ప్రస్తుత ధర	నిరోధం	మద్దతు
అశోక్ లేలాండ్	90.00	92.90	87.60
బజాజ్ ఆటో	2961.40	3027.00	2920.60
హీరో మోటోకార్ప్	2762.80	2849.00	2688.80
ఎం అండ్ ఎం	644.05	655.60	624.30
మారుతీ సుజుకీ	6948.25	7061.00	6806.30
టాటా మోటార్స్	169.50	173.90	165.00
టీవీఎస్ మోటార్	480.30	497.40	469.60

టెలికాం	ప్రస్తుత ధర	నిరోధం	మద్దతు
భారతీ ఎయిర్‌టెల్	357.10	367.10	346.80
ఆర్‌కామ్	1.85	1.90	1.80
రిలయన్స్ ఇండస్ట్రీస్	1,314.90	1,337.60	1,294.30
టాటా కమ్యూనికేషన్స్	524.80	546.60	509.60
వొడాఫోన్ ఐడియా	13.40	13.70	13.00

చమురు	ప్రస్తుత ధర	నిరోధం	మద్దతు
బీపీసీఎల్	403.00	414.10	384.00
హెచ్‌పీసీఎల్	311.40	317.70	299.90
ఐఓసీఎల్	163.80	166.50	160.30
ఓఎన్‌జీసీ	167.50	171.60	164.50
ఆయిల్ ఇండియా	180.00	182.20	178.60

సిమెంటు	ప్రస్తుత ధర	నిరోధం	మద్దతు
ఏసీసీ	1596.50	1640.90	1552.30
అంబుజా సిమెంట్స్	222.25	229.40	217.30
ఇండియా సిమెంట్స్	98.00	102.20	92.50
శ్రీ సిమెంట్	20739.25	21306.40	20126.50
అల్ట్రాటెక్ సిమెంట్	4572.85	4695.60	4479.70

ఔషధ	ప్రస్తుత ధర	నిరోధం	మద్దతు
అరబిందో ఫార్మా	619.40	643.60	598.10
బయోకాన్	528.85	554.30	512.30
సిప్లా	549.50	575.20	529.20
డాక్టర్ రెడ్డీస్	2580.70	2698.30	2496.50
జీఎన్‌కే ఫార్మా	1276.75	1292.80	1251.10
గ్లెన్‌మార్క్ ఫార్మా	527.35	548.40	507.70
సన్ ఫార్మా	399.25	412.20	388.60

ఐటీ	ప్రస్తుత ధర	నిరోధం	మద్దతు
ఇన్ఫోసిస్	739.10	748.00	731.10
ఎల్&టీ టెక్నాలజీ సర్వీసెస్	1677.65	1700.90	1650.30
ఎల్ అండ్ టీ ఇన్ఫోటెక్	1805.15	1847.50	1756.00
టీసీఎస్	2181.75	2218.90	2123.50
టెక్ మహీంద్రా	750.75	767.60	721.00
విప్రో	295.05	298.20	290.40

ఎఫ్ఎమ్‌సీజీ	ప్రస్తుత ధర	నిరోధం	మద్దతు
బ్రిటానియా ఇండస్ట్రీస్	2899.30	2952.20	2833.60
కోల్గేట్ పామోలివ్	1155.80	1177.80	1132.50
డాబర్ ఇండియా	404.15	411.90	397.00
గోద్రేజ్ కన్జూమర్ ప్రొడక్ట్స్	691.50	713.90	678.10
హిందుస్థాన్ యునిలీవర్	1830.75	1859.90	1800.40
ఐటీసీ	275.25	278.00	272.80
మారికో	373.85	379.00	368.80

లోహ	ప్రస్తుత ధర	నిరోధం	మద్దతు
హిందాల్కో ఇండస్ట్రీస్	194.80	198.20	191.70
జిందాల్ స్టీల్	157.25	165.00	151.50
జేఎస్‌డబ్ల్యూ స్టీల్	262.40	273.10	256.30
ఎన్ఎమ్‌డీసీ	104.55	106.30	102.00
సెయిల్	48.30	50.50	46.60
టాటా స్టీల్	482.10	496.70	468.50

బ్యాంకింగ్	ప్రస్తుత ధర	నిరోధం	మద్దతు
యాక్సిస్ బ్యాంక్	804	818.10	794.20
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్	2,447.65	2,482.20	2,391.70
ఐసీఐసీఐ బ్యాంక్	416.6	425.50	403.40
ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్	42.55	44.10	41.10
ఇండస్ఇండ్ బ్యాంక్	1,552.2	1,609.40	1,453.50
పీఎన్‌బీ	79.2	81.20	76.60
ఎస్‌బీఐ	342.05	347.00	333.50

తొలి వారంలో ఎఫ్‌పీఐల పెట్టుబడులు రూ.7 వేల కోట్లు

దిల్లీ: విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు (ఎఫ్‌పీఐలు) దేశీయ కేపిటల్ మార్కెట్లపై ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఈ నెలలో కూడా 4 ట్రేడింగ్ రోజులోనే వారు రూ.7,095.44 కోట్ల పెట్టుబడులు పెట్టారు. జూన్ 3-7 తేదీల మధ్య ఈక్విటీ మార్కెట్లలో రూ.1,915.01 కోట్లు, రుణ (డెబ్ట్) మార్కెట్లలో రూ.5,180.43 కోట్ల పెట్టుబడులు పెట్టారు. ఇదిలా ఉంటే, గత నెలలో రూ.9,031.15 కోట్లు, ఏప్రిల్‌లో 16,093 కోట్లు, మార్చిలో రూ.45,981 కోట్లు, ఫిబ్రవరిలో రూ.11,182 కోట్ల చొప్పున ఎఫ్‌పీఐలు పెట్టుబడులు పెట్టారు.

ప్రధాన నగరాల్లో రెండో విమానాశ్రయం!

- **విశాఖలోనూ అవకాశం**
- **ఏపీఐ ఛైర్మన్ గురుప్రసాద్**

సియోల్: పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ప్రధాన నగరాల్లో రెండో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని పౌరవిమానయాన శాఖ యోచిస్తోంది. విమానాశ్రయాల నిర్మాణానికి అవసరమైన భూమిని అట్టే పెట్టి ఉంచాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నట్లు భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ) ఛైర్మన్ గురుప్రసాద్ మొహాపాత్ర వెల్లడించారు. దేశంలో విమానయాన రంగం శరవేగంగా వృద్ధి చెందుతుండటం వల్ల ప్రధాన నగరాల్లో రెండో విమానాశ్రయం అవసరం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ ఏఏఐ దేశంలో 125 విమానాశ్రయాలను నిర్వహిస్తోంది. ఇందులో 11 అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నాయి. ఒక కొత్త విమానాశ్రయం నిర్మించాలంటే కనీసం 2000 ఎకరాల భూమి అవసరమని మొహాపాత్ర అన్నారు. నగరానికి సమీపంలో భూమి చూడాల్సిందిగా రాష్ట్రప్రభుత్వాలకు లేఖ రాశామని, ఆయ ప్రాంతాల్లో ఎత్తైన నిర్మాణాలు ఏర్పడకుండా నియంత్రణ విధించాల్సిందిగా కోరామని వెల్లడించారు. ఇప్పటికే ముంబయి, దిల్లీలో రెండో విమానాశ్రయం ఉండగా, త్వరలో విశాఖపట్నంలోనూ రెండోది ఏర్పాటు కానుందని తెలిపారు.. కోల్‌కతా, చెన్నై, పుణె వంటి ఇతర నగరాల్లో సైతం రెండో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని తెలిపారు. జెట్ ఎయిర్‌వేస్ కార్యకలాపాల నిలిపివేత వల్ల వివిధ విమానాశ్రయాల్లో దాదాపు 700 స్లాట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు.

రూ.50 కోట్ల వ్యాపారం ఉంటేనే ఇ-ఇన్‌వాయిస్!

- **20న జరిగే జీఎస్‌టీ మండలి సమావేశంలో ఖరారు**

దిల్లీ: బిజినెస్-టు-బిజినెస్ (బీ2బీ) విక్రయాలకు సంబంధించి, రూ.50 కోట్ల టర్నోవర్ ఉన్న సంస్థలే ఇ-ఇన్‌వాయిస్‌లు రూపొందించడానికి అవకాశం కల్పించేలా ఆర్థిక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈనెల 20న సమావేశం కానున్న వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) మండలి దీనిపై చర్చించి నిర్ణయం తీసుకోబోతోంది. దీన్ని అమల్లోకి తీసుకొస్తే, పన్ను ఎగవేతల్ని నిరోధించే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఇందులో భాగంగానే ప్రభుత్వం కేంద్రీకృత పోర్టల్ సిద్ధం చేస్తోంది. రూ.50 కోట్లు, అంతకంటే ఎక్కువ టర్నోవరు కలిగిన వ్యాపారులు దీనికి అనుసంధానం కావాల్సి ఉంటుంది. బీ2బీ విక్రయాలకు సంబంధించి ఆ సంస్థలు ఇ-ఇన్‌వాయిస్‌లు రూపొందించాల్సి ఉంటుంది. దీంతో ఇన్‌వాయిస్‌ల దుర్వినియోగం, జీఎస్‌టీ ఎగవేతల్ని నిరోధించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో జూన్ 20న జరిగే సమావేశంలో టర్నోవరు పరిమితిపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.50 కోట్ల కంటే ఎక్కువ టర్నోవరు కలిగిన వ్యాపారులు సుమారు 68,041 మంది ఉన్నారు. మొత్తం జీఎస్‌టీ వసూళ్లలో వీరి వాటా 66.6 శాతం ఉండటం విశేషం. కేంద్రీకృత పోర్టల్‌కు అనుసంధానమైన వ్యాపారులు ఇబిల్ ఇన్‌వాయిస్‌లను అప్‌లోడ్ చేసే పని తప్పుతుంది. అలాగే రిటర్నులు సమర్పించాల్సిన అవసరం లేదు.

రిలయన్స్- బీపీకి కేజీ బేసిన్ గ్యాస్ క్షేత్రం

- **ఓఎన్‌జీసీ, వేదాంతా చేతికి 9 చమురు, గ్యాస్ క్షేత్రాలు**

దిల్లీ: తాజా వేలంలో ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ, అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా సంస్థ చెరో 9 చమురు, సహజవాయువు (గ్యాస్) క్షేత్రాలు దక్కించుకోనున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రిటన్ భాగస్వామి బీపీ పీఎలీసీ సంస్థలు కేజీ బేసిన్ గ్యాస్ క్షేత్రాన్ని దక్కించుకున్నట్లు సమాచారం. 32 చమురు- గ్యాస్ అన్వేషణ క్షేత్రాల కోసం నిర్వహించిన వేలంలో వచ్చిన బిడ్‌ల మదింపు ప్రక్రియను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ పూర్తి చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మదించిన బిడ్‌ల ప్రకారం. . ఓఎన్‌జీసీ, వేదాంతాలు తొమ్మిది క్షేత్రాల్లో, ఆయిల్ ఇండియా 12 క్షేత్రాల్లో బిడ్లు దాఖలు చేశాయి. రిలయన్స్-బీపీ సంయుక్తంగా ఒక కేజీ బేసిన్ బ్లాకును పొందనున్నాయి. ప్రధాన మంత్రి మోదీ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాలు చూసే మంత్రివర్గ సంఘం (సీసీఈఏ) ఆమోదం లభించిన తర్వాత వేలంలో విజేతలను ప్రకటిస్తారని ఆయా వర్గాలు వెల్లడించాయి.

రిలయన్స్ పవర్ నష్టం రూ.3,558 కోట్లు

దిల్లీ: అనిల్ అంబానీ గ్రూపు సంస్థ రిలయన్స్ పవర్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో రూ.3,558.51 కోట్ల నికర నష్టాన్ని ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో సంస్థ రూ.189.21 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2018-19 పూర్తి ఆర్థిక సంతవ్సరానికి సంస్థ రూ.2,951.82 కోట్ల నికర నష్టాన్ని ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో రూ.840.46 కోట్ల నికర లాభం ఆర్జించింది. డిబెంచర్లను జారీ చేసి నిధుల్ని సమీకరించాలని కంపెనీ బోర్డు నిర్ణయించింది.

ముడిచమురు సానుకూలం

కమొడిటీస్ ఈ వారం

- **బంగారం, వెండి**

పసిడి ఆగస్టు కాంట్రాక్టు గతవారం రూ.32,207 స్థాయి వద్ద సానుకూలంగానే ప్రారంభమైనా, ఆ తర్వాత రూ.32,162 స్థాయికి దిగివచ్చింది. అనంతరం మళ్లీ పుంజుకుంది. అమెరికా ఉద్యోగ గణాంకాలు నిరాశపర్చడం కూడా పసిడి కాంట్రాక్టుకు సానుకూలత తెచ్చిపెట్టింది. దీంతో రూ.33,040 వద్ద గరిష్ఠాన్ని చేరింది. చివరకు 2.3% లాభంతో రూ.32,949 వద్ద ముగిసింది. సాంకేతికంగా ఈవారం కూడా పసిడి కాంట్రాక్టు సానుకూలంగా కనిపిస్తోంది. అయినప్పటికీ ప్రస్తుత స్థాయిలో వద్ద ఆచితూచి వ్యవహరించడమే మంచిది. ఫెడ్ వడ్డీ రేట్ల కోత సంకేతాలతో స్టాక్ మార్కెట్లు పుంజుకునే అవకాశం ఉండటమే ఇందుకు కారణం. అందువల్ల బలమైన నిరోధ శ్రేణిగా భావిస్తున్న 33,272- 33433 మధ్య ట్రేడర్లు లాభాలు స్వీకరించే అవకాశం ఉంది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని రూ.33,272 స్థాయి వరకు లాంగ్ పొజిషన్లు కొనసాగించొచ్చు. ఒకవేళ షార్ట్‌సెల్ పొజిషన్లు తీసుకోవాలంటే రూ.33,463 వరకు ఎదురుచూడాలి. వెండి సెప్టెంబరు కాంట్రాక్టు గతవారం రూ.37,022 వద్ద అరంభమై, రూ.36,900 స్థాయికి దిగివచ్చింది. అనంతరం తక్కువ స్థాయిల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించడంతో రూ.38,011 వద్ద వారం గరిష్ఠాన్ని చేరింది. చివరకు 2.07% లాభంతో రూ.37,785 వద్ద ముగిసింది. ఈవారం రూ.37,344 స్థాయికి కాంట్రాక్టు దిగివచ్చే అవకాశం ఉంది. అయినప్పటికీ ధర తగ్గినప్పుడల్లా కొనుగోలు చేసే వ్యూహాన్ని అనుసరించడం మంచిది. వచ్చే రెండు వారాలు కూడా రూ.38,410 లక్ష్యంతో ఇదే వ్యూహాన్ని కొనసాగించొచ్చు. అలాగే లాంగ్ పొజిషన్లున్న వాళ్లు రూ.37,344 స్థాయికి దిగివచ్చినప్పుడు మరికొన్ని జతచేసుకోవడం మంచిది.

- **ప్రాథమిక లోహాలు**

రాగి జూన్ కాంట్రాక్టు గత ఐదు వారాలుగా నష్టాల్లోనే ముగుస్తూ వస్తోంది. అయితే గత వారం రూ.399.55 వద్ద మద్దతు లభించడం సానుకూలాంశం. సాంకేతికంగా కూడా కాంట్రాక్టు మోతాదుకు మించి అమ్మకాల ఒత్తిడికి లోనైనట్లు కనిపిస్తోంది. దీనిస్థాయి దర తగ్గినప్పుడల్లా కొనుగోలు చేసే వ్యూహంతో ముందుకెళ్లొచ్చు. రూ.406.90 కంటే ఎగువన ట్రేడయితే సానుకూలంగా కదలాడొచ్చు లేకుంటే రూ.398.10 వరకు దిద్దుబాటు అయ్యే అవకాశం ఉంది. సీసం జూన్ కాంట్రాక్టు ఈవారం రూ.147 దిగువన చలిస్తే రూ.145 స్థాయి వరకు పడిపోవచ్చు. ఒకవేళ రూ.152 కంటే పైన ట్రేడయితే మరింత పైకి వెళ్లే అవకాశం ఉంటుంది. జింక్ జూన్ కాంట్రాక్టు ఈ రోజు రూ.203 కంటే కింద ప్రారంభమైతే కొనుగోళ్లకు మొగ్గు చూపొచ్చు. ఈ స్థాయి కంటే దిగువన ముగిస్తే గత వారం కనిష్ఠ స్థాయికి పడిపోవచ్చు. అందువల్ల సోమవారం ప్రారంభ, ముగింపు స్థాయిలపై ఓ కన్నేసి ఉంచడం మంచిది. అలాగే రూ.196 దిగువన ట్రేడ్ కాకుంటే రూ.194.35 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకుని స్వల్ప, మధ్యకాలానికి కొనుగోలు చేయొచ్చు. అల్యూమినియం జూన్ కాంట్రాక్టు మోతాదుకు మించి అమ్మకాల ఒత్తిడికి లోనైనప్పటికీ, దిద్దుబాటు కొనసాగే అవకాశం ఉంది. నేడు రూ.141.75 దిగువన ట్రేడయితే రూ.139.35 వరకు పడిపోయే అవకాశం ఉంది. ఒకవేళ ఈ రోజు రూ.144.75 స్థాయిని నిలబెట్టుకుంటే, రూ.146.70, రూ.149.15 వరకు వెళ్లే అవకాశం ఉంటుంది. నికెల్ జూన్ కాంట్రాక్టు ఈవారం కూడా బలహీనంగానే కనిపిస్తోంది. రూ.871 ఎగువన నిలదొక్కుకోకుంటే రూ.846, రూ.834 స్థాయిల వరకు దిగేవచ్చే అవకాశం ఉంది.

- **ఇంధన రంగం**

ముడి చమురు జూన్ కాంట్రాక్టు ఈవారం సానుకూలంగా కనిపిస్తోంది. రూ.3,606 దిగువన స్టాప్‌లాస్ పెట్టుకుని లాంగ్ పొజిషన్లు తీసుకోవచ్చు. సహజ వాయువు జూన్ కాంట్రాక్టు ఈవారం రూ.159.85 దిగువకు వస్తే, తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనుకావచ్చు. రూ.153.45 స్థాయి వరకు పడిపోయే అవకాశం ఉంటుంది. ముడి పామోలిన్ నూనె (సీపీఓ) ఈవారం రూ.505.25 దిగువన చలిస్తే ప్రతికూల ధోరణిలోకి వెళ్లొచ్చు. అప్పుడు రూ.500 వరకు షార్

బెంగాల్ భగ భగ

- ఘర్షణల్లో బలైన ముగ్గురి మృతదేహాలు లభ్యం
- 'గల్లంతైన' వారి కోసం పోలీసుల గాలింపు
- శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్రం విఫలమైందన్న కేంద్రం

కోల్‌కతాలో భాజపా నిరసనలో ఆ పార్టీ కార్యకర్తను అడ్డుకుంటున్న పోలీసు

కోల్‌కత: పశ్చిమ బెంగాల్‌లో భాజపా, తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణలు చెలరేగిన ఉత్తర 24 పరగణాల జిల్లా సందేశ్‌ఖాలీలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ హింసపై ఇరు పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. శనివారం జరిగిన అల్లర్లలో చనిపోయిన ముగ్గురి మృతదేహాలు వెలుగు చూశాయి. అనేక మంది 'గల్లంతైనట్లు రెండు పార్టీలు ఆరోపిస్తున్నాయి. తమ పార్టీకి చెందిన ఇద్దరి మృతదేహాలను బాసిర్‌హాట్ నుంచి కోల్‌కతాకు తరలించేందుకు భాజపా చేసిన ప్రయత్నాలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. గ్రామంలో భాజపా జెండాల తొలగింపు వ్యవహారంపై శనివారం అల్లర్లు చెలరేగాయి. తమ మద్దతుదారులు అయిదుగురు ప్రాణాలు కోల్పోయారని భాజపా, తమ కార్యకర్తలు ముగ్గురు చనిపోయారని తృణమూల్ ఆరోపించాయి.

తమ కార్యకర్తల మృతదేహాలను కోల్‌కతాలోని ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్లాలని భాజపా నేతలు భావించారు. రాష్ట్ర హైవేపై వాహనాలను అడ్డుగా పెట్టి, ఈ ప్రయత్నాన్ని పోలీసులు నిలువరించారు. ఘర్షణలకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కారకురాలని, ఆమె విద్వేషాలను రెచ్చగొడుతున్నారని భాజపా నేత ముకుల్ రాయ్ ఆరోపించారు. ఒక ఊరేగింపు నేపథ్యంలో తృణమూల్ కార్యకర్తలపై భాజపా కార్యకర్తలు దాడి చేశారని రాష్ట్ర మంత్రి జ్యోతిప్రియా మాలిక్ ఆరోపించారు. మాలిక్ నేతృత్వంలో పలువురు రాష్ట్ర మంత్రుల బృందం గ్రామాన్ని సందర్శించింది. మరోవైపు రాష్ట్రంలో సోమవారం 12 గంటల పాటు బంద్‌కు భాజపా పిలుపునిచ్చింది. ఈ నెల 12న కోల్‌కతాలో నిరసన ప్రదర్శన కూడా నిర్వహించనున్నట్లు తెలిపింది.

పశ్చిమ బెంగాల్‌లో హింసపై కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఘర్షణలు ఆగకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమంది. శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర హోంశాఖ లేఖ రాసింది. కాగా, రాష్ట్రంలో పరిస్థితి అదుపులోనే ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బదులిచ్చారు.

మరోవైపు ప్రధాని మోదీని దిల్లీలో కలుస్తానని బెంగాల్ గవర్నర్ త్రిపాఠి పేర్కొన్నారు. ఎన్నికల విజయానికి అభినందించేందుకే వెళ్తున్నానని అన్నారు. రాష్ట్రంలో హింసపై నివేదిక ఇచ్చేందుకు తాను వెళ్తున్నట్లు వచ్చిన కథనాలను ఖండించారు.

మమత కోటపై భాజపా గురి

- 250 స్థానాల్లో గెలుపే లక్ష్యం
- 2021 ఎన్నికలకు కసరత్తు

కోల్‌కత: పశ్చిమ బెంగాల్‌లో పాగా వేయడానికి భాజపా అప్పుడే పావులు కదుపుతోంది. 2021లో జరిగే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం తృణమూల్ కాంగ్రెస్ నేతలను ఆకర్షించడం, క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్ఠపరచడం అన్న వ్యూహాలను అమలు చేయనుంది. ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లో మొత్తం 42 స్థానాల్లో భాజపా 18 చోట్ల గెలుపొందింది. 40.5 శాతం ఓట్లు పొందింది. అసెంబ్లీలో కేవలం ఆరు స్థానాలే గెల్చుకుంది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మొత్తం 294 స్థానాలు ఉండగా, కనీసం 250 సీట్లు పొందాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్నామని భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జి కైలాశ్ విజయ్‌వర్గియా తెలిపారు. విజయం కోసం ఓ క్రమపద్ధతిలో వ్యూహాన్ని రూపొందించారు. ఆ పార్టీ వ్యూహకర్తలు తెలిపిన సమాచారం ప్రకారం... లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు ఆధారంగా మొత్తం నియోజకవర్గాలను ఎ, బి, సి, డిగా వర్గీకరించారు. పార్టీ మొదటి స్థానంలో ఉన్న నియోజకవర్గాలు 'ఎ' వర్గంలోకి వస్తాయి. ఇలాంటివి 130 వరకు ఉన్నాయి. ద్వితీయ స్థానంలో ఉన్న నియోజకవర్గాలు 65 వరకు ఉన్నాయి. వీటిని 'బి' వర్గం కింద చేర్చారు. రెండో స్థానంలో ఉన్నా ఓట్లు తక్కువగా వచ్చిన నియోజకవర్గాలను 'సి' కింద, మూడో స్థానం వచ్చిన వాటిని 'డి' వర్గం కింద గుర్తించారు. ఎ, బి, సి కేటగిరీల నియోజకవర్గాలపై అధిక దృష్టిని కేటాయించనున్నారు. నియోజకవర్గం సమస్యలు తెలుసుకొని, అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కుంటుపడిన విషయాన్ని ప్రముఖంగా ప్రచారం చేయనున్నారు. తృణమూల్ కాంగ్రెస్ అనుసరించిన వ్యతిరేక ధోరణుల కారణంగానే సింగూర్ నుంచి టాటా మోటార్స్ ప్రాజెక్టు తరలిపోయిందంటూ ప్రముఖంగా ప్రచారం చేయనున్నారు. దాంతో పాటుగా సరిహద్దు జిల్లాల్లో అక్రమ వలసలపై ప్రచారం చేసి, జాతీయ పౌరుల పట్టిక ప్రాధాన్యాన్ని వివరించనున్నారు.

తృణమూల్ కాంగ్రెస్ నాయకులను చేర్చుకునే విషయంలో ఆచితూచి వ్యవహరించనున్నారు. ఆ నాయకులకు ప్రజల్లో ఉన్న పలుకుబడి, పార్టీని నడిపే తీరు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. ఇటీవల తృణమూల్ ఎమ్మెల్యే మనిరుల్ ఇస్లాంను తీసుకోవడంపై నిరసనలు వ్యక్తమవడంతో ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోనున్నారు. తృణమూల్ బెంగాలీ ఆత్మగౌరవ నినాదాన్ని ఎత్తుకోవడంతో, దానికి పోటీగా భాజపా 'బెంగాలీల కోసం' అంటూ ప్రచారం చేయనుంది. పారిశ్రామికీకరణ, ఉద్యోగాల కల్పనే ఈ నినాదంలో అంతర్భాగాలుగా ఉండనున్నాయి. పార్టీని పటిష్ఠపరచడంలో భాగంగా వివిధ స్థాయిల కమిటీల్లో సమూలంగా మార్పులు చేయనున్నారు. ఇంతవరకు నామమాత్రంగా కమిటీలను నియమించామని, ఇకపై సమర్థులతో ఏర్పాటు చేస్తామని వ్యూహకర్తలు తెలిపారు. కొత్త కమిటీల్లో పాత నాయకులకూ తగు స్థానం కల్పిస్తామని వివరించారు.

9 రోజులకు 45 శాతం లోటు

వర్షపాతంపై వాతావరణశాఖ లెక్క

దిల్లీ: ఈ ఏడాది దేశంలోకి రుతుపవనాల రాక ఆలస్యం కావడం వల్ల జూన్‌లో మొదటి తొమ్మిది రోజులకు 45% లోటు వర్షపాతం నమోదైంది. సాధారణంగా కేరళకు జూన్ 1 నాటికి వచ్చే నైరుతి రుతుపవనాలు ఈసారి వారం ఆలస్యంగా 8న ప్రవేశించాయి. ఈ క్రమంలో దేశంలో ఈపాటికి కురవాల్సిన సాధారణ వర్షపాతం 32.4 మిల్లీమీటర్లు కాగా 17.7 మిల్లీమీటర్లే కురిసింది. ఆదివారం నాటికి 45% లోటు నమోదైంది. రుతుపవనాల మందగమనం, పసిఫిక్ మహాసముద్రంలో జలాలు వేడెక్కడంతో సంబంధం గల ఎల్‌నినో కారణంగా ఈ నెల వర్షపాతం లోటు ఎక్కువగా ఉండవచ్చు. ప్రస్తుతం అరేబియా సముద్రంలో గల తుపాను ఆవర్తన పరిస్థితుల కారణంగా రుతుపవనాల పురోగతి వచ్చే కొద్దిరోజుల పాటు మందగమనంలో ఉంటుందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది.

కూర్చుని తింటే రుచికరం!

వాషింగ్టన్: చేత్తో కంచం పట్టుకుని నిలబడి తినేకంటే చక్కగా కూర్చుని తింటే ఆహారం రుచికరంగా ఉంటుందట. కొద్ది నిమిషాలు నిలబడి ఉంటే శారీరక శ్రమ ఎక్కువై.. నాలుక మీద ఉండే రుచిమొగ్గలు సున్నితత్వం కోల్పోయి రుచి తెలియదని ఓ పరిశోధనలో తేలింది. దక్షిణ ఫ్లోరిడా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేసే దీపాయన్ బిశ్వాస్ నేతృత్వంలో ఈ పరిశోధన జరిగింది. భూమ్యాకర్షణ శక్తి రక్తాన్ని శరీరం లోని దిగువ భాగాలకు లాగుతుందని, దానివల్ల పై భాగాలకు రక్తాన్ని సరఫరా చేయడం గుండెకు కష్టమవుతుందని చెప్పారు. ఫలితంగా గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. దీనివల్ల హైపోథాలమిక్- పిట్యుటరీ అడ్రినల్ యాక్సిస్ ఉత్తేజితమై.. కార్టిసోల్ అనే ఒత్రిడి హార్మోన్ గాఢత పెరుగుతుంది. ఈ గొలుసుకట్టు చర్యల వల్ల ఇంద్రియ సున్నితత్వం తగ్గి ఆహారం, పానీయాల రుచి గుర్తుపట్టే సామర్థ్యం తగ్గుతుంది. ఈ విషయం తెలుసుకోడానికి ఒక రకం చిప్ రుచి ఎలా ఉండో చెప్పాలని 350 మందిని అడిగి.. వారిలో కొందరిని నిలబెట్టి, మరికొందరిని కూర్చోబెట్టినట్లు బిశ్వాస్ తెలిపారు. కుర్చీలో కూర్చున్నవారు అది బాగుందని చెబితే, నిలబడిన వారు మాత్రం అంత గొప్పగా లేదన్నారట! ఆ తర్వాత ప్రముఖ రెస్టారెంటులో కాల్చిన బ్రౌనీస్ ఇచ్చారు. వాటిని కూడా కూర్చుని తిన్నవారే బాగున్నాయని చెప్పారు. వాటినే మరింత ఉప్పు కలిపి రుచి పాడుచేసి ఇచ్చినప్పుడు.. నిలబడి తిన్నవారు బాగానే ఉన్నాయని చెబితే కూర్చుని తిన్నవారు ఉప్పు ఎక్కువైందని గుర్తించారు.

హెలికాప్టర్ కూల్చివేత కేసులో కఠిన చర్యలు!

దిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని బడగామ్‌లో భారత వైమానిక దళానికి చెందిన ఒక హెలికాప్టర్‌ను పొరపాటున మన క్షిపణి వ్యవస్థ నేలకూల్చిన ఘటనలో ఇద్దరు వాయుసేన అధికారులపై కఠినచర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధమైంది. ఆరుగురు సిబ్బంది మరణానికి దారితీసిన ఈ ఘటనలో బాధ్యులపై 'కోర్ట్ మార్షల్' చేపట్టాలని విచారణ కమిటీ సిఫార్సు చేసింది.

భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్ తిలకించిన మాల్యా

లండన్: పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడు, కింగ్‌ఫిషర్ విమానయాన సంస్థ మాజీ అధిపతి విజయ్ మాల్యా ఆదివారం లండన్‌లోని ఓవల్ మైదానానికి వచ్చారు. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌ను ప్రేక్షకులతో కలిసి తిలకించారు. మ్యాచ్ చూడడానికి వచ్చానంటూ స్టేడియం లోపలికి వెళుతూ మాల్యా వ్యాఖ్యానించారు. విలేకరులు పలు ప్రశ్నలు సంధించినా ఆయన నుంచి ఎలాంటి సమాధానం వెలువడలేదు.

ఎనిమిదేళ్ల బాలికపై హత్యాచారం

భోపాల్: ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం చేసి, చంపేసిన మాతుకమిది. భోపాల్‌లోని కమలానగర్‌లో ఈ దారుణం జరిగింది. బాలిక పొరుగున ఉండే విష్ణు మొహరే (25) ఈ మాతుకానికి పాల్పడ్డారని పోలీసులు చెప్పారు. శనివారం రాత్రి 8 గంటలకు గుట్కా కొనడానికి ఇంటి నుంచి వెళ్లిన బాలిక తిరిగిరాలేదు. కంగారుపడిన కుటుంబసభ్యులు స్థానికంగా వెదికారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాలిక బంధువు ఆరోపించారు. పైగా ఎవరితోనే లేచి పోయి ఉంటుందన్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు బాలిక మృతదేహం మురుగుకాలవ దగ్గర దొరికింది. నిర్లక్ష్యంగా వ్యవహరించినందున ఆరుగురు పోలీసులను సస్పెండ్ చేశారు.

బాలిక అపహరణ.. అత్యాచారం, హత్య

లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని హమీర్‌పుర్ జిల్లాలో ఇంటి వెలుపల తల్లి పక్కన నిద్రపోతున్న పదేళ్ల దళిత బాలికను అపహరించిన దుండగులు.. ఆమెను శ్మశానానికి తీసుకెళ్లి అత్యాచారం చేశారు. చంపేసి పొదల్లో పడేశారు. అరుగుర్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు.

మధ్యప్రదేశ్‌లో రాజస్థాన్ యువతిపై..

కోటా: రాజస్థాన్‌కు చెందిన గిరిజన యువతిపై మధ్యప్రదేశ్‌లో అత్యాచారం చేసి, విషప్రయోగంతో ఆమె మరణానికి కారణమయ్యాడో యువకుడు. రాజస్థాన్‌లోని నలుగురు గిరిజన మహిళలు మధ్యప్రదేశ్‌లోని గుణ వెళ్లారు. వారిని ఇద్దరు యువకులు అటవీ ప్రాంతానికి తీసుకెళ్లగా ఒకరిపై అత్యాచారం జరిగిందని పోలీసులు చెప్పారు. తర్వాత వారు మహిళలను రుతియాయి రైల్వేస్టేషన్ వద్ద దిగబెట్టారు. మహిళలు రైల్లో శనివారం ఉదయానికి బరన్‌కు చేరుకున్నారు. విషప్రయోగం వల్ల అపస్మారక స్థితిలో ఉన్న బాధితురాల్ని బరన్ ఆసుపత్రిలో చేర్చించగా, శనివారం చనిపోయింది.

యూపీలో దళిత బాలికపై..

గోరఖ్‌పుర్: ఉత్తర్‌ప్రదేశ్‌లో దళిత బాలికపై ఆరుగురు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితుల్లో నలుగురిని ఇప్పటికే అరెస్టు చేశామని మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. మురుగుకాలవ నిర్మాణం విషయంలో బాధిత బాలిక కుటుంబంతో నిందితులకు గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో వారంతా బాలికను లాక్కొచ్చి అత్యాచారానికి పాల్పడ్డారు.

అత్యాచారాలు పలు రకాలు: యూపీ మంత్రి

లఖ్‌నవూ: అత్యాచారాలు పలు రకాలంటూ ఉత్తర్‌ప్రదేశ్ మంత్రి ఒకరు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో జలవనరులు, అటవీ, పర్యావరణ శాఖ సహాయమంత్రి (స్వతంత్ర హోదా) ఉపేంద్ర తివారీ అదివారం మీడియాతో మాట్లాడుతూ 'అత్యాచారాలు వేర్వేరుగా ఉంటాయి. ఎవరైనా బాలిక మీద జరిగితే... దాన్ని అత్యాచారం అని నమ్మగలం. కానీ అప్పుడప్పుడు 30-35 ఏళ్ల వయసున్న వివాహితల మీద అత్యాచారాలు జరిగాయంటే అవి వేరే రకం' అన్నారు. కొంత మంది మధ్య సంబంధం ఉంటుందని, కొన్నేళ్లకు తర్వాత మాత్రం తాము అత్యాచారానికి గురైనట్లు కొంత మంది ఆరోపిస్తారని అన్నారు.

ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

- కలిసికట్టుగా ఎదుర్కొందాం
- శ్రీలంకకు ప్రధాని మోదీ పిలుపు

కొలంబో, మాలే

ఉగ్రవాదంతో భారత్, శ్రీలంక ఉభయ దేశాలకూ ముప్పు ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దీనిని ఉమ్మడిగా ఎదుర్కోవలసి ఉందని పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీలంక రాజధాని కొలంబోలో పర్యటించిన ఆయన ఆ దేశ అధ్యక్షుడు మైత్రీపాల సిరిసేనతో చర్చలు జరిపారు. ఏప్రిల్‌లో చర్చలపై ఉగ్రవాదుల దాడులు జరిగిన అనంతరం శ్రీలంకను సందర్శించిన తొలి విదేశీ నేత మోదీయే కావడం గమనార్హం. పిరికిపంద చర్యలు శ్రీలంకను ఏమీ చేయలేవని మోదీ అన్నారు. అభివృద్ధిలో భాగస్వామిగా ఉంటామని తెలిపారు. ఉగ్రవాదుల దాడికి గురయిన సెయింట్ అంటోని చర్చిని సందర్శించి బాధితులకు నివాళులు అర్పించారు. ముందుగా నిర్ణయించిన పర్యటన ప్రణాళికలో లేనప్పటికీ, ఈ చర్చికి వెళ్లడం గమనార్హం. ప్రధాని రణిల్ విక్రమసింఘే, ప్రతిపక్ష నేత మహింద రాజపక్షతోనూ చర్చలు జరిపారు. ఆర్.సంపతన్ ఆధ్వర్యంలో తమిళ జాతీయ కూటమి నాయకులు మోదీని కలిసి రెండోసారి విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు.

శ్రీలంకలో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. గౌరవ వందనం స్వీకరిస్తున్న సమయంలో చినుకులు పడడంతో అధ్యక్షుడు సిరిసేన స్వయంగా గొడుగుపట్టారు. తెల్లటేకుతో చేసిన ధ్యాన ముద్రలో ఉన్న సమాధిబుద్ధ విగ్రహాన్ని బహూకరించారు. దీన్ని చెక్క దానికే రెండేళ్లు పట్టింది.

కొలంబోలో ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరిస్తున్న సమయంలో చినుకులు పడడంతో గొడుగుపట్టిన శ్రీలంక అధ్యక్షుడు సిరిసేన

భారత ప్రతిష్ఠ పెరుగుతోంది

శ్రీలంకలోని భారత సంతతి ప్రజలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తూ విదేశాల్లో దేశ ప్రతిష్ఠ పెరుగుతోందని అన్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న భారతీయులు కఠోర శ్రమ ద్వారా దేశానికి పేరు తెస్తున్నారని ప్రశంసించారు. మాల్దీవుల రాజధాని మాలేలో ఆదివారం రెండో రోజున మోదీ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉపాధ్యక్షుడు ఫైసల్ నస్యాం, మాజీ అధ్యక్షులు మౌమూన్ అబ్దుల్ గయూమ్, మొహమెద్ నషీద్‌లతో చర్చలు జరిపారు. మాలేలోని 'హుకురు మిస్కీ' (శుక్రవారం మసీదు) పునరుద్ధరణకు భారతీయ పురావస్తు విభాగం ద్వారా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. 1658లో పగడాల రాళ్లతో దీన్ని నిర్మించారు. పగడాల రాళ్లతో నిర్మించిన మసీదు ప్రపంచంలో మరొకటి లేదని మోదీ ప్రశంసించారు.

విమానానికి అనుమతి ఇవ్వాలని పాక్‌కు వినతి

దిల్లీ: మోదీ ప్రయాణించనున్న విమానం పాక్ గగనతలం మీదుగా వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని ఆ దేశానికి భారత ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో ఈ నెల 13, 14 తేదీల్లో జరగనున్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనాల్సి ఉంది. పాకిస్థాన్‌లో మొత్తం 11 వైమానిక మార్గాలు ఉండగా, బాలాకోట్ దాడులు జరిగిన తరువాత దక్షిణ ప్రాంతంలోని కేవలం రెండు మార్గాలను తెరచి, మిగిలినవాటిని మూసివేసింది. గత ఫిబ్రవరి 26 నుంచి భారతదేశ విమానాలను రానీయడం లేదు. మూసి ఉంచిన ఒక మార్గంలో ప్రధాని విమానం వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరినట్టు అధికారులు తెలిపారు.

బిహార్‌లోనే భాయీ భాయీ

రాష్ట్రం వెలుపల ఎన్డీయేలో భాగం కాదు: జేడీయూ

పట్నా: బిహార్ వెలుపల ఎన్డీయే కూటమిలో తాము భాగస్వామ్య పక్షంగా ఉండబోమని నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్ సహా 4 రాష్ట్రాల్లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటించింది. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఎన్డీయే పతాకం కిందే బరిలో దిగుతామని వెల్లడించింది. నీతీశ్ నేతృత్వంలో జేడీయూ జాతీయ కార్యవర్గం పట్నాలో ఆదివారం సమావేశమైంది. పార్టీ భవిష్యత్ కార్యాచరణ సహా పలు అంశాలపై చర్చించింది. అనంతరం సమావేశ వివరాలను పార్టీ సీనియర్ నేత కె.సి.త్యాగి మీడియాకు వెల్లడించారు. బిహార్ బయట ఎన్డీయేలో తాము భాగం కాదని ఆయన తెలిపారు. దిల్లీ, హరియాణా, ఝార్ఖండ్, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామన్నారు. జేడీయూని విస్తరించి, 2020 కల్లా గుర్తింపు పొందిన జాతీయపార్టీగా అవతరించజేసే ప్రణాళికల్లో భాగంగానే ఒంటరి పోరుకు నిర్ణయించినట్లు చెప్పారు. కేంద్రంలో ఎన్డీయేలో తాము భాగమేనని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ కూటమిలో భాగస్వామ్య పక్షంగానే పోటీ చేస్తామని తేల్చిచెప్పారు. అయినా ఆదికరణం-370 వంటి అంశాల్లో తమ పార్టీ వైఖరి మారదని త్యాగి పేర్కొన్నారు. ఈ అదికరణాన్ని రద్దు చేయాలని భాజపా నిర్ణయించి, ఆమలు దిశగా ముందుకెళ్తే.. దాన్ని వ్యతిరేకిస్తామన్నారు. జేడీయూ ప్రస్తుతం బిహార్, అరుణాచల్ ప్రదేశ్‌లో గుర్తింపుపొందిన పార్టీగా ఉంది.

చిన్ననాటి నర్సు చెంతకు..

- కేరళ పర్యటనలో రాహుల్ మధుర స్మృతి
- పరవశించిన రాజమ్మ

తిరువంబడి: కేరళలో రాజమ్మ వావతిల్ (72) ఇంటికి ఆదివారం ఓ ప్రత్యేక అతిథి వెళ్లారు. 49 ఏళ్ల క్రితం ఆమె దిల్లీలో నర్సుగా పనిచేస్తున్నప్పుడు అక్కడ పుట్టిన రాహుల్ గాంధీని ఆమే తొలిసారి తన చేతుల్లోకి ఎత్తుకున్నారు. కేరళ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ ఆదివారం రాజమ్మ ఇంటికి వెళ్లి, ఆమెను ఆప్యాయంగా హత్తుకున్నారు. తన చేతులలో ఒదిగిన చిన్నారి పిల్లవాడు ఇంత ఎత్తు ఎదిగి తమ లోక్‌సభ స్థానానికి ప్రజాప్రతినిధిగా రావడంతో ఆమె మురిసిపోయారు. దిల్లీలోని హోలీ ఫ్యామిలీ ఆసుపత్రిలో 1970 జూన్ 19న రాహుల్ పుట్టారు. అప్పటికి రాజమ్మ అక్కడ నర్సుగా శిక్షణలో ఉన్నారు. రాహుల్‌గాంధీ తిరిగి వెళ్లేటపుడు ఆమె పనస చిప్స్, కొన్ని మిఠాయిలను ఆయనకు ఇచ్చారు. రాహుల్ పుట్టే సమయానికి ఆయన తండ్రి రాజీవ్, బాబాయ్ సంజయ్ గాంధీ బయట వేచి ఉన్నారని రాజమ్మ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడి పొరసత్వం గురించి వివాదం చెలరేగిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

మోదీ చూపించేది నవతి ప్రేమ

కేరళ కూడా తనకు వారణాసిలాగే ఇష్టమైన ప్రాంతమన్న ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ద్యుయబట్టారు. భాజపాయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై ఆయన సవతి ప్రేమ చూపుతున్నారని, ఆయన నుంచి తాము ఎలాంటి సహకారం ఆశించడం లేదని చెప్పారు. తనను వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఎన్నుకున్నందుకు ఓటర్లకు రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. కోజికోడ్ జిల్లా ఎంగపుళ వద్ద చివరిరోజు పర్యటనలో ఆయన మాట్లాడారు. శనివారం గురువాయూర్‌లో మోదీ చేసిన ప్రసంగాన్ని రాహుల్ ద్యుయబట్టారు. కాంగ్రెస్, వామపక్షాల మధ్య సైద్ధాంతిక విభేదాలున్నా.. వాటిని పక్కన పెట్టి వయనాడ్ అభివృద్ధికి కలిసి పనిచేస్తామన్నారు. కానీ అలాంటి సహకారం ప్రధానమంత్రి వైపు నుంచి రావడం లేదని చెప్పారు. నాగ్‌పుర్ (ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం) పాలనలోకి వెళ్లకుండా తాను తప్పక పోరాడుతానని స్పష్టం చేశారు. ఏడో తేదీన వయనాడ్‌కు వచ్చిన రాహుల్ గాంధీ వయనాడ్, మళప్పురం, కోజికోడ్ జిల్లాల్లో 10 రోడ్‌షోలు నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం దిల్లీకి బయల్దేరి వెళ్లారు.

మమతతో కలిసి పనిచేసేందుకు ప్రశాంత్ కిశోర్‌కు అనుమతి?

పట్నా: తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి ఎన్నికల వ్యూహరచనలో తోడ్పడేలా తమ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ కుదుర్చుకున్న ఒప్పందానికి జేడీయూ అధినేత, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఆమోద ముద్ర వేసినట్లే కనిపిస్తోంది. ఈ ఒప్పందంపై జేడీయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో ప్రశాంత్ కిశోర్ వివరణ ఇస్తారని విస్తృతంగా ప్రచారం జరిగినప్పటికీ అలాంటిదేమీ చోటుచేసుకోలేదు. పట్నాలో ఆదివారం జరిగిన ఈ సమావేశంలో నీతీశ్ పక్కనే ప్రశాంత్ కూర్చున్నారు. మమతతో ఒప్పందం ప్రస్తావనే రాలేదు. జాతీయ కార్యవర్గ సమావేశానికి ముందు నీతీశ్, ప్రశాంత్ గంటపాటు ఏకాంతంగా భేటీ అయ్యారు. ఆ సమావేశం వివరాలు బయటకు రాలేదు. అయితే, బాజపా-జేడీయూ మధ్య ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మమతకు ఎన్నికల వ్యూహరచనలో సహాయం చేసేందుకు ప్రశాంత్ కిశోర్‌ను నీతీశ్ అనుమతించారన్న ఊహాగానాలు వెలువడుతున్నాయి. పార్టీ సీనియర్ నేత కె.సి.త్యాగి విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని 'ఐ-ప్యాక్' సంస్థ జేడీయూలో భాగం కాదన్నారు.

బావితరాలకు హెచ్చరిక!

చెన్నైలోని పల్లవరం మున్సిపాలిటీ పరిధిలోని ఈశ్వరీ నగర్‌లో నీటి ఎద్దడికి సజీవ తార్కాణాలే ఈ చిత్రాలు. ఇక్కడి 110 కుటుంబాలకు ఈ బావి నీరే ఆధారం. అందులోని నీరు అంతంత మాత్రమే. నీరు తోడుకునేందుకు ఉన్న గిలకలు 11. దీంతో ఆ కుటుంబాలలోని వారంతా 'డ్రా' తీసుకుని వంతుల వారీగా నీరు తోడుకుంటున్నారు. డ్రాలో వచ్చిన వరుస సంఖ్యల ఆధారంగా ఆయా సమయాల్లో నీరు తోడుకునేందుకు స్థానికులను బావి వద్దకు అనుమతిస్తారు. ఒకొక్కరు నాలుగు బిందెల నీళ్లే తోడుకోవాలి. అయితే ఉదయాన్నే డ్రా వచ్చిన వారికి పుష్కలంగా నీరు ఉండడం వల్ల నాలుగు బిందెలు త్వరగానే నిండుతాయి. అదే మధ్యాహ్నం లేదా సాయంత్రం సమయాల్లో నాలుగు బిందెలు నిండడానికి నానా తంటాలు పడాల్సిందే.

సుఖోయ్‌లకు బ్రహ్మోస్ అనుసంధానం వేగవంతం

- కేంద్రం వ్యూహాత్మక నిర్ణయం
- పాక్ మీద పైచేయి సాధించేందుకే

దిల్లీ: బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధవిమానాలకు అనుసంధానించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. అత్యంత గోప్యంగా సాగుతున్న ఈ ప్రాజెక్టును హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్), బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థలు నిర్వహిస్తున్నాయి.

పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో ఉగ్రవాద స్థావరంపై భారత వైమానిక దళం చేసిన దాడి, అనంతరం ప్రతీకార దాడికి పాక్ వైమానిక దళం చేసిన ప్రయత్నంపై ప్రభుత్వం సమీక్ష జరిపిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద మెరుగైన గగనతల రక్షణ వ్యవస్థ, దాడి సామర్థ్యం ఉంటే ప్రతీకార దాడికి పొరుగు దేశం సాహసించి ఉండేది కాదన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో వైమానిక దళ పోరాట సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టింది. సుఖోయ్‌కు బ్రహ్మోస్‌ను అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయడం

శభాష్ విరాట్!

భారత కెప్టెన్ విరాట్ కోహ్లి ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో గొప్ప పరిణతి చూపించి క్రికెట్ ప్రేమికుల మనసు గెలిచాడు. బాల్ టాంపరింగ్ ఉదంతం కారణంగా ఏడాది నిషేధం ఎదుర్కొన్న స్టీవ్ స్మిత్‌ను కించపరిచేలా నినాదాలు చేస్తున్న భారత అభిమానుల్ని అతను మందలించాడు. కోహ్లి క్రీజులో ఉన్న సమయంలో.. బౌండరీకి సమీపంలో ఫీల్డింగ్ చేస్తున్న స్మిత్‌ను ఉద్దేశించి భారత అభిమానులు 'మోసగాడు' అని అరిచారు. ఇది గమనించిన కోహ్లి ఓవర్ మధ్యలో ఆ అభిమానుల వైపు చూస్తూ.. స్మిత్‌ను విమర్శించడం మాని అభినందించండన్నట్లు సంకేతమిచ్చాడు. దీంతో స్మిత్ వ్యతిరేక నినాదాలు ఆగిపోయాయి. ఇది గమనించిన స్మిత్.. అభినందనపూర్వకంగా కోహ్లితో చేయి కలిపాడు.

> ఇది సమష్టి విజయం. స్వదేశంలో ఆస్ట్రేలియాతో సిరీస్ ఓడిపోయాం. మేమంటో నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని భావించాం. ఆ పట్టుదలతోనే మ్యాచ్ ఆడి గెలిచాం.
>
> – విరాట్ కోహ్లి

చాంపియన్

'ముద్ర' చెలిపేసిన ధోని

తన వికెట్ కీపింగ్ గ్లోవ్స్‌పై సైనిక చిహ్నం 'బలిదాన్'ను వేసుకోవడంపై వివాదం తలెత్తిన నేపథ్యంలో ధోని.. దాన్ని తీసేశాడు. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో ధోని గ్లోవ్స్‌పై ఈ చిహ్నం ఉండటంపై ఐసీసీ అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీన్ని కొనసాగనివ్వాలని బీసీసీఐ చేసిన విజ్ఞప్తిని కూడా తిరస్కరించింది. దీంతో ఆస్ట్రేలియా మ్యాచ్‌కు ఆ చిహ్నాలు లేని గ్లోవ్స్‌నే ధోని ధరించాడు. ఐతే స్టేడియంలో అభిమానులు మాత్రం 'బలిదాన్' ముద్ర ఉన్న టెండాల్ని ఊపుతో ధోనికి మద్దతు ప్రకటించారు.

- కంగారూలకు కోహ్లీసేన పంచ్
- ధావన్ సూపర్ సెంచరీ
- మెరిసిన విరాట్, పాండ్య, భువి

ధావన్.. 'ఐసీసీ' స్పెషల్

అంతకుముందు వరకు ఎలాంటి ఫామ్‌లో అయినా ఉండనీ.. ఐసీసీ టోర్నీలకు వచ్చేసరికి ధావన్ ఆటే మారిపోతుంది. అనూహ్యంగా చెలరేగిపోతాడతను. 2015 ప్రపంచకప్‌లో.. 2013, 17 ఛాంపియన్స్ ట్రోఫీల్లో అతనెలా చెలరేగిపోయాడో గుర్తుండే ఉంటుంది. ఈ ప్రపంచకప్‌కు ముందు ధావన్ ఫామ్ ఏమీ బాగా లేదు. కానీ ఆదివారం ఆస్ట్రేలియాతో కీలక మ్యాచ్‌లో అద్భుత శతకంతో అతను జట్టును గెలిపించాడు. ఐసీసీ టోర్నీల్లో అతడికిది 6వ సెంచరీ కావడం విశేషం. ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీల్లో కలిపి 20 మ్యాచ్‌లు ఆడిన ధావన్.. 65.15 సగటు, 98.25 స్ట్రైక్ రేట్‌తో 1238 పరుగులు చేశాడు.

ధావన్
117

ధోని మెరుపు.. కోహ్లి మురిపెం

అది భారత ఇన్నింగ్స్‌లో 49వ ఓవర్. అంత సులువుగా తేలికైన బంతి వేయని స్టార్క్.. ధోని స్టంప్‌కు దూరంగా ధోని కాళ్ల మీదికి గుడ్ లెంగ్త్‌లో బంతి విసిరాడు. దొరికింది ఛాన్స్ అన్నట్లుగా.. బ్యాట్ ఊపేశాడు మహి. బంతి వేగాన్ని అతను పూర్తిగా సద్వినియోగం చేసుకోవడంతో స్క్వేర్ లెగ్ వైపు స్టాండ్స్‌లో పడింది బంతి. నాన్ స్ట్రైక్‌లో ఉన్న కోహ్లి.. పరుగు కోసం కాస్త ముందుకొచ్చి స్టాండ్స్‌లో పడుతున్న బంతిని ఆశ్చర్యంగా చూశాడు. తర్వాత ధోని వైపు 'ఏం షాట్ కొట్టావ్' అన్నట్లుగా చూశాడు. దగ్గరికొచ్చి గట్టిగా నవ్వాడు. ధోని షాట్‌ను మించి ఈ దృశ్యం అభిమానుల్ని ఆకట్టుకుంది.

వేటాడేశారు...

నిజమే.. కంగారూలతో ఎప్పుడైనా కష్టమే! అందులోనూ ప్రపంచకప్‌లో అంటే ఇంకా కష్టం!

కానీ మనోళ్లు ఏం తక్కువ? ఓపెనింగ్‌లో ధావన్, రోహిత్.. ఆ తర్వాత కోహ్లి, ధోని, పాండ్య.. బౌలింగ్‌లో బుమ్రా, భువి, చాహల్.. అందరూ ప్రపంచ స్థాయి ఆటగాళ్లే. వీళ్లందరూ స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే.. భారత్ ఒక ప్రణాళిక ప్రకారం ఎంతటి జట్టయినా తల వంచాల్సిందే!

ఆదివారం అదే జరిగింది. బ్యాటింగ్‌లో ధావన్, రోహిత్ బలమైన పునాది వేశారు. ఆపై కోహ్లి ఇన్నింగ్స్‌కు ఇరుసులా నిలిచాడు. చివర్లో పాండ్య, ధోని చెలరేగి ఆడారు. ఆపై బుమ్రా, భువి, చాహల్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో కంగారూలకు కళ్లెం వేశారు. ఫలితం.. ప్రపంచకప్‌లో భారత్‌కు వరుసగా రెండో విజయం. కంగారూలు గట్టిగానే ప్రయత్నించినా.. కోహ్లీసేన పట్టుదల ముందు నిలవలేకపోయారు. సమష్టిగా సత్తా చాటిన భారత జట్టు ప్రపంచకప్ ఫేవరెట్లలో ఒకటైన ఆస్ట్రేలియాపై సాధికారిక విజయంతో మిగతా ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపింది.

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	టై/ర	పా	నె.రేట్
న్యూజిలాండ్	3	3	0	0	6	+2.163
ఇంగ్లాండ్	3	2	1	0	4	+1.307
భారత్	2	2	0	0	4	+0.539
ఆస్ట్రేలియా	3	2	1	0	4	+0.483
శ్రీలంక	3	1	1	1	3	−1.517
పాకిస్థాన్	3	1	1	1	3	−2.412
వెస్టిండీస్	2	1	1	0	2	+2.054
బంగ్లాదేశ్	3	1	2	0	2	−0.714
దక్షిణాఫ్రికా	3	0	3	0	0	−0.952
అఫ్గానిస్థాన్	3	0	3	0	0	−1.493

మ్యా: మ్యాచ్‌లు, గె: గెలిచినవి, ఓ: పాయింట్లు, నె: నెట్ రన్‌రేట్

ఓవల్

ప్రపంచకప్‌పై కన్నేసిన కోహ్లీసేనకు స్ఫూర్తినిచ్చే, ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసే విజయం. బలమైన ఆస్ట్రేలియాను ఆదివారం 36 పరుగుల తేడాతో ఓడించింది భారత్. శిఖర్ ధావన్ (117; 109 బంతుల్లో 16×4) అద్భుత శతకానికి.. విరాట్ కోహ్లి (82; 77 బంతుల్లో 4×4, 2×6), రోహిత్‌శర్మ (57; 70 బంతుల్లో 3×4, 1×6), హార్దిక్ పాండ్య (48, 27 బంతుల్లో 4×4, 3×6) సమయోచిత ఇన్నింగ్స్‌లు తోడవడంతో మొదట టీమ్‌ఇండియా 5 వికెట్లకు 352 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఛేదనలో ఆస్ట్రేలియా గట్టిగానే పోరాడినా.. చివర్లో వికెట్లు కోల్పోయి, సరిగ్గా 50 ఓవర్లలో 316 పరుగులకు ఆలౌటైంది. స్టీవ్ స్మిత్ (69; 70 బంతుల్లో 5×4, 1×6) టాప్‌స్కోరర్. భువనేశ్వర్ (3/50) బుమ్రా (3/61), చాహల్ (2/62) ప్రత్యర్థిని కట్టడి చేశారు. ధావన్ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. టోర్నీలో భారత్‌కిది వరుసగా రెండో విజయం. తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను ఓడించిన సంగతి తెలిసిందే. భారత్ గురువారం తన తర్వాతి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను ఢీకొంటుంది.

ఆ ఇద్దరే: ఛేదనలో ఆస్ట్రేలియా బాగానే పోరాడింది. ఆ పోరాటాన్ని నడిపిన ఇద్దరూ ఎవరో కాదు.. బాల్ టాంపరింగ్ ఉదంతం వల్ల ఏడాది నిషేధానికి గురై ప్రపంచకప్‌తోనే అంతర్జాతీయ క్రికెట్లోకి పునరాగమనం చేసిన వార్నర్, స్మిత్. నిషేధం పూర్తయ్యాక ఐపీఎల్‌తో చక్కగా మ్యాచ్ ప్రాక్టీస్ చేసుకుని ఫామ్ అందుకున్న వీళ్లిద్దరూ.. భారత బౌలర్లపై తమకున్న పట్టుతో చక్కటి ఇన్నింగ్స్‌లు ఆడారు. పించ్ (36)తో కలిసి వార్నర్ (56; 84 బంతుల్లో 5×4) తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించి శుభారంభాన్నందించాడు. భారత్ తరహాలోనే ముందు ఆచితూచి ఆడి.. ఆ తర్వాత జోరు పెంచాలనే వ్యూహంతో ఆసీస్ బ్యాట్స్‌మెన్ బ్యాటింగ్ చేశారు. కానీ మధ్య ఓవర్లలో వేగం పెంచలేకపోవడంతో క్రమంగా ఒత్తిడి పెరిగిపోయింది. వార్నర్, స్మిత్ నిలకడగా ఆడినప్పటికీ.. స్పిన్నర్లు చాహల్, కుల్‌దీప్ (0/55) ఎక్కువగా పరుగులివ్వలేదు. వేగం పెంచలేకపోయిన వార్నర్.. చాహల్ బౌలింగ్‌లో కొట్టి వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన ఖవాజా (42; 39 బంతుల్లో 4×4, 1×6) కాస్త దాటిగా ఆడే ప్రయత్నం చేశాడు. అర్ధసెంచరీ తర్వాత స్మిత్ కూడా జోరు పెంచాడు. చివరి స్పెల్ కోసం వచ్చిన బుమ్రా.. 37వ ఓవర్లో 6 పరుగులే ఇచ్చి ఖవాజా కొట్ట చేసి ఆసీస్‌ను దెబ్బ తీసినా.. తర్వాతి 2 ఓవర్లలో 28 పరుగులు రావడంతో భారత్‌పై ఒత్తిడి పడింది. అయితే భువి 40వ ఓవర్లో స్మిత్, స్టాయినిస్‌లను కొట్ట చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. చాహల్ వేసిన తర్వాతి ఓవర్లో జడేజా పట్టిన అద్భుత క్యాచ్‌కు ప్రమాదకర మ్యాక్స్‌వెల్ (28) కూడా వెనుదిరిగాడు. అప్పటికింకా 109 పరుగులు చేయాలి. ఆపై కేరీ (55 నాటౌట్; 35 బంతుల్లో 5×4, 1×6) మెరుపు ఇన్నింగ్స్ ఓటమి అంతరాన్ని తగ్గించడానికే ఉపయోగపడింది.

స్మిత్ 69

నిలిచారు.. దంచారు: అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. ఒక ప్రణాళిక ప్రకారం ఆడింది. అరంభంలో వికెట్లు పడకుండా జాగ్రత్తగా ఆడి.. కుదురుకున్నాక దాటిగా అడాలన్న ప్రణాళికను ఓపెనర్లు శిఖర్ ధావన్, రోహిత్ శర్మ పక్కాగా అమల్లో పెట్టారు. ముందు స్టార్క్, కమిన్స్‌లను జాగ్రత్తగా ఆడుకున్నారు. 11 ఓవర్లకు స్కోరు 44 పరుగులే. అయితే పేసర్ల స్థానంలో స్పిన్నర్లు రాగానే ఓపెనర్లిద్దరూ గేర్లు మార్చారు. 19 ఓవర్లకే స్కోరు 100కు చేరుకుంది. అయితే 23వ ఓవర్లో జట్టు స్కోరు 127 వద్ద రోహిత్.. కౌల్టర్‌నైల్ బౌలింగ్‌లో కొట్టయ్యాడు. తర్వాత ధావన్‌కు కోహ్లి చక్కటి సహకారం అందించడంతో ఇన్నింగ్స్ సాఫీగా సాగిపోయింది. విరాట్ బంతికో పరుగు చొప్పున చేస్తుండగా.. ధావన్ తనదైన షాట్లు ఆడుతూ స్కోరు పెంచాడు. 33వ ఓవర్లో ధావన్ సెంచరీ (95 బంతుల్లో) పూర్తయింది. శతకం తర్వాత మరింత వేగంగా ఆడే ప్రయత్నం చేసిన ధావన్.. మూడు పోర్లు కొట్టాడు. మరో భారీ షాట్ ఆడబోయి స్టార్క్ బౌలింగ్‌లో కొట్టయ్యాడు. 30-40 ఓవర్ల మధ్య కోహ్లి వేగంగా ఆడలేకపోవడంతో స్కోరు పెద్దగా పెరగలేదు. 40 ఓవర్లకు స్కోరు 236/2.

10 ఓవర్లలో 116: చివరి 10 ఓవర్లలో మాత్రం భారత ఇన్నింగ్స్ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఒక ఎండ్‌లో కోహ్లి నిలకడగా ఆడుతుంటే.. మరో ఎండ్‌లో పాండ్య, ధోని (27; 14 బంతుల్లో 3×4, 1×6), కేఎల్ రాహుల్ (11 నాటౌట్; 3 బంతుల్లో 1×4, 1×6) మెరుపులు మెరిపించడంతో చివరి 10 ఓవర్లలో భారత్ ఏకంగా 116 పరుగులు రాబట్టింది. ఈ ముగ్గురూ కలిసి 44 బంతుల్లో 86 పరుగులు సాధించారు.

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (సి) కేరీ (బి) కౌల్టర్ నైల్ 57, ధావన్ (సి) లైయన్ (బి) స్టార్క్ 117, కోహ్లి (సి) కమిన్స్ (బి) స్టాయినిస్ 82; హార్దిక్ (సి) పించ్ (బి) కమిన్స్ 48, ధోని (సి) అండ్ (బి) స్టాయినిస్ 27; రాహుల్ నాటౌట్ 11; జాదవ్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 10 **మొత్తం:** (50 ఓవర్లలో 5 వికెట్లకు) **352; వికెట్ల పతనం:** 1-127, 2-210, 3-301, 4-338, 5-348; **బౌలింగ్:** కమిన్స్ 10-0-55-1, స్టార్క్ 10-0-74-1; కౌల్టర్‌నైల్ 10-1-63-1; మ్యాక్స్‌వెల్ 7-0-45-0, జంపా 6-0-50-0, స్టాయినిస్ 7-0-62-2

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: వార్నర్ (సి) భువనేశ్వర్ (బి) చాహల్ 56; పించ్ రనౌట్ 36, స్మిత్ ఎల్బీ (బి) భువనేశ్వర్ 69, ఖవాజా (బి) బుమ్రా 42, మ్యాక్స్‌వెల్ (సి) జడేజా (బి) చాహల్ 28, స్టాయినిస్ (బి) భువనేశ్వర్ 0; కేరీ నాటౌట్ 55; కౌల్టర్‌నైల్ (సి) కోహ్లి (బి) బుమ్రా 4; కమిన్స్ (సి) ధోని (బి) బుమ్రా 8; స్టార్క్ రనౌట్ 3; జంపా (సి) జడేజా (బి) భువనేశ్వర్ 1; ఎక్స్‌ట్రాలు 14 **మొత్తం:** (50 ఓవర్లలో ఆలౌట్) **316; వికెట్ల పతనం:** 1-61, 2-133, 3-302, 4-238, 5-238, 6-244, 7-283, 8-300, 9-313; **బౌలింగ్:** భువనేశ్వర్ 10-0-50-3, బుమ్రా 10-1-61-3; హార్దిక్ 10-0-68-0; కుల్‌దీప్ 9-0-55-0; చాహల్ 10-0-62-2, జాదవ్ 1-0-14-0

భువనేశ్వర్
3/50

బుమ్రా అనుకుంటే.. భువి

12 ఓవర్లలో 131 పరుగులు చేయాలి. చాలా కష్టమే. కానీ ఆస్ట్రేలియాకు వికెట్లున్నాయి. స్మిత్ బాగా కుదురుకున్నాడు. ప్రమాదకర మ్యాక్స్‌వెల్ అతడికి తోడుగా ఉన్నాడు. టీ20లా ఆడితే ఛేదన అసాధ్యమేమీ కాదు. ఇలాంటి స్థితిలో బుమ్రానే మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పుతాడని అంతా అనుకున్నారు. కానీ అతను వేసిన 39 ఓవర్లో మూడు పోర్లు కొట్టేశారు. ఇలాగే ఆడితే భారత్‌కు కష్టమే అనిపించింది. కానీ పెద్దగా అంచనాల్లేని భువనేశ్వర్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ముందు ఓవర్లో 15 పరుగులు సమర్పించుకున్న భువి.. 40వ ఓవర్లో అద్భుత రీతిలో బౌలింగ్ చేశాడు. తక్కువ ఎత్తులో బంతి విసిరి స్మిత్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్న భువి.. ఓవర్ చివరి బంతికి మరో తెలివైన బంతితో స్టాయినిస్‌ను బోల్డ్ చేశాడు. ఈ ఓవర్లో 3 పరుగులే ఇచ్చి 2 కీలక వికెట్లు తీయడంతో మ్యాక్స్‌వెల్ కూడా ఒత్తిడిలో పడిపోయాడు. తర్వాతి ఓవర్లో అతనూ ఔట్ కావడంతో భారత్ విజయం ఖరారైపోయింది.

జంపా జేబులో ఏంటది?

ఏడాది కిందట బాల్‌టాంపరింగ్ ఉదంతం ఆస్ట్రేలియా క్రికెట్‌ను ఎంతగా కుదిపేసిందో తెలిసిందే. ఇకపై ఆ జట్టు ఆటగాళ్లెవరైనా టాంపరింగ్ గురించి ఆలోచన అయినా చేస్తారని అనుకోలేం. ఐతే ఆదివారం భారత్‌తో మ్యాచ్ సందర్భంగా ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా ప్రవర్తనతో టాంపరింగ్ సందేహాలు రేకెత్తించాడు. తన తొలి స్పెల్ బౌలింగ్ చేస్తున్న సమయంలో అతను పదే పదే ప్యాంటు జేబుల్లో చేతులు పెట్టి తీయడం, తర్వాత బంతిని రుద్దడమే ఈ సందేహాలకు కారణం. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా కనిపించాయి. జంపా తీరు అనుమానాస్పదంగా ఉందని, దీనిపై ఐసీసీ దృష్టిసారించాలని నెటిజన్లు పలువురు అభిప్రాయపడ్డారు. జంపా కచ్చితంగా టాంపరింగ్‌కు పాల్పడ్డాడని చెప్పేలా ఆ దృశ్యాలు లేవు.

బౌల్డయ్యాడు.. బెయిల్స్ పడలేదు

ఛేదనలో 56 పరుగులతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌కు మంచి పునాది వేసిన వార్నర్.. ఒక్క పరుగుకే వెనుదిరగాల్సింది. బుమ్రా వేసిన తొలి బంతిని అతను డిఫెన్స్ ఆడే ప్రయత్నం చేయగా.. బ్యాట్‌కు తాకాక బంతి స్టంప్స్ వైపు వెళ్లింది. లెగ్ వికెట్‌కు తాకింది కూడా. బంతి కొంచెం వేగంగానే తాకినప్పటికీ.. వార్నర్ అదృష్టం కొద్దీ బెయిల్స్ మాత్రం పడకపోవడంతో నాటౌట్‌గా మిగిలాడు.

"మ్యూచువల్ ఫండ్ లోని రిస్క్‌ని అర్థం చేసుకుని ఇన్వెస్ట్ చేయడం నిజమే మరి."

మరింత సమాచారానికై mutualfundssahihai.com ని సందర్శించండి | @mutualfundssahihai | @MFSahiHai | Mutual Funds Sahi Hai
మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

1102.2019C

- మ్యూచువల్ ఫండ్‌లోని రిస్క్‌ని అర్థం చేసుకున్న తర్వాతనే అందులో ఇన్వెస్ట్ చెయ్యండి
- ఎక్కువ కాలం పెటుబడి పెట్టగల డబ్బునే ఇన్వెస్ట్ చెయ్యండి

MUTUAL FUNDS
నిజమే మరి

ఛాంపియన్

వన్డేల్లో రోహిత్, ధావన్ ఓపెనింగ్ జోడీగా మారినప్పటి నుంచి ఆ స్థానాల గురించి భారత్‌కు ఆందోళనే లేకపోయింది. ఈ జోడీ పెద్ద భాగస్వామ్యాలతో జట్టుకు ఎన్నో విజయాలందించారు. ఇంగ్లాండ్‌లో చక్కటి రికార్డున్న ఈ జోడీ ప్రపంచకప్‌లోనూ తమదైన ముద్ర వేసే ప్రయత్నం చేస్తోంది. ఆస్ట్రేలియాపై శతక భాగస్వామ్యంతో జట్టుకు బలమైన పునాది వేసిన ఈ జోడీ.. అనేక రికార్డుల్ని నెలకొల్పింది.

4 ఆస్ట్రేలియాపై 2 వేల పరుగులు చేసిన నాలుగో బ్యాట్స్‌మన్ రోహిత్. మిగతా ముగ్గురు సచిన్, డెస్మండ్ హేన్స్, వివ్ రిచర్డ్స్

6 ఆస్ట్రేలియాపై రోహిత్, ధావన్‌ల శతక భాగస్వామ్యాలు. మరే జోడీ ఇన్ని సాధించలేదు. గ్రీనిడ్జ్-రిచర్డ్స్, లక్ష్మణ్-సచిన్, రహానె-రోహిత్ నాలుగేసి శతక భాగస్వామ్యాలతో ఉమ్మడిగా రెండో స్థానంలో ఉన్నారు.

ఆరంభ ధీరులు..

14 ధావన్, రోహిత్ శతక భాగస్వామ్యాలు సాధించిన 16 ఇన్నింగ్స్‌ల్లో 14 సార్లు భారత్ గెలిచింది.

16 వన్డేల్లో రోహిత్, ధావన్‌ల శతక భాగస్వామ్యాలు. సచిన్-గంగూలీ 26 సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నారు. దిల్షాన్-సంగక్కర (20)లది రెండో స్థానం. మూడో స్థానంలో ఉన్న హేడెన్-గిల్‌క్రిస్ట్‌లను రోహిత్, ధావన్ సమం చేశారు. అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యాల్లో సచిన్-గంగూలీ (21)ల తర్వాత రెండో స్థానంలో ఉన్న హేడెన్-గిల్లీలను వీళ్లిద్దరూ అందుకున్నారు.

1273 వన్డేల్లో ఆస్ట్రేలియాపై రోహిత్, ధావన్‌ల భాగస్వామ్య పరుగులు. మరే జోడీ ఆ జట్టుపై ఇన్ని పరుగులు చేయలేదు. గార్డన్ గ్రీనిడ్జ్, డెస్మండ్ హేన్స్ 1152 పరుగులతో నెలకొల్పిన రికార్డును ఆదివారం అధిగమించారు. గ్రీనిడ్జ్, హేన్స్ 29 ఇన్నింగ్స్‌లో రికార్డు సాధిస్తే.. ధావన్, రోహిత్ 22 ఇన్నింగ్స్‌లతోనే దాన్ని బద్దలు కొట్టారు.

2037 ఆస్ట్రేలియాపై వన్డేల్లో రోహిత్ పరుగులు. ఆ జట్టుపై అతడికిది 37వ ఇన్నింగ్స్. ఒక జట్టుపై అత్యంత వేగంగా 2 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రోహిత్ రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియాపైనే సచిన్ (40 ఇన్నింగ్స్) సాధించిన రికార్డును అతను అధిగమించాడు. శ్రీలంకపై కోహ్లి 44 ఇన్నింగ్స్‌ల్లో, ధోని 45 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించి 3, 5 స్థానాల్లో ఉన్నారు.

దక్షిణాఫ్రికాకు పెను సవాలే

గ్రేమ్ స్మిత్

దక్షిణాఫ్రికాకు ఇప్పటివరకు ఫలితాలు అనుకూలంగా రాలేదు. బ్యాట్స్‌మెన్ విజయవంతం కాలేదు. కీలక ఆటగాళ్లకు గాయాలయ్యాయి. దక్షిణాఫ్రికా ప్రపంచకప్ ఆశలు వేగంగా సన్నగిల్లుతున్నాయి. ఈ నేపథ్యంలో వెస్టిండీస్‌తో పోరుకు సిద్ధమైంది. దక్షిణాఫ్రికా ఒత్తిడి ఉంది. ఆటపై దాని ప్రభావం లేకుండా చూసుకోవడం పెద్ద కష్టం కాదు. ఈ భూభారమంతా తమ భుజాలపైనే ఉన్నట్లు దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ ఆడుతున్నారు. ప్రతి మ్యాచ్‌లోనూ తమ స్థానం కోసమే ఆడుతున్నట్లు కనిపిస్తున్నారు. టాప్ ఆర్డర్‌గ్రూప్ దెబ్బతీసే పేస్ పదునే వెస్టిండీస్ బలం. క్వాటెల్, థామస్, రసెల్ బాగా ఆకట్టుకుంటున్నారు. వెస్టిండీస్ తన దైన తరహాలో ఆడుతుండడం అంతర్జాతీయ క్రికెట్‌కు మంచిదే. సోమవారం ఆ జట్టుతో పోరు దక్షిణాఫ్రికాకు పెను సవాలే.

మ్యాచ్ గెలిచేందుకు 500 మంచి స్కోరు

మరియు డెట్ ఫండ్స్‌లో SIP కూడా ప్రారంభించండి

FRANKLIN TEMPLETON

9010340000కు మిస్డ్ కాల్ ఇవ్వండి, iPhone X మరియు ఇతర ఉత్కృష్టబహుమతులు గెలుచుకునే అవకాశాన్ని పొందండి*

పెట్టుబడులకు లాభాలకు బాధ్యత వహించండి

మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటాయి. స్కీము సమాచారాన్ని మరియు రిస్కులను జాగ్రత్తగా చదవండి.

అక్కడ భారత అభిమానులే ఎక్కువ

జాక్వెస్ కలిస్

దాదాపు అందరూ ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా పనైపోయినట్లేనని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. అది అర్థంచేసుకోదగ్గదే. తొలి మూడు మ్యాచ్‌ల్లో ఆ జట్టు దాలా పేలవంగా ఆడింది. పుంజుకోగలదన్న సూచనలూ కనపడలేదు. దురదృష్టవశాత్తు చాలా మంది దక్షిణాఫ్రికా అభిమానులు కూడా ఆశలు వదులుకున్నారు. నేనైతే ఆశలు వదులుకోవడానికి ఇంకా సిద్ధంగా లేను. కానీ ఆ జట్టు త్వరగా తన అత్యుత్తమ ఫామ్‌ను అందుకుని, విజయాలు సాధించడం మొదలుపెడుతుందని అనుకుంటున్నా. ఇక టోర్నీలో కొన్ని జట్లు చాలా బలంగా కనిపిస్తున్నాయి. ఇంగ్లాండ్‌లో అన్ని దేశాలకు మద్దతుదారులు ఉన్నారు. కానీ భారత అభిమానులు ఇంగ్లాండ్ అభిమానుల కన్నా కూడా ఎక్కువగా కనిపిస్తున్నారు.

THE ULTIMATE INVERTER BATTERY

EXIDE INVATUBULAR

దక్షిణాఫ్రికా పుంజుకునేనా!

వెస్టిండీస్‌తో పోరు నేడు మధ్యాహ్నం 3 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో

దక్షిణాఫ్రికా ఈ ప్రపంచకప్‌లో ఇప్పటిదాకా బోణీ కొట్టలేదు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయింది. సెమీస్ అవకాశాలు సంక్లిష్టం కాకుండా ఉండాలంటే వెస్టిండీస్‌పై గెలవడం సహారీలకు తప్పనిసరి. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒక మ్యాచ్ గెలిచి.. మరో మ్యాచ్‌లో ఓడిన విండీస్.. దక్షిణాఫ్రికాపై గెలవాలనే పట్టుదలతో ఉంది.

వరుణుడు ఉన్నాడు: సౌథాంప్టన్‌లో ఎక్కువ చలితో కూడిన వాతావరణం ఉంది. 70 శాతం మబ్బు పట్టి ఉంది. వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయి.

పిచ్ రిపోర్ట్: బ్యాటింగ్‌కు అనుకూలించే ఈ పిచ్‌పై పరుగుల వరద ఖాయం. అయితే వర్షం కురిసే పరిస్థితుల్లో పిచ్ నెమ్మదించే అవకాశాలున్నాయి.

61 దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ఆడిన వన్డేలు. ఇందులో సహారీ జట్టు 44 గెలవగా. . విండీస్ 15 మాత్రమే నెగ్గింది. ఒక మ్యాచ్ టై అయ్యింది. మరో మ్యాచ్ రద్దయ్యింది.

6 ప్రపంచకప్‌లో విండీస్, దక్షిణాఫ్రికా ఆరుసార్లు తలపడగా.. సహారీ జట్టు నాలుగుసార్లు, విండీస్ రెండుసార్లు గెలిచాయి.

యువీ వీడ్కోలు?

ముంబయి: యువరాజ్‌సింగ్ రిటైర్ కాబోతున్నాడా? ఈ స్టార్ ఆటగాడు ఆటకు వీడ్కోలు చెప్పబోతున్నాడని గతంలో వచ్చిన వార్తలను అతను నిజం చేయబోతున్నాడా! సోమవారం ఈ విషయం తేలనుంది. అతను ఈ రోజే మీడియాతో మాట్లాడబోతున్నాడు. 2011 ప్రపంచకప్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యువీ.. కప్ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. 2007 టీ20 ప్రపంచకప్ విజయంలోనూ యువరాజ్ తన పాత్ర పోషించాడు. 2012లో చివరిగా టెస్టు మ్యాచ్ ఆడిన యువీ.. 2017లో ఆఖరి వన్డే, టీ20 ఆడాడు.

18 రఫా నెగ్గిన మొత్తం గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు. రోజర్ ఫెడరర్ ఖాతాలో 20 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లున్నాయి.

12 నాదల్ గెలిచిన ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్ల సంఖ్య. టోర్నీలో ఫైనల్ చేరిన ప్రతిసారి అతను విజేతగా నిలిచాడు

ఇది నాదల్ ఓపెన్

- పన్నెండోసారి రఫా ఒడిలో ఫ్రెంచ్ టైటిల్
- ఫైనల్లో థీమ్‌పై విజయం

చందమామ, వెన్నెల్లా.. వాన చినుకు, మట్టివాసనలా.. కొన్ని బంధాలు ఎప్పటికీ నిలిచిపోతాయి! రఫెల్ నాదల్, ఫ్రెంచ్ ఓపెన్ మధ్య ఉన్న అనుబంధం అలాంటిదే.. క్యాలెండర్ తిరుగుతున్నా.. ప్రత్యర్థులు మారినా.. ఆ టైటిల్ చూసేది అతనివైపే. అడ్డంకులు ఎదురైనా.. ఆగిపోయేలా కనిపించినా.. అతని అడుగులు తుదకి చేరేది ఆ గమ్యాన్నే! తన్మయత్వంతో ముద్దాడేది ఆ ట్రోఫీనే. ఫ్రెంచ్ ఓపెన్లో పదకొండుసార్లు చూసిన ప్రేమ గాథ మరోసారి ఆవిష్కృతమైంది. అంచనాలను కొనసాగించిన నాదల్ మరోసారి ఫ్రెంచ్ వీరుడయ్యాడు. రికార్డు స్థాయిలో పన్నెండో సారి ట్రోఫీని ముద్దాడాడు. ఎర్రమట్టిలో తనకు తిరుగులేదని సగర్వంగా చాటాడు. తుదిపోరులో డొమినిక్ థీమ్ (ఆస్ట్రియా)ను ఓడించిన నాదల్ ఎర్రకోటలో తనను కొట్టేవాడెవరూ లేరని మరోసారి చాటాడు.

పారిస్

దోహించేదే... మరోసారి తన ఎదను దోచిన వీరుడుకే ఫ్రెంచ్ ఓపెన్ దాసోహమైంది. స్పెయిన్ టెన్నిస్ దిగ్గజానికే ఎర్రమట్టి కోర్టు సలామ్ కొట్టింది. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో రెండో సీడ్ నాదల్ 6-3, 5-7, 6-1, 6-1 తేడాతో నాలుగో సీడ్ థీమ్‌పై విజయం సాధించి వరుసగా మూడో ఏడాదీ టైటిల్ సొంతం చేసుకున్నాడు. దాదాపు మూడు గంటల పాటు సాగిన నాలుగు సెట్ల పోరులో నాదల్ పైచేయి సాధించాడు. మరోవైపు వరుసగా రెండో ఏడాది కూడా థీమ్‌కు నిరాశ తప్పలేదు. నిరుడు కూడా తుదిపోరు చేరిన థీమ్.. నాదల్ చేతిలోనే ఓటమి పాలయ్యాడు. టైటిల్ పోరును ఇద్దరు ఆటగాళ్లు హోరాహోరీగా ప్రారంభించారు. తొలి సెట్‌లో చెరో గేమ్ గెలుస్తూ పోయారు. దాంతో ఓ దశలో స్కోరు 3-3 సమమైంది. ఈ దశలో దూకుడు పెంచిన నాదల్ వరుసగా మూడు గేమ్‌లను గెలుచుకొని సెట్ సొంతం చేసుకున్నాడు. రెండో సెట్ కూడా పోటాపోటీగానే సాగింది. 5-5తో స్కోరు సమమైంది. తహారీ థీమ్ లయ అందుకున్నాడు. వరుసగా రెండు గేమ్‌లు నెగ్గి సెట్ దక్కించుకున్నాడు. అతనికి ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవకుండా పోయింది. ఎండు కంటే అక్కడి నుంచే నాదల్ మరింత తీవ్రతతో ఆడడం మొదలెట్టాడు. గేరు మార్చి దూకుడు పెంచాడు. ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యంతో చెలరేగాడు. వరుస గేమ్‌లు గెలుస్తూ దూసుకెళ్లాడు. మరోవైపు థీమ్ కూడా ఆత్మవిశ్వాసం కోల్పోయినట్లు కనిపించాడు. అనవసర తప్పిదాలు చేశాడు. ప్రత్యర్థి వెనకబడడాన్ని సొమ్ము చేసుకొన్న నాదల్ మరింతగా చెలరేగాడు. వరుసగా మూడు, నాలుగు సెట్లను నెగ్గి టైటిల్ కైవసం చేసుకున్నాడు. మూడు ఏళ్లు సందించిన నాదల్.. ఏడుసార్లు ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేశాడు. 38 విన్నర్లు కొట్టాడు. 38 అనవసర తప్పిదాలు చేసిన థీమ్ మూల్యం చెల్లించుకున్నాడు.

1 ఒక గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను ఒకే కోర్టులో 12 సార్లు గెలుచుకొన్న ఏకైక ఆటగాడు నాదల్. మార్గరెట్ కోర్ట్ 12 ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిళ్లను గెలిచిన అవి వివిధ వేదికల్లో ఆమె సొంతమయ్యాయి.

అంధులను ప్రమాదాల నుంచి కాపాడే వినూత్న కర్ర

గుజరాత్: అంధులను ప్రమాదాల నుంచి కాపాడే వినూత్న కర్రను గుజరాత్ విద్యార్థులు రూపొందించారు. గుంతలు, నీటితో నిండిన ప్రదేశాలు, చీకటి ప్రాంతాల్లో వెళ్లేటప్పుడు అంధులకు ఎలాంటి హాని కలుగకుండా ఉండేలా అల్ట్రాసోనిక్ వాకింగ్ స్టిక్‌ను తయారుచేశారు. సూరత్ జిల్లాలోని బార్డోలీ తాలూకాలో ఉన్న ఎన్‌జీపటేల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈ నూతన ఆవిష్కరణను అందుబాటులోకి తెచ్చారు. అర మీటరులోపు ఏదైనా ప్రమాదం ఉందని గుర్తిస్తే, వెంటనే ఇందులో అమర్చిన స్పీకర్లు హెచ్చరికలు పంపుతాయి. అప్పుడు ప్రమాదానికి గురికాకుండా అంధులు తమ నడకను ఆపవచ్చు. ఈ కర్రను పొరపాటున ఎక్కడైనా పోగొట్టుకున్నా తిరిగి రిమోట్‌తో గుర్తించొచ్చవచ్చని దీపక్ కుస్వాహే అనే విద్యార్థి చెప్పాడు.

35 ఏళ్లుగా రైల్వే ప్రయాణికులకు 'వాటర్‌మ్యాన్'

ఛత్తీస్‌గఢ్: ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా 35 ఏళ్లుగా గోవింద్ సోనీ (66) అనే వ్యక్తి రైల్వే ప్రయాణికుల దాహార్తి తీరుస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని జాన్‌జ్గీర్ నైల రైల్వేస్టేషన్‌లో రైలు ఆగిన వెంటనే ప్రయాణికులకు ఉచితంగా మంచి నీరు అందిస్తూ "వాటర్ మ్యాన్"గా పేరొందారు. రైలు ప్రయాణం అంటే గంటల తరబడి సాగుతూంటుంది. వేసవిలో గుక్కెడు మంచి నీరు కోసం ఎదురుచూసే ప్రయాణికులు చాలామంది ఉంటారు. అలాంటివారి దాహార్తి తీర్చేందుకు గోవింద్ సోనీ ప్లాట్‌ఫామ్‌పై నిలబడి, రైలు ఆగగానే చల్లటి మంచి నీటిని అందిస్తారు. ముఖ్యంగా జనరల్ బోగీలో ప్రయాణిస్తూ నీరు కొనుక్కోలేని పరిస్థితుల్లో ఉండేవారికి ఈ సాయం చేస్తున్నారు. "దీని ద్వారా నాకు అమితమైన ఆనందంతో పాటు మనశ్శాంతి దొరుకుతోంది. ఉదయం 11 గంటలకు స్టేషన్‌కు వచ్చి సాయంత్రం ఐదు గంటల వరకు నీటిని అందిస్తాను. పిల్లలు సాయపడుతున్నారు" అని గోవింద్ సోనీ చెప్పారు.

వెంటాడిన మృత్యువు

కేరళ: రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించే క్రమంలో మరో రోడ్డుప్రమాదానికి గురైన విషాదమిది. చేపలలోడుతో వెళ్తున్న మినీ ట్రక్కును పాలక్కాడ్ జిల్లా తనిస్సెరి వద్ద ఆదివారం మధ్యాహ్నం అంబులెన్స్ ఢీకొన్న దుర్ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు గాయపడ్డారు. వీరిలో కొందరు అంతకుముందు ఆదివారం ఉదయం స్థానిక నెల్లియంపతికి సరదాగా విహారయాత్రకు వెళ్లారు. రోడ్డుప్రమాదంలో గాయపడటంతో నెన్మారలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. మెరుగైన చికిత్స కోసం వీరిని బంధువులు అంబులెన్స్‌లో జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మళ్లీ ప్రమాదం జరిగింది. మినీ ట్రక్కును అంబులెన్స్ ఢీకొట్టడంతో ఎనిమిది మంది మరణించారు.

ఈ టీవీ భారత్

యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

ఆగి ఉన్న రైల్లో అగ్నిప్రమాదం

సిల్చార్ రైల్వేస్టేషన్‌లో మంటలను ఆర్పుతున్న సిబ్బంది

అసోం: ఆగి ఉన్న రైల్లో మంటలు చెలరేగాయి. అసోంలోని సిల్చార్ రైల్వేస్టేషన్‌లో ఆదివారం ఈ ప్రమాదం జరిగింది. సిల్చార్ - తిరువనంతపురం మధ్య ప్రయాణించే ఎక్స్‌ప్రెస్ రైల్లోని ఓ బోగీలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకునేసరికి మూడు బోగీలు కాలిపోయాయి. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు.

ఇకపై నా రాజకీయం చూస్తారు

పార్టీ అభ్యర్థులతో పవన్ కళ్యాణ్

ఈనాడు డిజిటల్- అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జనసేన ప్రభుత్వాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేకపోయిందో సమీక్షిస్తామని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు. "ఇప్పటివరకూ నా ఆశయాలు చూశారు. ఇక నుంచి నా రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడలు కూడా చూస్తారు. దెబ్బకు దెబ్బ తీస్తా. రాజకీయం అన్నాక కష్టనష్టాలుంటాయి. అన్నింటినీ తట్టుకుని నిలబడే ధైర్యం నాకుంది. స్థానిక సంస్థల ఎన్నికలలో క్షేత్రస్థాయిలో జనసేన బలాన్ని ఎంచుకుందాం"అని పిలుపునిచ్చారు. ఆదివారం అనంతపురం, చిత్తూరు, కర్నూలు, కడప జిల్లాల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులతో, జనసైనికులతో మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో అద్భుతాలు జరుగుతాయని ఆశించలేదని చెప్పారు. తాను హైదరాబాద్‌లో కూర్చుని రాజకీయాలు చేయనని, ఇక్కడే అందరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు. తనను ఓడించడానికి భీమవరం నియోజకవర్గంలో రూ.150 కోట్లు ఖర్చు చేశారని, ఒక మండలంలో రూ.30 కోట్లు ఇచ్చారని పవన్ ఆరోపించారు.

జడ్పీ ఛైర్మన్ల ఎన్నికలపై కేటీఆర్ ప్రకటనలు అవాస్తవం

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో 50 శాతం ఛైర్మన్ పదవులను బడుగు, బలహీనవర్గాల వారికి ఇచ్చామని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను చూసి తెరాస పార్టీకి కనువిప్పు కలగాలన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో పలువురు బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. జనరల్ స్థానాలు 16 ఉంటే వీటిలో 15 అగ్రకులాలకే ఇచ్చారని, వీరిలోనూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారికి 12 ఛైర్మన్ పదవులు ఇచ్చారని ఆరోపించారు. ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన మంత్రివర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలు, సంచార జాతులకు 60 శాతం పదవులు ఇచ్చి ఉప ముఖ్యమంత్రి పదవులతో గౌరవించడం హర్షణీయమన్నారు. సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు.

మహిళా బిల్లును ప్రవేశపెట్టాలి: ఆర్.కృష్ణయ్య

నల్లకుంట, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో మహిళా బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రకారం బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ బీసీ మహిళా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా బిల్లులో రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్య, ఉద్యోగాల్లోనూ 50శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు.

పెళ్లి కూతురిని ప్రేమిస్తున్నానని యువకుని హంగామా

వివాహం రద్దు

డోన్, న్యూస్‌టుడే: పీటల దాకా వచ్చిన వివాహం చేడుక ఓ యువకుడి కారణంగా ఆగిపోయింది. ఈ సంఘటన ఆదివారం కర్నూలు జిల్లా డోన్‌లో చోటుచేసుకుంది. డోన్‌కు చెందిన అమ్మాయికి, ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అబ్బాయితో పెళ్లి కుదిరింది. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం చేడుకలు జరుగుతున్న సమయంలో నంద్యాలకు చెందిన సురేష్ అనే యువకుడు వచ్చి పెళ్లికూతుర్ని తాను ప్రేమిస్తున్నానంటూ హంగామా చేశాడు. అగ్రహించిన నిర్వాహకులు అతన్ని పోలీసులకు అప్పగించారు. అతనెవరో తనకు తెలియదని వధువు ఎంతగా చెప్పినా వరుడి తరఫు వారు పట్టించుకోకుండా పెళ్లి రద్దు చేసుకుని వెళ్లిపోయారు.

సామాన్య ప్రజలకు విద్య, వైద్యం అందని ద్రాక్షే

- జయప్రకాష్ నారాయణ

బాన్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో నూటికి ఎనభైశాతం మంది ప్రజలకు విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారిందని లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి సామాన్యులకు చేరాలంటే స్థానిక ప్రభుత్వాలకు అధికారాలను బదలాయించడంతోపాటు నిధులు, సిబ్బందిని సమకూర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో 'స్థానిక ప్రభుత్వాలు సాధికారత అవశ్యకత' అనే అంశంపై నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు 50శాతానికి పైగా నిధులు వచ్చినట్లే రాష్ట్రం నుంచి స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించాలన్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టంలో చిన్న చిన్న లోపాలున్నా మొత్తంగా బాగుందన్నారు. తెజస రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం మాట్లాడుతూ.. లోక్‌సత్తాతో కలసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. పాలక ప్రభుత్వాలకు అధికారంలో ఎలా కొనసాగాలి అనే ధోరణి తప్ప మరొకటి లేదన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను చేశారు. సమావేశంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఉభయ రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహన్, రాష్ట్ర సమన్వయకర్త కటారి శ్రీనివాస్, గ్రేటర్ అధ్యక్షుడు దోసపాటి రాము తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న లోక్‌సత్తా వ్యవస్థాపకులు డా.జయప్రకాష్ నారాయణ. పక్కన శ్రీనివాస్, జస్టిస్ చంద్రకుమార్, ఆచార్య కోదండరాం

ప్రాజెక్టులను సందర్శిస్తాం: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను సందర్శించాలని సీపీఐ నిర్ణయించింది. శనివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఆదివారం విలేకరులకు వెల్లడించారు. ప్రాజెక్టుల నిర్మాణాలపై ప్రభుత్వం ఒకటి చెబుతోందగా.. అధికార పార్టీ పత్రిక మరో విధంగా రాస్తోందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ప్రారంభించి ఐదేళ్లు దాటుతున్నా.. ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇవ్వలేకపోయారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో తనెల 19, 20 తేదీల్లో ప్రాజెక్టుల బాట పట్టాలని రాష్ట్ర సమావేశం నిర్ణయించినట్లు చాడ వెల్లడించారు. ఇందులో భాగంగా మొదట కాళేశ్వరం, ప్రాణహిత, తుమ్మిడిహెట్టిలను పరిశీలిస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. పార్టీ పటిష్ఠతకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00

గొలుసుకట్టు వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలి

- నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్

గొలుసుకట్టు వ్యాపార మోసాలపై పాత్రికేయురాలు అరుణ రవికుమార్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, పుల్లెల గోపీచంద్, మంచు లక్ష్మి, నరేష్ తదితరులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: గొలుసుకట్టు వ్యాపారాలతో(మల్టీ లెవల్ మార్కెటింగ్-ఎంఎల్ఎం) ప్రజలు తీవ్ర ఆర్థికనష్టాల పాలవుతున్నారని.. వాటిని అరికట్టేందుకు చట్టాలకు పదును పెట్టాల్సిన అవసరం ఉందని నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తెలిపారు. ఈ వ్యాపారంలో పెట్టే పెట్టుబడి అనతి కాలంలోనే కొన్నిరెట్లు పెరుగుతుందని ఆశలు చూపి ముగ్గులోకి దించుతారని.. ప్రజలు నమ్మి మోసపోకూడదని సూచించారు. ఎంఎల్ఎం మోసాలపై పాత్రికేయురాలు అరుణ రవికుమార్ రాసిన 'మరాడర్స్ ఆఫ్ హోప్' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారమిక్కడ ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సారస్వత్ మాట్లాడుతూ.. ఎంఎల్ఎం అక్రమ వ్యాపారాన్ని ఎలా సాగిస్తున్నారు? బాధితుల ఆర్థికంగా చితికిపోయిన తీరుపై లోతైన పరిశోధనల చేసి పుస్తకరూపమివ్వడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఆర్థిక నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక సంస్థలను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ ప్రసంగిస్తూ.. ఈ పుస్తకాన్ని తెలుగుతోపాటు అన్ని ప్రాంతీయ భాషల్లోకి అనువదించి ప్రజలకు అందించాలన్నారు. బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ.. తననూ ఎంఎల్ఎం వలలో ఇరికించేందుకు ప్రయత్నించారని.. చిక్కకుండా తప్పించుకున్నానని వెల్లడించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు తాను ఈ పుస్తకాన్ని రాశానని అరుణ రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్, సినీనటి మంచు లక్ష్మి, మా అధ్యక్షుడు, నటుడు నరేష్, ఐఎస్‌బీ డిప్యూటీ డీన్ ప్రొ. సంజయ్ కొల్లాపూర్ తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డు.. స్వీపరే వైద్యులు

ఖమ్మం పెద్దాసుపత్రిలో పరిస్థితి ఇది...

ఖమ్మం ప్రభుత్వ దవాఖానాలో ఓ బాలింతకు సెలైన్ పెడుతున్న సెక్యూరిటీ గార్డు

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: నాలుగు సార్లు 'కాయకల్ప' అవార్డు పొందిన పెద్దాసుపత్రి.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు గుండెకాయలాంటి ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానా అది. అక్కడి మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో సెక్యూరిటీ గార్డులే చికిత్సలు అందిస్తున్న దయనీయ పరిస్థితులు రోగులను మరింత వేదనకు గురిచేస్తున్నాయి. ఆదివారం రెండు సంఘటనలు వీటికి నిదర్శనంగా నిలిచాయి. ఓ బాలింతకు పెట్టిన సెలైన్ బాటిల్ శనివారం రాత్రి అయిపోగా ఆదివారం ఉదయం వరకు నర్సు ఉన్నా తొలగించలేదు. దీంతో చేయి వాచిపోయింది. స్వీపరే వచ్చి తొలగించగా రక్త స్రావం అయింది. అక్కడే మరో బాలింతకు సెక్యూరిటీ గార్డు వైద్య సిబ్బంది అవతారమెత్తి సెలైన్ బాటిల్ పెట్టాడు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుంటామని ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ కృపా ఉషశ్రీ చెప్పారు.

మూత్రపిండాల రాకెట్‌లో పలువురు ప్రముఖులు!

కాన్పూర్: అంతర్జాతీయ మూత్రపిండాల రాకెట్‌తో సమాజంలోని పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలకూ సంబంధం ఉందని కాన్పూర్ ఎస్పీ (నేరాలు) రాజేశ్‌యాదవ్ తెలిపారు. చట్టవ్యతిరేకంగా మూత్రపిండాలు, కాలేయం మార్చిడికి పాల్పడటంలో వీరితోపాటు వైద్యులు, ఆసుపత్రివర్గాలు, ఇతరుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మూత్రపిండాలు ఇచ్చిన వారిలో ఎక్కువమంది పేదలు, నిరక్షరాస్యులేనని చెప్పారు. వీరికి కొంత డబ్బు మాత్రమే ఇచ్చి, ఎక్కువమొత్తం దళారులు దిగమింగారని చెప్పారు. ఈ రాకెట్‌తో సంబంధముందన్న ఆరోపణలతో ఢిల్లీలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి ముఖ్య కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ దీపక్‌శుక్లాను అరెస్టు చేశారు. ఈ రాకెట్‌లో ఇప్పటికే ప్రధాన సూత్రధారి అయిన గౌరవ్‌మిశ్రతో పాటు మొత్తం ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు.

14 నుంచి పోలీసు ఉద్యోగాలకు ధ్రువపత్రాల పరిశీలన

ఈనాడు, హైదరాబాద్: పోలీసు ఉద్యోగాలకు సంబంధించిన తుది పరీక్షలో ఉత్తీర్ణులైనవారి ధ్రువపత్రాల పరిశీలనకు రాష్ట్రవ్యాప్తంగా 18 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈనెల 14 నుంచి 22వ తేదీ వరకూ ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని తెలంగాణ పోలీసు నియామక మండలి ఛైర్మన్ వి. వి. శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, రాచకొండ, రామగుండం, సంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, నియామక మండలి కార్యాలయం (గచ్చిబౌలిలోని కమిషనర్ కార్యాలయం)లలో ఈ పరిశీలన జరగనుంది. పోలీసుశాఖలో అన్ని రకాల ఉద్యోగాలకు సంబంధించి ఈ పరిశీలన జరగనుంది. మొత్తం 1,02,048 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థుల ఇంటిమేషన్ లెటర్లను మండలి వెబ్‌సైట్లో ఈనెల 12 ఉదయం 8 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 8 గంటల వరకూ అందుబాటులో ఉంచుతామని, ఎవరికివారు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా వాటిని పొందవచ్చని వివరించారు. అభ్యర్థులు వారికి కేటాయించిన రోజు ఉదయం 9 గంటలకల్లా సంబంధిత కేంద్రంలో హాజరుకావాలని, ఇంటిమేషన్ లెటర్ చూపించిన వారికి మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని శ్రీనివాసరావు తెలిపారు. దరఖాస్తు పత్రంలో తప్పులు ఉంటే సరిదిద్దుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని.. అభ్యర్థులు తమ విద్యార్హత, కులం, పుట్టిన తేదీ వంటి అన్నిరకాల అసలు ధ్రువపత్రాలతో హాజరుకావాలని వివరించారు.

ఈడీని 'హోం' పరిధిలోకి తేవాలి

ప్రధానికి భాజపా ఎంపీ లేఖ

దిల్లీ: నగదు అక్రమ చలామణి(మనీ లాండరింగ్) కేసులపై దర్యాప్తు నిర్వహించే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)ను కేంద్ర హోం శాఖ పరిధిలోకి తీసుకురావాలని భాజపా ఎంపీ నిశికాంత్ దుబే ఆదివారం సూచించారు. కేంద్ర హోంమంత్రిగా అమిత్ షా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సూచన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈడీని హోంశాఖ పరిధిలోకి తీసుకురావాలని కోరుతూ ప్రధాని మోదీకి లేఖ రాసినట్లు ఎంపీ దుబే వెల్లడించారు. ప్రస్తుతం ఆర్థిక శాఖలోని రెవెన్యూ విభాగం పరిధిలో ఈడీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం(పీఎంఎల్ఏ), విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం(ఎఫ్ఈఎమ్ఏ/ ఫెమా) పరిధిలోకి వచ్చే వ్యవహారాలపై ఈడీ దర్యాప్తు చేస్తుంటుంది.

ఎన్నికల ముందు ప్రజాకర్షక పథకాలొద్దు

సుప్రీంకోర్టులో పిటిషన్

ఈనాడు, దిల్లీ: లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలలు ముందుగా ఎలాంటి ప్రజాకర్షక పథకాలు తీసుకురాకుండా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టులో ఇటీవల ఓ పిటిషన్ దాఖలైంది. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పెంటపాటి పుల్లారావు ఈ పిటిషన్ దాఖలు చేశారు. "ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ లోపు మూడు విడతలుగా 'పసుపు కుంకుమ' పేరుతో మహిళలకు రూ.10వేలు ఇచ్చారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ఏప్రిల్‌లో ఒక్కో రైతుకు రూ.5వేలు ఇచ్చారు. 'ముఖ్యమంత్రి యువ నేస్తం' పథకం ద్వారా నిరుద్యోగ యువతకు రూ.2వేలు ఇస్తున్నట్లు ప్రకటించారు. జనవరిలో 'ఎన్టీఆర్ భరోసా' ద్వారా వృద్ధులకు పింఛను రూ.2వేలు చేశారు. తెలంగాణలో 'రైతు బంధు' పథకం ద్వారా రైతులకు రూ.4వేలు చొప్పున రెండు సార్లు ఇన్‌పుట్ సబ్సిడీగా ఇచ్చారు. తొలిదశ రూ.4వేలు ఇవ్వగానే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు వెళ్లింది. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' పథకం ద్వారా రైతులకు రూ.6వేలు ఇస్తామని ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికల కమిషన్ దృష్టికి ఈ అంశాలు తీసుకెళ్లినా స్పందన లేదు" అని పిటిషన్‌లో పేర్కొన్నారు. వేసవి సెలవుల అనంతరం ఈ కేసు విచారణకు రానుంది.

ఘనంగా శ్రీవారికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి ఆదివారం ప్రత్యేక సహస్రకలశాభిషేకం మనంగా జరిగింది. శ్రీవారి గర్భాలయంలో వెలసియున్న శ్రీభోగ శ్రీనివాసమూర్తికి ఆలయ అర్చకులు ఆగమోక్తంగా అభిషేకాన్ని నిర్వహించారు. పల్లవరాజే సమవాయి పెరుందేవి ఏడో శతాబ్దంలో శ్రీవారి ఆలయానికి రజత భోగ శ్రీనివాసమూర్తి విగ్రహాన్ని బహూకరించారు. ఈ సేవ్యాన్ని పురస్కరించుకుని ఏటా జ్యేష్ఠమాసంలో తిథిదే ప్రత్యేక సహస్రకలశాభిషేకాన్ని నిర్వహిస్తోంది.

SR TRIUMPHS IN EAMCET 2019

44 YEARS OF TRUST

STATE RANK		
260	B.VINAY	HT.No. 1911Q02104
383	PUNITH BAJAJ	HT.No. 1925G01012
468	SUMIAYYA KHAN	HT.No. 1911Q03203
574	B.GOUTHAMI	HT.No. 1913Q03105
597	R.MARUTHI SRIRAM	HT.No. 1922Q02061
643	A.PAVAN	HT.No. 1924Q03040
743	V.SRAVAN RUSHI	HT.No. 1913Q05164
867	R.SRIVIDYA	HT.No. 1913Q03043
875	SAICHAND KESETTI	HT.No. 1924HC2225
893	M.MANOJ REDDY	HT.No. 1921G03234
987	VARUN SUDDALA	HT.No. 1924H02584

ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరము అడ్మిషన్‌లు జరుగుచున్నవి

ADMISSIONS IN PROGRESS

COURSES OFFERED INCLUDE: For MPC-Intermediate with EAMCET/JEE(Main)/(Advanced) | Long term JEE(Advanced) coaching | For BiPC-Intermediate with EAMCET/NEET, Long term NEET coaching | For MEC/CEC-Intermediate with CA-CPT.

SR Educational Academy

ADILABAD: 9642118852 | HYDERABAD: 8886322296 | KARIMNAGAR: 9642117367 | NIZAMABAD: 9642117110 | WARANGAL: 9642117378

TATA MOTORS Connecting Aspirations

TATA

అద్భుతమైన కార్లు అద్భుతమైన ఆఫర్లు

టాటా మోటర్స్ కార్లపై అద్భుతమైన ఆఫర్ల వర్షం

₹85,000* వరకు లాభాలు. త్వరపడండి! ఆఫర్లు పరిమిత స్టాకు ఉన్నంత వరకే

నేషనల్ ఎక్స్‌ఛేంజ్ క్యాంపెయిన్

ప్రతి టాటా మోటర్స్ కారు బుకింగ్‌పై బంగారు నాణెం బహుమతి

ఈ ఆఫరు జూన్ 15 లోపే చేసిన బుకింగ్స్‌పై మాత్రమే

Models	Hexa	Nexon	Tiago	Tigor
ఎక్స్-షోరూం ధర (లక్షలు)	₹12.99*	₹6.48*	₹4.25*	₹5.46*
అత్యధిక లాభాలు	₹85,000*	₹60,000*	₹73,000*	₹75,000*

TATA NEXON INDIA'S SAFEST CAR ★★★★★

To know more, visit http://drivethefuture.tatamotors.com | Toll free number: 18002098282 | /tatamotorsgroup /tatamotors

All Tata Motors Cars are available on CSD. Special offers on Government Employees, Corporates, Doctors & Teachers.

* Terms and Conditions Apply. All offers are at the discretion of TATA Motors Limited. Insurance offers are the discretion of TATA Motors Insurance and are subject to change without any prior notice. Finance offers mentioned above are solely at the discretion of the Finance Company. Gold coin worth ₹ 3500. Offer valid on Tata Tiago, Tata Tigor, Tata Nexon, Tata Hexa and Tata Safari Storme. Customers can avail a gold coin or any other offer of the same value on bookings till 15th June.

TATA MOTORS ASSURED

SELECT MOTORS
Karimnagar, Jagityal, Metpally: 7303762979

SREE VENKATESHWARA MOTORS
Adilabad, Nirmal, Bodhan: 7303762936

TVS

మా అతిపెద్ద రేంజ్‌తో అన్నిటికంటే ఉత్తమమైన దాన్ని ఎంచుకోండి.

ప్రత్యేక ఆఫర్‌లు | ₹4999/-* తక్కువ డౌన్ పేమెంట్ | ₹6330/-** వరకు సేవింగ్స్ | 0 ప్రాసెసింగ్ ఫీజు# | 0%^ వడ్డీ రేటు

Zest 110 | TVS Wego 110 | Scooty Pep+ | TVS Jupiter | TVS NTORQ 125 | TVS Radeon | TVS Victor | Star City+ | TVS Sport

Paytm mall Get benefits up to ₹7000/£ Valid till 30th June | ₹4000/#- ఎక్స్‌ఛేంజ్ బోనస్

Finance at the sole discretion of the financier. Accessories shown in the ad may not be a part of the standard equipment. Offers cannot be clubbed together. *Applicable to TVS SPORT. **Applicable to TVS NTORQ. ^Applicable to TVS Jupiter. # Terms & conditions apply. For T&C, please visit www.tvsmotor.com.

Powered by TVS CREDIT

FOR ALL INSTITUTIONAL/BULK REQUIREMENTS PLEASE MAIL corporate.customersupport@tvsmotor.com తెలంగాణ అథరైజ్డ్ మెయిన్ డీలర్స్: ఆదర్శ టీవీఎస్, కరీంనగర్: 9870261378, ఆదర్శ టీవీఎస్, జగిత్యాల్ రోడ్: 8106505757, తిరుమల టీవీఎస్, గోదావరిఖని: 9870261768, వినయ్ టీవీఎస్, నిర్మల్: 9870261738, వినయ్ టీవీఎస్, మంచిర్యాల: 9870262747, విజయ్ టీవీఎస్, ఆదిలాబాద్: 9870260647, రాజా టీవీఎస్, వరంగల్: 9870262717, రంగరాయ టీవీఎస్, వరంగల్: 9870262499, ఆదర్శ టీవీఎస్, హనుమకొండ: 9870262575, లక్ష్మి టీవీఎస్, నిజామాబాదు: 9870260660, లక్ష్మి టీవీఎస్, ఆర్మూర్ రోడ్, నిజామాబాదు: 9870261880, లక్ష్మి టీవీఎస్, బోధన్: 9821592327, శ్రీ సాయి శ్రీనివాస టీవీఎస్, కామారెడ్డి: 9870260524, శ్రీ సాయి శ్రీనివాస టీవీఎస్, ఆర్మూర్: 9870261351, రంగ రాయ టీవీఎస్, ఖమ్మం: 9870262375, రంగ రాయ టీవీఎస్, కొత్తగూడెం: 9870262731, ఇందుబాల టీవీఎస్, కోదాడ: 9870263043, ఎల్ నిజాం టీవీఎస్, మిర్యాలగూడ: 9870263051, శ్రీ ఎల్ వి టీవీఎస్, నల్గొండ: 9870262988, శ్రీ ఎల్ వి టీవీఎస్, డీపీకే రోడ్: 9870262307, శ్రీ ఎల్ వి టీవీఎస్, భువనగిరి: 9069139151, శ్రీ రామ టీవీఎస్, మహబూబ్ నగర్: 9069138235, శ్రీ రామ టీవీఎస్, బూత్‌పూర్ రోడ్: 9821597045, శ్రీ రామ టీవీఎస్ జడ్చర్ల: 9069138250, వెంకటేష్ టీవీఎస్, గద్వాల్: 9069138240, అంజలి టీవీఎస్, వనపర్తి: 9870259780.

dentsuindia/een tel/18/19